ఆదివారం
గత వారంలోని ముఖ్య వార్తలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 357, పేజీలు : 10+6 వెల : 6.50


## వేయర్ ఎన్నికపై సుప్రీం కోర్టుకు ఆప్

## ఛత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగులకు భృతి



గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, రక్షణమంత్రి రాజన్‌నాథ్ సింగ్ తదితరులు

## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

2లో

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు

# అభివృద్ధి బాటలో గ్రామాలు

రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం అమలు

వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.1.82లక్షల కోట్లు పంపిణీ

అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం

ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం

గణతంత్ర వేడుకల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

గృహ నిర్మాణం, పాఠశాల విద్య, సచివాలయ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు



గురువారు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేవలం 43 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. అన్ని రంగాల్లో సంక్షేమం సమతుల్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సమగ్ర భూమి సంరక్షణ సర్వే మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.పారదర్శక పాలనా విధానాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ ఫలాల ఫలితాలు పేద ప్రజలతో పాటు అందరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు.ప్రతి ఒక్క లబ్దిదారుడు సంక్షేమపథకాలు అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రం అన్ని వర్గాలు అభివృద్ధికి కార్యాచరణను చేపట్టిందన్నారు. గడప,గడపకు కార్యక్రమం ద్వారా నవరత్నాలు అమలు తీరు నేరుగా పర్య వేక్షిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరికి లబ్దిని కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలన్నింటిలో 95శాతం అమలు చేసింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సుస్థిరంగా జరుగుతుందన్నారు,రాష్ట్ర వ్యవసాయరంగంలో దేశంలోనే అ గ్రగామిగా నిలిచిందన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 74వ గణతంత్ర ఉత్స వాలను రాష్ట్రప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వ హించింది. ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు ≫2



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న జనసేనాని పవన్

## వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు:పవన్

జాతీయ పతాకావిష్కరణ అనంతరం కార్యకర్తలతో సమావేశం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ దురుద్దేశ్యంతో రాష్ట్రాన్ని విడగొట్టాలని చూస్తే నాకంటే తీవ్రవాదిని మీరు చూసి ఉండరని జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పదవులు కాపాడుకోవడం కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే తోలుతీసి విరగ్గొడతానని అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆవేశంగా మాట్లా ≫2





## భారత్ బయోటెక్ చుక్కల మందు ఇన్‌కొవాక్ విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 26:** కొవిడ్ నివారణకు భారత్ బయోటెక్ తయారు చేసిన నాసికా టీకా ఇన్‌కొవాక్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ముక్కుద్వారా వేసే ఈ చుక్కల మందును వాషింగ్టన్ యూనివర్సిటీ ≫2

## 'యువగళం' విజయవంతం కావాలి



గురువారం ఆలయ క్యూలైన్‌లో వస్తున్న లోకేశ్

తిరుమలేశుని ప్రార్థించిన నారా లోకేశ్

సాంప్రదాయ దుస్తుల్లో స్వామివారి దర్శనం

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను అధ్యయం చేస్తూ, రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపడుతున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిడిపి జాతీయకార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 400 రోజులు 4వేల కిలోమీటర్లు సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నాన న్నారు. గురువారం ఉదయం తెలుగుదేశంపార్టీ నాయకులు చిన్న రాజప్ప, బిటెక్ రవి, అనగాని ≫2








27-01Pg2exHMNWJQE:Layout 1 1/27/23 12:26 AM Page 1









గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక శకటంలో పర్యటిస్తున్న హరిచందన్, గవర్నర్‌కు స్వాగతం చెబుతున్న సీఎం జగన్, ప్రసంగ పాఠాన్ని శ్రద్ధగా చదువుతున్న సీఎం జగన్

# అభివృద్ధి బాటలో గ్రామాలు

>> అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సీఎం జగన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్, ఇతర ఉన్నతాధికారులు రేవు ముత్యాలరాజు, శంకర బాత్రాబాగి, జిల్లా కలెక్టరు ఢిల్లీరావు. విజయవాడ పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా. ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులతో కలిసి ఘన సా ్వగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. గవర్నర్ బిశ్వభూషణ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు. ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు. జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత ్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, విద్యా రంగం, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖ, కోవిడ్ నియంత్రణ, గృహనిర్మాణం, నవరత్నాలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ, గ్రామ/ వార్డుసచివాలయ వ్యవస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన, మహిళా, శిశు సంక్షేమశాఖ, పరిశ్రమలు, విద్యాశాఖ, ఆరోగ ్యశాఖ, గృహనిర్మాణ శాఖ, సమృద్ధికర వనరులు, పరిశ్రమల అభివృద్ధికి చోదకాలు, అటవిశాఖ, సత్ఫలితాలను ఇస్తున్న పలు అభివృద్ధి అంశాలతో కూడిన వివిధశాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. ప్రత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరెడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అం దుతున్నాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నేరవేరుస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ. 1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటి వరకు్ల రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, రూ. 3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార ్బర్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది మా సిద్ధాంతమనా ్నరు. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం కొందరు ఉద్దే ్దశపూర్వకంగా సున్నిత పరిస్థితులను సృష్టించినప్పుడు, తక్షణం స్పందించి పరిస్థితులను చక్కదిద్దుతున్నామనా ్నరు. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ళ పట్టాల కార్యక్రమం 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో15లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా ్నరు. ప్రతి నెలా ఒకటో తేదినే అరు ్వాలందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ. 28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు, రూ. 23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా

### విద్యాశాఖ శకటం



ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇప్పటి వరకు రూ. 34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు. మనబడి నాడు, నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.

రాష్ట్రం పెట్టుబడిదారులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు. భారత రాజ్యాంగకర్త డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. ఇక్కడ వారి స్మారక ఉద్యానం కుడా వస్తుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా, జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సా ఆర్ ఆరోగ్యశ్రీ, పెన్షన్‌కానుక, కంటివెలుగు, నాడు, నేడు, వైఎస్సా ఆర్ చేయూత, ఆసరా, మత్స్యకార భరోసా, వైఎస్సా ఆర్ బీమా. జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలు స్తొందన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు, తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా1 నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ. 15వేల చొప్పున రూ. 19,617కోట్లు నేరుగా అమ ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు.

మనబడి., నాడు, నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ. 17,805 కోట్లు కేటాయించామన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ. 3700లు ఖరీదు చేసే విద్యాక్విట్‌ను ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ. 13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా, ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. 7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారుభావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను, హక్కులను, స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయ్జోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తొందన్నారు. వైఎస్సా ఆర్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సా ఆర్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. హైదారాబాద్, బెంగుళూరు, చైన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసిందన్నారు. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సి జన్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. జనవరి21 నాటికి 100శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15- 18 ఏళ్ళ వయస్సు ఉన్నవారికి 93శాతం హామీలను నెరవేరా ్చమన్నారు. వ్యవసాయరంగంలో అనుహ్య అభివృద్ధి చేసామని, ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు. భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు. 104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పెన్షనుర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దాదాపు 64లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.

గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ఇతర శాఖ అధికారులకు గవర్నర్ హరిచందన్ సత్కరించారు. ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ , ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు, రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో గృహనిర్మాణశాఖ, పాఠశాల విద్యాశాఖ, సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు : పవన్

>> డారు. కులాలను, ప్రాంతాలను విభజించి లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోనసీమలో కులకుంపట్లు రగల్చుతున్నారని ఆయన అన్నారు. స్వంత మంత్రి విశ్వరూప్ ఇంటిని తగులబెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూశారని ఆయన అన్నారు. తగులబెట్టిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు కోనసీమలో పర్యటించలేదని, బాధితుడైన విశ్వరూప్‌ను ఎందుకు పరామర్శించలేదని పవన్ ప్రశ్నించారు. ప్రధాన మంత్రిని కలిసినప్పుడు తిరుమల వెంకటేశ్వరుడి విగ్రహాలు ప్రసాదాలు ఇస్తున్నారని. ఈసారి తాను ప్రధానిని కలిసినప్పుడే రాష్ట్రంలో హిందూ దేవాలయాలను కూల్చుతున్న విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఒక కులంతోనే పాలన సాగుతుందని అధికార పార్టీకి చెందిన మహిళా నేత ప్రకటిస్తే ముఖ్యమంత్రి ఖండించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన పార్టీలో ఎవరైనా కులాలకు సంబంధించి ప్రకటనలు చేస్తే తాను ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. యువతలో మార్పు రావాలని, కులాలకు అతీతంగా ముందుకు వచ్చి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ యువత స్పూర్తి ఆంధ్రా యువతలో రావాలని ఆయన అన్నారు. తాను ప్రచారరథం వారాహిని కొనుగోలు చేస్తే ఆంధ్రరాష్ట్రంలో తిరగనివ్వమని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు తాను అదేవాహనంలో పర్యటిస్తున్నానని ఏం చేస్తారో చూస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే తనతో పెట్టుకోవాలని అప్పుడే తన తడాఖా చూపిస్తానని అన్నారు. వైసీపీ నాయకుడికి ఉన్నది అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే, ఎస్సీ ఎస్టీ నిధులు మళ్లింపు దీనికి ఉదాహరణ అని పవన్ అన్నారు. యువతకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకోసం జనసేన పార్టీ రాజకీయ వ్యూహాలు ఉంటాయని, అవి కేవలం అభివృద్ధికి మాత్రమే పరిమితం అయి ఉంటాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జీవితాతం కూలీగా పనిచేయడానికి తాను సిద్దంగా ఉన్నానని, ముఖ్యమంత్రి కావాలని పార్టీని పెట్టలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# 'యువగళం' విజయవంతం కావాలి

>> సత్యప్రసాద్, రామకృష్ణ, ఎంఎస్‌రాజు, రవిచంద్రయాదవ్, అమిలినేని మధు, అనిత, ఎం. సుగుణమ్మ, నరసింహయాదవ్, వట్టికుంట శంకరనారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులుతో కలసి పట్టుపంచ, తెల్లనిచొక్క, కండువా ధరించి నారాలోకేశ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ ద్వారా సామాన్యభక్తుల తరహాలోనే ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన లోకేశ్ భక్తులకు రెండు చేతులెత్తి దన్నం పెడుతూ అభివాదం చేశారు. అక్కడ నుంచి జిఎంఆర్ విశ్రాంతి గృహం చేరుకున్నారు. కొంతసమయం విశ్రాంతి తీసుకుని తిరుమలలోని కర్నాటకసత్రాల్లో జరిగిన మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తిరుమల నుంచి కుప్పంకు రోడ్డుమార్గంలో పయనమయ్యారు. పోలీసుయంత్రాంం తిరుమలలో లోకేశ్ పర్యటనలో సాధారణ భద్రత కల్పించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరా మయ్యశ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.



**ప్రత్యేక ఆకర్షణగా లోకేష్ చిత్రపటం:** తిరుమల పర్యటనలో భాగంగా యువగళంకు ముందు జాతీయకార్యదర్శి నారాలోకేశ్‌కు తిరుపతి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్‌సి ముని కృష్ణ, సదాశివం, ఊట్లసురేంద్రనాయుడు లోకేశ్ ప్రతిమతో ఆర్టుచేసిన పటాన్ని బహుకరించారు. ఇది ఆయనను ఎంతగానో ఆకట్టుకుంది.

# భారత్ బయోటెక్ చుక్కలమందు ఇన్‌కొవాక్ విడుదల

>> సెయింట్ లూయిస్ సహకారంతో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసింది. కరోనాకు ఇది ప్రపంచంలోనే తొలి నాసికా టీకా. 18 ఏళ్ల దాటిన వారికి దీన్ని రెండు ప్రాథమిక డోసులుగా, బూస్టర్ డోసుగాను వినియోగించవచ్చు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల తదితరులు పాల్గొన్నారు. ఇన్‌కొవాక్ ఇప్పటికే కొవిన్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రైవేట్‌కు ఒక డోసు ధర రూ. 800 కాగా, ప్రభుత్వాలకు రూ. 325కు అందించనున్నట్లు భారత్ బయోటెక్ ఇటీవల వెల్లడించింది. ఈ వారం నుంచే ఈ టీకా మార్కెట్లో అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఇన్‌కొవాక్ వల్ల టీకా ఇవ్వడం, రవాణా, నిల్వ ఎంతో సులువవుతుంది. ఈ టీకాను అధికంగా ఉత్పత్తి చేసే అవకాశమూ ఉంటుంది. తద్వారా మహమ్మారిపై పోరాటానికి మరొక పదునైన అస్త్రం లభించినట్లయింది అని డాక్టర్ కృష్ణ ఎల్ల గత వెల్లడించిన విషయం తెలిసిందే.



ఇన్‌కొవాక్ చుక్కల మందును విడుదల చేస్తున్న కేంద్రమంత్రులు మన్సుక్ మాండవీయ, జితేంద్ర, సంస్థ చైర్మన్ కృష్ణా ఎల్లా, జెఎండి సుచిత్ర ఎల్లా

# కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశ రాజధాని ఢిల్లీలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో మొదటిసారి నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆవిష్కరించారు. సైనిక దళాల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసీ హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఆర్మీకి చెందిన త్రివిధ దళాలు కవాతు నిర్వహించాయి. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా కవాతులో పాల్గొన్నది. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద మొదలైన కవాతు ఎర్రకోట వరకూ సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే కవాతుకు ముందు ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ విజిటర్స్ బుక్‌లో సందేశాన్ని నమోదు చేశారు. వేడుకల కోసం ప్రధాని ప్రత్యేక వస్త్రధారణతో వచ్చారు. తెల్లని కుర్తా, ప్యాంట్, నల్లని కోటు, తలపై రాజస్థానీ తలపాగా ధరించారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. ఆత్మనిర్భర్ కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ ట్యాంకులను ఈ వేడుకలో ప్రదర్శించారు. కర్తవ్యపథ్ పరేడ్‌లో భారత వైమానిక దళం, నౌకాదళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

861 బ్రహ్మోస్ రెజిమెంట్ ఈ కవాతులో పాల్గొన్నది. అర్జున్ ట్యాంకులు, నాగ్ క్షిపణులు, కె..9 వజ్ర టి ట్యాంకులు, 64 అసాల్ట్ ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన 10 మీటర్ల షార్ట్ స్పాన్ బ్రిడ్జి వాహనాలు, అమృత్‌సర్ ఎయిర్ ఫీల్డ్‌కు చెందిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బిఎంపి..2 వాహనాలను ఈ వేడుకల్లో ప్రదర్శించారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వారికి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ



గణతంత్ర వేడుకల్లో బైక్ ర్యాలీ





గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న అంధ్ర ప్రదేశ్ శకటం

## వారం - వర్జ్యం

**27-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం

షష్ఠి మ. 03-14; రేవతి రా. 12-22

వర్జ్యం మ. 12-42 ల 02-16

రా. కా. ఉ. 10-30-12.00

యమగండం మ. 3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ. 8-24 ల 9-12 వ

మ. 12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ యోగం.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులకు లాభం.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. శుభ వర్తమానం అందుకుంటారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

27-01Pg3exHMNWJQE:Layout 1 1/27/23 12:22 AM Page 1



# ఫిబ్రవరిలో ఎస్ఎస్ఎల్వి రాకెట్ ప్రయోగం

### కనీసం 10 ప్రయోగాలు
### 20కి పైగా వివిధ పరీక్షలు
### యేడాది మొత్తం గగన్‌యాన్ పరిశోధనలే
### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



షార్‌లో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, గోపీకృష్ణ

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 2023లో షార్ కేంద్రంగా ఎన్నో విభిన్న ప్రయోగాలు, పరీక్షలు, పరిశోధనలు నిర్వహిస్తుందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీహరికోటలోని భాస్కర అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఎస్ఎస్ఎల్వి డి-1 ప్రయోగం వైఫల్యం చెందడంతో అందుకు గల కారణాలను అన్వేషించి మళ్లీ ఈ తరహా రాకెట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. 2023 మొత్తం ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి ముందస్తు పరీక్షలు, పరిశోధనలు షార్‌లోనే జరుగుతాయని రాజరాజన్ చెప్పారు. 2022లో వివిధ రాకెట్లకు సంబంధించి 9 ఘన ఇంధన బూస్టర్ పరీక్షలు షార్‌లో విజయవంతంగా నిర్వహించామన్నారు. 2023 లోనూ ఈ ఒరవడి కొనసాగుతుందని, ఇందులో ఎక్కువగా గగన్‌యాన్‌కుసంబంధించి పరీక్షలు ఉంటాయని చెప్పారు. మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం కూడా 2023లోనే జరిగే అవకాశం ఉందన్నారు. అన్నీ అనుకూ లిస్తే వచ్చే ఏడాది అసలు సిసలైన మానవ సహిత గగన్‌యాన్‌ను షార్ నుంచి జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

2023లో ఎస్ఎస్ఎల్వితో పాటు ఐదు పిఎస్ఎల్విలు, రెండు జిఎస్ఎల్వి ఎఫ్2 రాకెట్లు, మరో రెండు ఎల్వి ఎం-3 భారీ రాకెట్లు శ్రీహరికోట నుంచి జరుపుతు న్నట్లు షార్ డైరెక్టర్ వివరించారు. ప్రస్తుతం మొదటి, రెండవ ప్రయోగ వేదికలతో పాటు సరికొత్తగా రాకెట్ అను సంధాన భవనాల వంటివి అందుబాటు లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రాకెట్ నిర్మాణ దశలు జరిగే ప్రాంతాలు అందు బాటులోకి వచ్చిన కారణంగా భవిష్యత్ ప్రయోగాలు చకచకా జరుపుకునే అవకాశం దొరికిందన్నారు. పిఎస్ ఎల్వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సూర్య పరిశోధనల కోసం షార్ నుంచి ప్రయోగిస్తామని, చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఎల్విఎం-3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తామన్నారు. ఇవి కాకుండా నావిగేషన్ సేవల కోసం మన స్వదేశీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా షార్ నుంచి ప్రయోగించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విభిన్న తరహా రాకెట్లు ప్రయోగించడానికి అనుకూల కేంద్రంగా షార్ విస్తరించిందని, భవిష్యత్‌లో మరిన్ని సౌకర్యాలు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగం వంటివి 2022లో సాధించిన గొప్ప పరిణామంగా ఆయన చెప్పారు. ఎంఎస్‌సి గ్రూప్ డైరెక్టర్ వి.గోపీకృష్ణ, రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## అట్టడుగు వర్గాలకు న్యాయ సేవలో ప్రాధాన్యం
### హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 74వ గణత ంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కనించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజన్-2047తో ప్రణాళికా బద్ధంగా ప్రయాణం సాగించాలి పేదరికం, అసమానతలు లేని సమాజం సాధించడం లక్ష్యం కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో అత్యున్నత స్థాయికి భారత్ చేరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడే విజన్-2047 సిద్ధం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళడం ద్వారా భారత్ ప్రపంచంలోని అగ్రదేశాల్లో 1 లేది 2వ స్థానాలకు చేరుతుందని వివరించారు. ఐటి విప్లవాన్ని అవకాశంగా మార్చుకోవడం ద్వారా తెలుగువారు ప్రపంచస్థాయిలో ఉత్తమ విజయాలు సాధించారని గుర్తుచేశారు. 2029నాటికి ఏపిని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా మార్చేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ప్రణాళికాబద్ధంగా పనిచేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వం విధ్వంసాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనతో రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోలేకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్యానించారు. తొలుత ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వైభవంగా ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానంద భగవాన్ల ఆనందవన ఆశ్రమంలో కొలువు తీరిన ఆద్యాది శ్రీమహాలక్ష్మి మ్మ అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామివారి చేతుల మీదుగా గురువారం మహాకుంభాభిషేక మహోత్సవం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, హోమ పూర్ణాహుతులతో శాస్త్రోక్తంగా శోభాయమానం అయ్యింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజాది కార్యక్రమాలను నిర్వర్తించి భక్తులకు దివ్యసందేశం ఇచ్చారు. విశాఖపట్నం సమీపంలోని భీమ్లిలోని ఆనందవనం ఆ శ్రమంలో జరిగిన ఈవేడుకకు పలురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని బలుసుపాడు శ్రీగురుధామ్, పరిసర ప్రాంత గ్రామాల గురుకుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఈవేడుకకు తరలివెళ్ళారు. వేడుకల్లో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, సద్గురు మానసపుత్రులు గెంటేల వెంకటరమణ సద్గురు శిష్యునిగా భక్తుల హృదయాలను హత్తుకునే రీతిలో సభలో ప్రసంగించారు. కుంభరాశిలో శనిభగవానుడు, జ్ఞాన కారకుడు గురుడు బలంగావున్నారని నేడు మహాలక్ష్మి మ్మవారికి కుంభాభిషేకం నిర్వహించటం ద్వారా ఈతి బాధలు, ఆర్థిక సంబంధిత సమస్యలు తొలుగుతాయని, సద్గురు కటాక్షంలో శుభం కలుగుతుందన్నారు. సద్గురు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు రాఘవేంద్ర రావు, సత్యవతి, రాధాకుమారి, జయశ్రీ, ఎల్‌వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ప్రభాకర్, సుబ్బారావు, గోపాలరెడ్డి, గోపీచంద్, రామయ్య అనేకమంది భక్త సభ్యులందరిని ప్రస్తావిస్తూ సద్గురు మూర్తికి సేవలు అందించిన ధన్యులని పేర్కొంటూ నమస్కరించారు. పేదలకు సేవచెయ్యటం సద్గురు మూర్తికి ఎంతో ఇష్టమైన విషయమని అలాగే కంచి మహాస్వామి శంకర విజయేంద్రసరస్వతి స్వామి వారు కూడా సమాజానికి ఏవిధంగా సేవ చెయ్యాలనే తపన పడుతుంటారన్నారు. కరుణా మూర్తులుగా వారి జీవన గమనం అంతా ప్రజా సంక్షేమ దృష్టితో కూడుకున్నదన్నారు. ఆర్థిక సంపదేకాదు హార్ధిక సంపద కూడా అందరికి అందించాలని సద్గురు మూర్తి తపన పడుతుండేవారని, సంస్కృతి మరింతగా విస్తరించే రీతిలో వారి ప్రతికదలిక ఉండేదన్నారు. ధర్మమూర్తుల దర్శనం, స్పర్శనం, స్మరణం కూడా మోక్షదాయకమన్నారు. ఈతిబాధల నుండి తొలుత మోక్షం పొందాలని, కేవలం ధన సంపద కాకుం డా జ్ఞాన సంపద కావాలనేది వారి ఆకాంక్షగా విశదీకరించారు. ఆర్థిక సంపదే కాదు ఆధ్యాత్మిక సంపద కూడా దక్షిణ భారతదేశంలో విస్తరించాలనే వారి సంకల్పం మహోన్నతమైనదన్నారు. అందరి హృదయాల్లో ఈమహాత్ములను నిలుపుకోవటం, వారి బోధను ఆచరించటం కూడా కుంభాభిషేకమన్నారు.


ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవంలో కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామి. ప్రసంగిస్తున్న వెంకటరమణ



## సీఎం జగన్‌కు సిరివెన్నెల కుటుంబం కృతజ్ఞత

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర గీత రచయిత దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబం సభ్యులు సీఎం జగన్‌ను ఆయన నివాస గృహంలో కలుసుకున్నారు. సిరివెన్నెల చికిత్సకు అయిన మొత్తం వైద్య ఖర్చును ఏపీ ప్రభుత్వం భరించింది. ఇందుకు కృతజ్ఞతగా ఆయన కుటుంబ సభ్యులు సీఎం జగన్‌ను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్టణంలో ఇంటి స్థలాన్ని మంజూరు చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సిరివెన్నెల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. తన తండ్రిగారితో సిరివెన్నెల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సిరివెన్నల సతీమణి పద్మావతి, కుమారులు యోగేశ్వరశర్మ, రాజా, కుమార్తె శ్రీలలితాదేవి సోదరుడు సీఎస్ శాస్త్రి ఉన్నారు.


జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్

## నవరత్నాల అమలులో కమిషనర్ సేవలు భేష్: కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల అమలులో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి. బాలాజినాయక్ అత్యుత్తమ సేవలందించి నిరుపేదలకు సహకరించినందుకు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి ఉత్తమ సేవా అవార్డును అందించారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలో ముఖ్యమంత్రి అమలు చేసిన నవరత్నాల అమలుకు సంబంధించి కమిషనర్ బాలాజి నాయక్ చొరవ తీసుకున్నారు. ప్రతి ఇంటికి నవరత్నాల్లో లబ్ధి పొందే నిరుపేదలకు సహాకరించారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించటంలో కీలకంగా వ్యవహారించారు. ప్రతి ఒక్కరికి గూడు సదుపాయంతో పాటు పెన్షన్లు అందని అర్హులకు గుర్తించి సహకారం అందించారు. ఈ మేరకు గురువారం అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్‌ను మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి ద్వారా కమిషనర్‌తో పాటు కమ్యూనిటి ఆర్గనైజన్ శ్రీమతి అజీజ్‌కు అవార్డు లబించగా మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు, డిఇఇ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మధుసూధన్, వెంకటరమణారెడ్డి ఆర్‌ఓ నారాయణ రెడ్డి, ఆర్‌ఐలు రవికాంత్, బాలంచంద్ర, శ్రీనివాసులు తదితరులు సత్కరించి అభినందించారు.

## టిటిడి తీరుపై టిడిపి నేతల ఆగ్రహం

### వైకుంఠం కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు
### లోకేష్‌ను కూర్చోబెట్టడంపై మండిపాటు
### ప్రొటోకాల్ మరిచారంటూ అసహనం



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శన సమయంలో టిటిడి అధికారులు ప్రొటోకాల్ కూడా మరిచారని, భద్రత ఉన్న నాయకుడికి కల్పించాల్సిన కనీసం దర్శన నిబంధనలు కూడా టిటిడి అధికారులు పాటించకుండా, ఏకంగా 45నిమిషాలుపాటు వైకుంఠమ్ 1 కంపార్టుమెంట్‌లో కూర్చోబెట్టి నిరీక్షింపజేశారని మండిపడ్డారు. అక్కడ నుంచి బయటకు పంపిన తరువాత కూడా క్యూలైన్‌లోంచి ఆలయంలోనికి చేరుకోవడానికి మరో 25నిమిషాలు సమయం పట్టిందని ,టిటిడి తీరుపై పలువురు టిడిపి నేతలు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 27(నేటి)వతేదీ నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర సందర్భంగా ముందుగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నారా లోకేష్ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం ఉద యం పలువురు పార్టీ నాయకులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాలకు అను మతి తీసుకుని టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాష్ట్ర పార్టీ నాయకులతో బాటు తిరు పతికి చెందిన పలువురు పార్టీ నాయకులు కూడా విచ్చేశారు. అందరినీ టిటిడి అధికారులు గురువారం ఉదయం 6.30గంటలకు ఆలయానికి చేరుకోవాలని సమాచారం అందించారు. ఆ సమాచారంతో లోకేష్‌తో బాటు పార్టీ నాయకులు టిటిడి సాంప్రదాయాన్ని పాటిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించారు. ఎమ్మెల్సీగా ఆయనకు ప్రొటోకాల్ ప్రాధాన్యతనివ్వాలని, అంతేగాక అత్యంత భద్రత ఉన్న నాయకుడు కూడా కావడంతో ఆలయంలోనికి వైకుంఠమ్ క్యూలైన్లద్వారా నేరుగా అనుమతించాల్సి ఉందని టిడిపి నేతలు పేర్కొన్నారు. అయితే లోకేష్ వెంకన్న దర్శనంలో వైసిపి నేతలు చీఫ్‌ట్రిక్స్ ప్లే చేసి, టిటిడి అధికారులపై ఒత్తిడి చేసి, కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు కూర్చోబెట్టారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనమని బిటెక్ రవి విమర్శించారు. ఓటమి భయంతోనే నారా లోకేష్ పాదయాత్రపై వైసిపి విమర్శలు చేసి, లేనిపోని ఆంక్షలు పెడుతోందని అన్నారు. దీనిపై టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది టిటిడి అధికారులకు మంచిదికాదని, ప్రొటోకాల్ ఉన్న నాయకుడికి ఇలా చేయడం తగదని అసహనం చెందారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్‌డే ఉత్సవాలు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానినరేంద్రమోడీ నేతృత్వంలో దేశం ఎంతో ప్రగతిని సాధించిందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధిచేసే దిశలో కేంద్రం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తమ ప్రభుత్వహయంలో పేదలకు అందిన ప్రయోజనం మరేప్పుడు జరుగలేదన్నారు. పలువురు బిజెపిరాష్ట్ర, జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్‌జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

## ధార్మిక దివ్యక్షేత్రంలో 74వ గణతంత్ర దినోత్సవ ం

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం, పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 74వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది. వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెప లాడింది. దేవాలయం, మసీదులు, చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ఇఓ వికెసాగంబాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్, మహబూబ్‌బాషా, హాఫీజే ఖుర్ ఆన్ ఉస్మాన్, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం, నాసిర్, ఇస్మాయిల్, షాహి తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు. కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు. ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రుతు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాలను డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుతు నంద నరసింహులు పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది పాల్గొన్నారు.


గంగలకుర్రు అగ్రహారంలో సంబరాలు చేసుకుంటున్న శివకేశవ యూత్ సభ్యులు

### ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్‌లో 'ఏకాదశ రుద్రుల ప్రభ' శకటం ప్రదర్శన

## కోనసీమలో హార్షాతిరేకాలు,సంబరాలు

**అంబాజీపేట,జనవరి 26,ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన 74వ జాతీయ గణతంత్ర దినోత్సవంలో ఏపీ రాష్ట్ర శకటంగా జగ్గన్నతోట ఏకాదశరుద్రుల ప్రభల శకటంను ముందుగా ప్రదర్శనలో వచ్చిన దృశ్యాన్ని టీవీలలో చూసిన కోనసీమవాసులు హర్షాతిరేకం వ్యక్తం చేసారు. దేశంపైనా, భగవంతునిపైనా భక్తిని చాటుకుంటూ గౌరవ సూచికంగా కూర్చున్నవారు లేచి నిలబడి ఆనందం, భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్టతను ఢిల్లీ వరకూ చేరేందుకు ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం 'శివ కేశవ యూత్' సభ్యుల ఆధ్వర్యంలో స్వగ్రామంలో సంబరాలు చేసుకున్నారు. గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి వారి రుద్రప్రభను అలంకరించే ప్రదేశంలో మిఠాయిలు పంచిపెట్టి, బాణాసంచాను కాల్చారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్ఠతను గుర్తించిన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, దేశ ప్రధాని నరేంద్రమోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర ప్రభుత్వానికి, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి శివకేశవ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శకటం రూపకల్పనకు కోనసీమలో పర్యటించి, ఏకాదశరుద్రులను దర్శించి, ప్రభల తయారీ విదానంను ఆమూలాగ్రం మెళుకువలను తెలుసుకుని, ప్రభ తయారి సామాగ్రిని సేకరించి, శకటం రూపకల్పనలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్, ఛీఫ్ ఆర్ట్ డిమానుస్ట్రేషన్ ఘంటా మధు, సంబందిత అధికారులకు, సిబ్బందికి, శకటంను రూపొందించిన కళాకారులకు శివకేశవ యూత్ సభ్యులు, ఏకాదశ రుద్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.




గవర్నర్ బిశ్వభూషణ్, సిఎం జగన్,జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎట్‌ది హోం కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ, రాజ్‌భవన్‌లో సీఎం జగన్‌తో పివి సింధు

## రాజభవన్‌లో ఎట్‌హోమ్ కార్యక్రమం

### హాజరైన సిఎం జగన్,చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, షట్లర్ పివి సింధు

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార, తేనీటి విందును ఇచ్చారు. గురువారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ దంపతులు బిశ్వభూషణ్, సుప్రవలు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, మంత్రి, జోగిరమేష్,, వైకాంగ్రెస్ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్‌మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్ గౌతమ్ సవాంగ్, సమాచారశాఖ కమీషనర్ టి.విజయకుమార్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార, అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు కీలకంగా ఒలంపిక్, ప్రపంచ బాడ్మింటిన్ పతకాల విజేత పీపీ సింధు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కొద్ది సేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందుకు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు.. అనంతరం సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది.

ఎట్ హోమ్‌లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ. జనసేన, బిజెపి, వామపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు ఎవ్వరు రాలేదు. ఈ పర్యాయం కార్యక్రమంలో కొందరు ఉన్నతాధికారులు రాలేదు.

## నరెడ్కో చొరవతో జీవో నెంబర్ 145 రద్దు

### ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చొరవతో అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీస్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసేటువంటి ప్రైవేటు డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వవలసినదిగా గతంలో వచ్చినటువంటి జోవో 145ను ప్రభుత్వం కొత్త జీవో నెంబర్ 13 ద్వారా రద్దు చేయడం ఎంతో హర్షణీయం. ఈ జీవో అమలులో ఉన్న సమయంలో ఐదు శాతం ఉచితంగా ప్రభుత్వానికి ఇవ్వవలసినటువంటి నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్‌లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథార్టీలో గడిచిన 2022 సంవత్సరాలలో కేవలం 9 లేఅవుట్లు అనుమతులకు పరిమితమైనటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ ఆఫీస్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్నటువంటి ఆదాయాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ అన్ని విషయాలపై నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన రిపోర్ట్ తయారుచేయడం జరిగింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నరెడ్కో రాష్ట్ర కార్యవర్గం సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పురపాలక శాఖా మంత్రి ఆదిమూలం సురేష్, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.లక్ష్మీ, డిటిసిపి ముఖ్యులు విద్యుల్లతకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆ విన్నపాన్ని సహృదయంతో మన్నించి సదరు జీవోను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

27-1Pg4 :Layout 1 1/27/23 12:20 AM Page 1



వార్త

సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# స్థానిక భాషల్లోనే తీర్పులు

భారతీయ భాషల్లోనే తీర్పులను అందుబాటులో ఉంచే సేవలకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ గురువారం గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎలక్ట్రానిక్ సుప్రీంకోర్టు రిపోర్టులు (ఈఎస్‌సీఆర్) ప్రాజెక్టు గురువారం నుండి మొదలవుతుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం షెడ్యూల్ భాషల్లో తీర్పుల అనువాద ప్రతులను అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ సుప్రీంకోర్టు తీర్పును అనువదించే కార్యక్రమం కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు. ఈఎస్‌సీఆర్ ప్రాజెక్టులో భాగంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రస్తుతం ముప్పైనాలుగువేల తీర్పులు ఉన్నాయని ఇంగ్లీష్‌తోపాటు కోరుకున్నభాషలో అనువాద ప్రతులు కూడా లభించే విధంగా ఏర్పాటు చేసినట్లు సిజెఐ వివరించారు. అంతే కాదు కక్షిదారుల సౌకర్యార్థం అనువాద ప్రతులను అప్‌లోడ్ చేసే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. స్థానిక భాషల్లోనే దేశ సర్వోన్నతన్యాయస్థానం తీర్పులను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో మేలు జరుగుతుందనే దాంట్లో సందేహం లేదు. ప్రస్తుతం న్యాయస్థానాలు వెలువరిస్తున్న తీర్పులు అన్నీ ఇంగ్లీష్‌లోనే ఉంటున్నాయి. ఆ తీర్పులు సామాన్యులు ముఖ్యంగా గ్రామీణులకు ఏమాత్రం అర్థమయ్యే అవకాశాలు లేకుండాపోతున్నాయి. ఎక్కడ లోపం జరిగింది? తీర్పు తమకు వ్యతిరేకంగా ఎందుకు వచ్చిందో తెలుసుకో లేని అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో వారు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తున్నది. స్థానిక భాషల్లో తీర్పులు వస్తే ఒకటి, రెండుసార్లు చదివి అవ గాహన చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక న్యాయస్థానాల నుంచి వెలువడే తీర్పులే కాదు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలపై జరిగే ఉత్తరప్రత్యుత్తరాలన్నీ స్థానిక భాషల్లోనే జరగాలనే నిర్ణయం ఏనాడో జరిగినా అది కాగితాలకే పరిమితమైపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 1964 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. అన్ని స్థాయిల్లోనూ తెలుగు అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ఐదు దశాబ్దాలు దాటినా నేటికీ తెలుగు అధికారభాషగా అమలు కావడంలేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో చేస్తున్నామని మరోకపక్క గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు కూడా చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారభాషా సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ సంఘాలకు నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం రాష్ట్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. తెలుగు భాష అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం సామాన్యులను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యల్లో అప్పట్లో ఆరున్నర శాతం కేసుల్లోనే శిక్షపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే అనే వాస్తవం ఆ సర్వేలో వెలుగుచూసింది. ఆ చార్జ్‌షీట్‌లలో అనేక పొరపాట్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇందుకు అసలైన కారణాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన, అధ్యయనం 'అప్పా' చేసింది. దాదాపు నాలుగువేల మందికిపైగా కిందిస్థాయి ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించారు. దాదాపు యేటా లక్షాయాభైవేలకుపైగా ఎఫ్‌ఐఆర్ నమోదు అవుతున్న తరుణంలో ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో ఆ అభియోగపత్రాలు తయారు చేయిస్తున్నారు. బాధితులు చెప్పున్న విషయాలను ఆంగ్లంలో తర్జుమా చేయడంలో ముఖ్య అంశాలను సమగ్రంగా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితుల్లో తొంభైశాతంపైగా ఆంగ్ల భాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులు టైపిస్టులు కూడా హత్య కేసులకు ఒక నమూనా, అత్యాచారాలకు ఒక నమూనా, దోపిడీలకు మరో నమూనా ఇలా ఒక్కో నమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లు మార్చి చార్జ్‌షీట్ తయారు చేస్తున్నారే తప్ప కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు అందులో పొందుపర్చలేకపోతున్నారు. కోర్టు ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగిన దానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడా ఉండడంతో బాధితులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నో కేసులు వీగిపోయాయి. ఇది కేవలం ఇంగ్లీష్‌లో అవసరం మేరకు ప్రావీణ్యం లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టం. ఇప్పుడు కంప్యూటర్లు వచ్చిన తర్వాత ఈ పేర్లు మార్చే కార్యక్రమం మరింత సులువుగా మారిపోయింది. పొరుగునున్న మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కిందిస్థాయి అధికారులందరూ తమ ఉత్తరప్రత్యుత్తరాలను స్థానిక భాషల్లోనే జరుపుతున్నారు. ఒక్క పోలీసు శాఖకే సంబంధించి కాదు. అన్నీ ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు. ఆంగ్లమే కాదు మరో భాష నేర్చుకోవడంలో తప్పు లేదు. కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగును అమలు చేయాలి. ఆ కోణంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్ర తాంబూలం ఇచ్చి ప్రజలను ఇబ్బందిపాలు చేయడం

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### అర్హులకు మాత్రమే నిరుద్యోగ భృతి

**తెలంగాణలో** నిరుద్యోగులకు వరంలా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల ఖాళీలభర్తీ కోసం నోటిఫికేషన్లను వరుసగా విడుదల చేస్తున్నారు. మరిన్నినోటిఫికేషన్లు రాబోతున్నాయని ప్రకటనలు వస్తున్నాయి. ఇదే సందర్భంలో నిరుద్యోగ భృతిని కూడా నిరుద్యోగ అభ్యర్థులకు వెంటనే అందించే కార్యక్రమం ప్రారంభించాలి. టిఆర్ఎస్ ప్రభుత్వంగతఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని వాగ్దానం చేసి నాలుగేళ్లు దాటింది. నిరుద్యోగులు భృతి కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. మరో పదినెలల్లో తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇకనైనా లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్న భృతి అందించి వారినిఆర్థికంగా ఆదుకోవాలి. చాలా మంది నిరుద్యోగులుఅరకొర వేతనాలతో ప్రైవేట్‌విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. కనుక ప్రస్తుతం ఉద్యోగాల ప్రకటనల రాత పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే నిరుద్యోగ భృతికి అర్హులుగా నిర్ణయించి అమలు చేయాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాల

### సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

**రాష్ట్రవ్యాప్తంగా** ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్ల మీదనడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

**ప్రభుత్వాలు** మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇతర దేశాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళం జిల్లా

### పకడ్బందీగా టీచర్ల పదోన్నతులు

**తెలంగాణ** ప్రభుత్వం ఏడున్నర ఏళ్ల తర్వాతనైనా టీచర్ల పదోన్నతులు చేపట్టడంసంతోషం. ఈసారి ప్రభుత్వంటీచర్ల పదోన్నతులను ఎలాంటి అవకతవకలు జరగకుండా పక్కాగా నిబంధనలురూపొందించి అమలు చేయాలి. ఇంతకుముందు ఎవరైతే ప్రమోషన్‌ను నిరాకరించారోవారిని ప్రమోషన్‌ల జాబితా నుంచి తొలగించాలి. గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల సీనియారిటీ జాబితాను మార్కులు,ర్యాంకులు కాకుండా జాయినింగ్ తేదీని ప్రామాణికంగా తీసుకొని రూపొందిస్తున్నారు. ఇది అశాస్త్రీయమే కాక ప్రతిభగల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌ను నిరాకరించడమే అవుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులో చేరిన డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ స్కూల్ అసిస్టెంట్‌లందరినీ మార్కులు, ర్యాంకులు, పుట్టినతేదీ, జాయినింగ్ తేదీ వీటి ప్రాధాన్యత క్రమంలో సీనియారిటీ జాబితాలు రూపొందించాలి. అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

### భారీ ప్రకటనలు అవసరమా?

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో ఖాళీలభర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతుంది. ఇలా అనవసర ప్రకటనలకు గతమూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలా బతకాలి? ఇలా వృధాగా ఖర్చుపెట్టే డబ్బు వారి వేతనాల చెల్లింపులకు వినియోగించవచ్చు కదా?

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వర్గ సిద్ధాంతం..కృష్ణార్పణం!

**సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ ఆర్థిక వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవల్యూషన్ కేంద్రంఏర్పాటు చేయనున్నారు. ఆ వేదిక ఎండి జెర్గన్స్, తెలంగాణ జీవశాస్త్రాల శాఖ డైరెక్టర్ శక్తినాగప్ప ఇటీవల దావోస్‌లో తెలంగాణ ఐటి- పరిశ్రమల శాఖమంత్రి కెటిఆర్ సమక్షంలో ఈ మేరకు ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇలాంటి కేంద్రాలు ఇప్పటికే ప్రపంచంలో 17చోట్ల పనిచేస్తున్నాయి. ఆరోగ్య పరిరక్షణపై జీవశాస్త్రాల అధ్యయనాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాతో పరిశోధనలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ఈ కేంద్రం అధ్యయనం-పరిశోధన శ్వాసగా పనిచేయనున్నది. ఇటు ఐటిరంగం, లాజిస్టిక్స్, అటు ఫార్మా రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడుల వరద హైదరాబాద్‌ను ముంచెత్తుతోంది. దేశీయ-విదేశీ పెట్టుబడులు భారీ ఎత్తున రావడమంటే అది ఆర్థిక ప్రగతికి చిహ్నామని అందరికి తెలుసు. సరికొత్త టెక్నాలజీతో, కృత్రిమ మేథ ఆసరాతో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్న వర్తమానంలో మరోవైపు మావోయిస్టులు కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ మావోయిస్టు పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఏసియా (కంపోసా)ను మళ్లీ తెరమీదకు తెచ్చారు. ఈసారి అమృత్ అనే కామ్రేడ్ పార్టీ తరపున సమన్వయ కర్తగా ఉంటారని కొంతకాలం క్రితం ఆ పార్టీ ప్రకటించింది. గతంలో ఈ పాత్రను కొంతకాలం కోబడ్‌గాంధీ, చెరుకూరి రాజకుమార్ అలియాస్ ఆజాద్, ముప్పాల లక్ష్మణరావు తదితరులు నిర్వహించారు. తాజాగా అమృత్ (అజ్ఞాత వ్యక్తి) రంగంలోకి వచ్చారు. ఒకప్పుడు ఫిలిప్పీన్స్, నేపాల్, మలేషియా మరికొన్ని దేశాల్లో మావోయిస్టులు క్రియాశీలంగా ఉన్నప్పుడు పరస్పర సహాయ-సహకారం సంఘీభావం కోసం ఈ వేదికకు శ్రీకారం చుట్టినా ఆశించినంత ఫలితమేమీ కనిపించలేదు. పొరుగున ఉన్న నేపాల్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రచండ మావో మార్గం వీడి అధికార పీఠమెక్కారు. ఫిలిప్పీన్స్‌లో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన జోస్ మేరియా సిసాన్ ఇటీవల మరణించాడు. అక్కడి పీపుల్స్ ఆర్మీ పూర్తిగా పలచబడింది. కాంబోడియా, కొలంబియా సంగతి సరేసరి. లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా ఎటుచూసినా మావోవాదులు పూర్తిగా చతికిలబడ్డారు. చేతులెత్తేశారు. ఆ దృశ్యం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్ని సిద్ధాంత మత్తులో పడి అంచనా వేయడంలో మావోయిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. వారి వ్యూహం, ఎత్తుగడలు ఈ విషయాన్ని తెలియచేస్తోంది. ఇప్పటికీ పాత పారిభాషిక పదాలు (జార్గాన్) విశ్లేషణలు వారు వినిపించడం విడ్డూరం. నలభై ఏళ్లకుముందే కమ్యూనిస్టు చైనాలో అనూహ్యమైన మార్పుల్ని అప్పటి నాయకుడు డెంగ్ జియావో పింగ్ ప్రవేశపెట్టాక ఆర్థిక సంస్కరణలు





పెద్ద ఎత్తు చేపట్టాక, మరోపక్క సోవియట్ యూనియన్ కుప్పకూలినాక, భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో మూడు దశాబ్దాల క్రితమే ఆర్థికసరళీకరణ, సంస్కరణలు ప్రారంభమయ్యాక, ఆ ఒరవడి బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో మావో కాలం నాటి విశ్లేషణలు, సూక్తులు, సిద్ధాంతాలు, ఎత్తుగడలు ఎలా చెల్లుబాటవుతాయి? అన్న ప్రశ్న వేసుకోకుండానే భారత మావోయిస్టులు ఇంకా కంపోసా' పునరుద్ధరణ గూర్చి కలలుగనడం అందుకోసం అమృత్ పేరును ప్రకటించడం పసలేని వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఒకప్పుడు 'కంపోసా'లో నామమాత్రంగానైనా ఉన్న పార్టీల సంస్థల,వ్యక్తుల ఇప్పుడున్న పరిస్థితి ఏమిటి? వారి దేశాలు ఆర్థిక సంక్షోభాలు, సమస్యలు సుడిగుండాల్లో చిక్కుకుని సతమతమవుతుంటే వీరెలా విప్లవశక్తులకు ఊపిరి లూదుతారు? ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నో జరిగినా అవి గొప్ప ఫలితాలనివ్వలేదు. మఖలో పుట్టి పుబ్బలో మాడిన చందంగానే అయ్యాయి. కాలయాప, ఉన్నకొద్దిపాటి వనరులు, శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం కావడం తప్ప ఒరిగిందేమీలేదు. ఇది నగ్నసత్యం. అయినా ఇంకా ఇంకా ప్రయోగాలు చేస్తామంటే అదెలా ప్రజానుకూల ప్రయత్నమవుతుందని తమని తాము మావోలు ప్రశ్నించుకోవలసిన సందర్భమిది. ఇది బహుళ ధ్రువ ప్రపంచం. గతంలో మాదిరి ఏకధృవ ప్రపంచ కాన్సెప్ట్ కనుమరుగైంది. దాంతో ఇప్పుడు శత్రువు ఎవరో తేల్చుకోలేని, పోల్చుకోలేని పరిస్థితితో సాయుధ పోరాటం,గెరిల్లాదండు, లాంగ్‌మార్చ్, విముక్తి ప్రాంతాల ఏర్పాటు అన్న వ్యూహం, ఎత్తుగడ నిరర్థకం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్న సందర్భంలో అలాంటి ఆలోచనలు పూర్తిగా అపరిపక్వమైనవి. నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలు శిఖరాయమానంగా ప్రపంచ ప్రజలకు సామాన్యులకు అందుతున్న విషయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా ఇంకా ఇది అర్ధవలస, అర్ధ భూస్వామ్య, సామ్రాజ్యవాద ధోరణిగల దేశమని విశ్లేషించి, వాస్తవ దూరమైన అంశాలను ప్రజల ముందుపెడితే దానివల్ల జన చైతన్యం వెల్లివిరుస్తోందా? సమకాలీన జ్ఞానం వికసిస్తోందా? సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయా? గొప్ప కాంతి పుంజం ఏదైనా దారి చూపుతుందా? లేదు. కళ్లెదుటి జీవనానికి, సిద్ధాంత కళ్లద్దాంతాలతో మావోలు చెబుతున్న దానికి పొంతన కుదరక ప్రజలు, కార్యకర్తలు, సానుభూతిపరులు గందరగోళపడుతున్నారు తప్ప అద్భుతమేదీ చోటు చేసుకోవడం లేదు. సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు. వర్గసిద్ధాంతం అంతటా లుప్తమైన వైనం స్పష్టంగా అగుపిస్తోంది. కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించే కృష్ణానదిలో ఆ సిద్ధాంత వాసనలు కొట్టుకుపోయాయి. కృష్ణార్పణం. ●

# ఎన్నికల చుట్టూ పార్టీల కూటములు!

బొల్లిముంత సాంబశివరావు

సాధారణ ఎన్నికలకు ఇంకా 15 నెలలు ఉండగానే పాలక రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ఎత్తుగడలు, కలసివచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. పరస్పర విమర్శలు, వాదోపవాదాలు కొనసాగిస్తున్నాయి. జాతీయ స్థాయిలో,రాష్ట్రాల స్థాయిలో కూటముల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్డీయే కూటమి, యూపిఏ కూటములు ఉండగా వీటికి వ్యతిరేకంగా కెసిఆర్, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కలిసి కూటమి ఏర్పాటు ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు.సిపిఐ, సిపిఐ(యం) పార్టీలు ఇందులో చేరేందుకు సిద్ధమవుతూ, మరోవైపు యూపిఏ భాగస్వామ్య ప్రాంతీయ పార్టీలైన డియంకె, ఆర్‌జేడి, పార్టీలతో ఎన్నికల పొత్తులో కొనసాగుతున్నాయి. ఈ పార్టీల కూటముల రాజకీయ లక్ష్యంఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం. అందుకు ఎన్‌డిఏ, యూనిఏ కూటములను ఓడించడం. అంటే అధికారమే వీరి ప్రధానలక్ష్యం. ఆర్థిక విధానాల అమలు గురించి సామ్రాజ్యవాదం, బడా పెట్టుబడిదారుల బహుళజాతి సంస్థల దోపిడీ గురించి దేశ వనరుల వినియోగం గురించి భూసంస్కరణల,పారిశ్రామిక విధానం గురించి ఈ పార్టీలకు ఒకే విధానం ఉంది. ఆచరణలో ఈ పార్టీలన్నీ సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, భూస్వాముల అనుకూల విధానాలనే అనుసరిస్తున్నాయి. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రస్థాయిలో ప్రాంతీయ పార్టీలైన డిఎంకె, టియంసి. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలైన ఆమ్‌ఆద్మీ, టి.ఆర్.ఎస్ పార్టీ ఇప్పుడు జాతీయ పార్టీలుగా పరిణామం చెందాయి. ఈ పార్టీలు రాష్ట్రంపై కేంద్రం పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కెసిఆర్ నాయకత్వాన బిఆర్‌ఎస్‌పార్టీ రాజ్యాంగాన్ని తిరిగిరాయాలంటున్నది. పరిపాలనా విధానంలో మాత్రం ఈ పార్టీలన్నీ ప్రజావ్యతిరేక విధానాలే అనుసరిస్తున్నాయి. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. మోడీ విధానాలపై విమర్శలు గుప్పిస్తున్నారు.మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపు ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ ఈ సందర్భం



గా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న యూపిఏ ప్రభుత్వం, మతాలను, కులాలను ఉపయోగించలేదా, ప్రజా ఉద్యమాలను, గిరిజన ఉద్యమాలను రక్తపుటేర్లలో ముంచలేదా? ఉద్యమకారులను నిర్బంధించే ప్రమాదకర చట్టాలు చేయలేదా? రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించే విధానాలు అమలు జరపలేదా? కాంగ్రెస్ పాలనలోనే బాబ్రీమసీద్ కూల్చివేయబడలేదా? ప్రభుత్వరంగ సంస్థల్లోకి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించలేదా? బహుళజాతి సంస్థలకు ద్వారాలు బార్లా తెరవలేదా?ప్రపంచ బ్యాంక్, ఐయంఎఫ్ విధానాలను అమలు జరపలేదా? సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు కాపాడలేదా? కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే మోడీ ప్రభుత్వం మరింతదూకుడుగా అమలు జరుపుతున్నది. అందువలన రాహుల్‌గాంధీ జోడో యాత్ర ప్రజల ప్రయోజనాల కోసం కాదు, యూపిఏ కూటమిని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసమే. బిజెపిని వ్యతిరేకించే అన్నిపార్టీల లక్ష్యం ఎన్డీయే కూటమిని రానున్న ఎన్నికల్లో ఓడించి, మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమైనప్పుడు ఈ పార్టీలన్నీ కలిసి ఎందుకు ఐక్యంగా కార్యాచరణ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీతో ఫ్రంట్ కట్టమని, దాన్ని ఓడిస్తామని బిఆర్‌ఎస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలు ఎందుకు చెబుతున్నాయి. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకే బిఆర్‌ఎస్ ఏర్పాటయిందని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రచారం చేస్తున్నారు. ఆయన విధానాలు, మోడీ విధానాలకు భిన్నంగా ఉన్నాయా? ఈ అధికార కూటముల్లో సిపిఐ, సిపిఐ(యం) పార్టీలది విచిత్రమైన విధానం.జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా ఏర్పడే కూటమిలో కాంగ్రెస్ ఉండాలని సిపిఐ అంటుంది. రాహుల్ జోడోయాత్రకు మద్దతు తెలిపి ముగింపు సభలో పాల్గొంటున్నది. మరోకపక్క కాంగ్రెస్‌ను వ్యతిరేకించే బిఆర్‌యస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలతో కూటమి అంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి వ్యతిరేకంగా తాము వ్యతిరేకించే బిజెపితోపొత్తు కోసం ఆరాటపడుతున్న టిడిపి,జనసేనతో ఎన్నికల పొత్తుకు సిద్ధమైయ్యాయి. దీన్ని అవకాశవాద రాజకీయమనరా! దేశంలో ఇందిరాగాంధీ సంస్కరణలను సమర్థించడం, ఆంధ్రప్రదేశ్ 1985 టిడిపితో పొత్తు, ఇతర రాష్ట్రాల్లో పొత్తుల వలన సిపిఐ, సిపిఐయం పార్టీలు తమ శ్రేణులను ఎలా కోల్పోయి బలహీనపడింది, పేదలు పార్టీకి దూరమై పాలక పార్టీలవైపు వెళ్లింది చూశాం. అదే తప్పిదాన్ని నేడు కొనసాగిస్తున్నాయి. విశాల ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో సిపిఐ, సిపిఎం పార్టీలు ముందుకు రావాలి. ●

# రైతు రాజ్యం బిఆర్‌ఎస్‌తో సాధ్యమేనా?

మోటె చిరంజీవి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని భుజాలు ఎత్తుకొని తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తర్వాత 9ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ,సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ బిఆర్‌ఎస్ పార్టీగా అవతరించి ఖమ్మంలో అనుకున్న దానికంటే ఎక్కువ మందితో సభ నిర్వహించి, దేశంలో అధికారంలోకి వస్తే ఏమి చేస్తాం అన్న భావనను దేశ ప్రజలందరికీ తెలిసేలా, దేశం గర్వించేలా చేశారు ముఖ్యమంత్రి కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ ఏకైక అజెండా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం ముందుకువస్తుంది అనే విషయాన్ని చెప్పకనేచెప్పారు. 'అప్ కి బార్ కిసాన్ సర్కార్' అనే రణ నినాదంతో కేంద్రంలో ఉన్న అధికార పార్టీపై కోరుకు శంఖారావడం పూరించారు.రైతును రాజు చేయాలన్న సంకల్పంతో, అనేక సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతుబీమా వంటి అత్యద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తూ, వాటిని దేశంలో అమలు చేయాలని, కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండకట్టి, రైతులకు, రైతుకుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. రైతు కేంద్రంగా అనేక చారిత్రక ఉద్యమాలు జరిగాయి. ఆంగ్లేయుల పాలనలోనే దేశంలో భూసంస్కరణల కోసం రైతులు ఉద్యమించారు. సిస్తులు చెల్లించని రైతుల నుంచి భూములను లాక్కున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నినాదించారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో రైతన్నలు 1768 నుంచి 1800 వరకు ఆంగ్లేయులతో పోరాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జై జవాన్, జైకిసాన్ లాంటి ఎన్నో నినాదాలు రాజకీయాల్లో రైతుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాలకు వ్యతిరేకంగా 1994లో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. అప్పటి నాయకులు నిరంతరం రైతు సమస్యలను పరిష్కరించడం కోసం అనేక రైతు ఉద్యమాలు చేశారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 60వేల కోట్ల పంట రుణాలను రద్దు చేయించడం జరిగింది. మొన్నటికి మొన్న ఇప్పుడున్న కేంద్రప్రభుత్వంపైన కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తొలగించడం కోసం రాకేష్ టికాయత్ లాంటి వారు, అనేక మంది రైతులను కలుపుకొని దేశ రాజధానిని వేదికగా చేసుకొని ఉద్యమాలు చేసి, అనేక పార్టీల మద్దతును కూడగట్టి, చట్టాలను తొలగించడం కోసం కేంద్రం వెనక్కి తీసుకునేలా చేసి విజయం సాధించాడు. అందులో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి మద్దతు తెలిపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు సంవత్సరానికి



ఒక్కపంటే తీసేవారు. కానీ ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భజలాలు పెంచి సంవత్సరానికి మూడ పంటలు తీస్తున్నారు రైతులు. దిగుబడి పెరిగింది, రాబడి పెరిగింది. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా,సబ్సిడీ ద్వారా అందించేటువంటి వివిధ రకాల పనిముట్లు, విత్తనాలు, మొక్కలు ఇలా చాలా రకాలుగా ఇస్తున్న ప్రభుత్వం గొప్పదని కితాబునిస్తున్నారు. అసలైన రైతు రాజ్యం తెలంగాణలో ఉందని అన్ని రాష్ట్రాల రైతులు చూస్తున్నారు. కారణం ఇక్కడ రైతే రాజు, రైతు సంక్షేమ ప్రభుత్వమే నడుస్తుంది. ఏటా కొన్ని వేలకోట్ల ఖర్చుతో వ్యవసాయ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతు బాగుకోసం పరితపిస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పడగానే రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయరంగంపైన దృష్టి కేంద్రీకరించిన ముఖ్యమంత్రి ఆలోచన దృక్పథంతో విద్యుత్ నుంచి సాగునీటి వరకు ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ సాధ్యంకానీ రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎరువులు, విత్తనాల సరఫరా, రైతువేదికలు, కల్లాలు, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారు. రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీతోపాటు, డ్రిప్పు పథకానికి సబ్సిడీ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ఒకప్పుడు పంట పొలాల దగ్గరికి రైతులు వెళ్లి నీళ్ల కట్టాలంటే కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పుడొస్తుందో తెలియదు.రాత్రిపూట బాయిల దగ్గరికి, పొలాల దగ్గరికి పోయిన రైతుకు కరెంటు కష్టాలు, దారినపోతుంటే ఏమైతదో తెలియదు. ఇంటికి క్షేమంగా వస్తాదో రాదో తెలియదు. మరి ఇప్పుడు 24గంటల కరెంట్‌తో, రోజు మొత్తంలో ఎప్పుడైనా బాయికాడికి పోయి నీళ్లు కట్టుకునే పరిస్థితి. బోర్లు ఎండిపోయి బీడుపడ్డ పొలాలు, నెర్రలు బారిన పొలాలు, ఇదివరకు కనబడేవి. ఇప్పుడు ఎటు చూసినా పచ్చటి తివాచీ పరిచినట్టు తెలంగాణ నేల కనబడుతుంది. కులవృత్తులు వారిని ప్రోత్సహించేందుకుగాను శ్వేతవిప్లవం, నీలి విప్లవంతో వినూత్న మార్పులు వచ్చాయి. మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి కోళ్లపెంపకం, గొర్రెల,మేకల పెంపకాన్ని సైతం ప్రోత్సహిస్తుంది. వ్యవసాయం అంటే పంటలు పండించడమే కాకుండా, పెంపుడు జంతువుల పెంపకంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి, అనేక నూతన సంస్కరణలు చేసి అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తున్నారు. అన్నదాతకు ఆసరాగా అన్నితానై పెట్టుబడి సహాయం నుంచి మొదలుకొని, పంట పెట్టడం కోసం విత్తనాలు ఇచ్చి, తక్కువ ధరలో ఎరువులు ఇచ్చి, పంట చేతికి వచ్చినాక రైతు వేదికల ద్వారా, ఐకెపిల ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు బంధువు ఆసరా అవుతూ రైతుల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న మనోధైర్యాన్ని రైతు గుండెల్లో నింపింది ప్రభుత్వం. ●

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మాడుగుల, జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మాడుగులలో ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పీవి రత్నం పతాక ఆవిష్కరణ చేసి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా గణ తంత్ర దినోత్సవ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒక తహశీల్దార్ పి సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పాఠశాలలను కళా శాలలోనూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



## వైసిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

చోడవరం జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర వేడుకలు గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుని హోదా లో ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణ తంత్ర దినోత్సవ విశిష్టతను పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఈ సంద ర్భంగా దేశ నాయకులకు జేజేలు పలుకుతూ వారి స్ఫూర్తితో దేశ సమ గ్రతకు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



మాడుగుల జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర వేడుకలు మాడుగుల మండలంలో గల అన్ని సచివాలయంలో పంచాయితీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాడు గుల పంచాయితీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, గ్రంథాల అధికారి వై వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, పంచాయతీ సచి వాలయం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పురం ఎంకే మల్లాపురం వీరవెల్లి బొమ్మలి సత్యవరం జీడీపేట తాడిపత్రి పంచాయితీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వాసవి యూత్ సేవా కార్యక్రమాలు



చోడవరం జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా చోడవరం గునిశెట్టి వారి వీధిలో గల ఎంపీపీ పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడు కల్లో సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకొని చోడవరం వాసవి యూత్ క్లబ్ వారు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చోడవరం సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీను, వార్డ్ మెంబర్ నెహ్రూ, పేరెంట్స్ యూ నియన్ చైర్మన్ నారం ప్రసాద్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.రామకృష్ణ, వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రెటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, ఐపిపి పూసల రామకృష్ణ, చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్స్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. 110 విద్యార్థి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ఉప్పల శంకర్ పవన్‌కుమార్ ఉప్పల కుసుమ ప్రియలకు యూత్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్మీపేట పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



మాడుగుల జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మాడు గుల మండలం లక్ష్మీపేట ప్రాథమిక పాఠశాలలో ఎం. కోడూ రు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివ రించారు. ఎం.కోడూరు వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి మణికంఠ, కార్యదర్శి రావాల ప్రసాదు, ప్రసాద్, రావాల వెంకటేశు, శివ, కాంతారావు శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు

మాడుగుల జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండలంలో గల అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ విశిష్ట తను విద్యార్థులకు వివరించారు. మాడుగుల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.సూర్యనారాయణ పతాక ఆవిష్కరణ పాఠశాల కమిటీ చైర్మన్ వి కొండాజి ఉపాధ్యాయులు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల కమిటీ చైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



చోడవరం జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పెన్నులు మిఠాయిలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, వాసవి దేవాలయ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, జిల్లా ఇన్‌ఛార్జ్ బలబద్రుని రాజేష్, రీజినల్ చైర్మన్ కందుకూరి నాగేశ్వ రావు, దేవాలయ ట్రెజరర్ శంకర్రావు దేవాలయ కమిటీ సభ్యులు, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ విన్న కోట నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కందుకూరి కృష్ణకిషోర్, విద్యార్థులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ అక్షరాభ్యాసానికి విశేష స్పందన.. 200 మంది విద్యార్థులు హాజరు



చోడవరం జనవరి 26 ప్రభాతవార్త

శ్రీ పంచమి సరస్వతి దేవి జన్మదిన వేడుకలు పురస్కరించు కొని ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా చోడవరం విజ్ఞాన పాఠశాలలో నిర్వహించిన ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. చోడవరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చెందిన సుమారు 200 మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్షరాలు దిద్దారు. విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్ ఎం.ఎంకె రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత వేద పండితులు మష్టి రామ ధవళ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ చక్ర హోమం హోమాన్ని నిర్వహించారు. అనంతరం గోపాలాచార్యులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించి ఆశీర్వదించారు. చిన్నారులకు అల్పాహారాన్ని అందజేశారు. భారత దినోత్సవ సందర్భం గా ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జాతీయ పతాకాన్ని పాఠశాల డైరెక్టర్ ఎంఎంకె రాజు ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు.

## ఉషోదయలో విజయవంతంగా అక్షరాభ్యాసం కార్యక్రమం



చోడవరం జనవరి 26 ప్రభాతవార్త

శ్రీ పంచమి శ్రీ పంచమి సరస్వతి దేవి జన్మదిన వేడుకలు పుర స్కరించుకొని చోడవరం ఉషోదయ విద్యాసంస్థల ఆవరణలో గల ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్లో గురువారం నిర్వహించిన ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతమైంది. రమణజీ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది చిన్నారులు పాల్గొని అక్షరాలు దిద్దారు. వేద పండితుల సమక్షంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులచే అక్షరాలు దిద్దించారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు సరస్వతి దేవి ప్రసాదాన్ని అందజేశారు. అక్షరాభ్యాసానికి హాజరైన చిన్నారులు వారి తల్లి దండ్రులకు ఉషోదయ విద్యాసంస్థలు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె రమణ జీ, కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, విద్యా సంస్థలు ఎస్ వీ వాసు తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడ మండలానికి నాలుగు అవార్డులు



మాడుగుల జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా చీడికాడ మండలంలో ప్రతిభ కనబరిచిన నలుగురు ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి చేతుల మీదుగా గురువారం అవార్డులు అందు కున్నారు. వారిలో పశుసంవర్ధక శాఖ సహాయకులు శరగడం గంగు నాయుడు (బయలుపూడి సచివాల యం), జేబీపురం వెల్ఓడి పీవి సన్యాసిరాజు (శ్రీను, వెల్ఫేర్ అసిస్టెంట్ మామిడి వరహాలమూర్తి (కోణం సచివాలయం), డిజిటల్ అసిస్టెంట్ (అప్పల రాజు వరం సచివాలయం), శ్రీనివాస్ కుమార్ ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతలకు ఎంపీడీవో జయప్రకాష్, తహశీల్దార్ బివి రాణి, పశుసంవర్ధక సహాయ సంచాల కులు డా.వి. చిట్టినాయుడు, పశు సంవర్ధక శాఖ వైద్యులు పలువురు ప్రజాప్రతినిధులు అవార్డు గ్రహీతలకు అభినందన తెలియపరిచారు.

## ఉత్తమ గ్రంథాలయ అధికారిగా జోగేశ్వరి



మాడుగుల జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం విశాఖ పోలీస్ బ్యారెక్స్ వద్ద గణతంత్ర వేడు కలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న చీడికాడ శాఖా గ్రంథాలయంలో గ్రేడ్-3 గ్రంథాలయాధికారిణిగా పనిచేయుచున్న ఎంఎస్ఎల్ జోగేశ్వరి సేవాభావంతో పనిచేస్తున్నందుకు ఆమె సేవలను గుర్తించి ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా జిల్లా కలెక్టర్ అవార్డును ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కలెక్టరు డా.ఏ మల్లిఖార్జున చేతులమీదుగా ప్రసంశాపత్రం అందుకున్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



మాడుగుల,జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మీనా కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, ఎంపీటీసీ కే మహేశ్వరి, కోఆప్షన్ నెంబర్ షేక్ ఉన్నిష కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ కళ్లేపల్లికి మెరిట్ ప్రశంసాపత్రం



చోడవరం, జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో పశుసంవర్ధక శాఖలో ఒక విభాగమైన డా.వైఎస్సార్ నియోజకవర్గ స్థాయి ప్రయోగశాలలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ల్యాబ్ టెక్నీషియన్ కళ్లేపల్లి రాము అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా మెరిట్ ప్రశంసాపత్రం అందుకున్నారు.

## 29న ఏపి పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా ఎన్నికలు



నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త

ఎపి పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా యూనిట్ ఎన్నికలు 29న జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం జరిగే ఎన్నికకు విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వేదిక కానున్నది. గురువారం ఉమ్మడి విశాఖలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.సత్తిబాబు దెందుకూరి సీతారామరాజులు స్థానిక పాత్రికేయులకు తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాం తంగా జరిపించేందుకు ఏర్పాట్లు చేశామని, ఉదయం 10గం.కే సమావేశ మందిరంలో ఉండాలని సూచించారు. ఈ మేరకు నామినేషన్లు స్వీకరణ, పరిశీలన ఎన్నికల నిర్వహణ సమావేశ మంది రంలో జరుగుతుందని అందరూ పరిశీలించాలన్నారు. ప్రస్తుత జిల్లా కార్యవర్గం పదవీకాలం పూర్తికానున్న సందర్భంలో నూతన కార్యవర్గ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర సంఘం అనుమతితో నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల అధికారిగా పి.అప్పలరాజు (జాయింట్ సెక్రటరీ ఎపి ఎన్.జి.ఓ సంఘం విశాఖ జిల్లా వారిని ఎన్నికల అధికారి గా నియమించినట్లు, ఉమ్మడి విశాఖ జిల్లాలో గల 16 యూనిట్లు సభ్యులు విధిగా హాజరై ఓటిం గ్ ప్రక్రియలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఎన్నికల పరిశీలకులుగా సి హెచ్.మురళి, ప్రెసిడెంట్, ఎం.శ్రీరాములు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎపిపిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సం ఘం విజయనగరం జిల్లా ఎ.సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎపి ఎన్.జి.ఓ సంఘం విజయనగ రం జిల్లా వారిని పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గం నియమించిందని వారు తెలియచేశారు.

## ఘనంగా ర్యాలీ



నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని డొంకాడ గ్రామంలో స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో యువకులు ఊరే గింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.రామకృష్ణ మఠం స్వా మీ హాజరై నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వామీ కొన్ని విషయాలు వెల్లడించారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి గ్రామ వాలంటీర్ మృతి

యలమంచిలి, జనవరి 26 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో రుక్మిణిపురం గ్రామానికి చెందిన వియ్యపు ఏసుబాబు(24) ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందారు. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిసిన వివ రాలు ప్రకారం యలమంచిలి మండలం రుక్మిణీపురం గ్రామానికి చెందిన వియ్యపు ఏసుబాబు అదే గ్రామంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం నాడు సాయంత్రం మృతుని ఇంటి సమీపంలో గల బావి వద్ద సిమెంట్ దిమ్మపై కూర్చుని సెల్‌ఫోన్ చూస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్టు తెలియజేశారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదు మేరకు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యలమంచిలి సిఐ గఫూర్‌కు ప్రతిభా పురస్కారం



యలమంచిలి, జనవరి 26 ప్రభాతవార్త

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు గణతంత్ర దినో త్సవం సందర్భంగా గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ చేతుల మీదుగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అందులో భాగంగానే యలమం చిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.కె.గఫూర్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారం వచ్చేందుకు సహకరించిన సర్కిల్ పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సరిహద్దులో విదేశీయుల సందడి

### బొండా ఆదివాసీల జీవనంపై ఆరా



ముంచంగిపుట్టు, జనవరి 26 ప్రభాతవార్త

ఆంధ్ర-ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన ఒనక ఢిల్లీలో గురువారం జరిగిన వారపు సంతలో వివిధ దేశాలకు చెందిన విదేశీయులు సందడి చేశారు. వారపు సంతకు సరిహద్దులోని అంద్ర హల్, ఒనమనాల్ గ్రామాల నుంచి వచ్చే బొండా జాతి ఆదివాసీల వద్దకు వెళ్లి వారితో ఫొటోలు తీసుకుని వారి ఆచారాలు, సంప్రదాయాలపై అడిగి తెలుసుకున్నారు. వారు అమ్మకానికి తెచ్చిన పూసలు, కాండియాలు వంటి వస్తువులను కొనుగోలు చేశారు. కొన్ని సంవత్సరాల తర్వాత సరి హద్దులో ఫ్రాంచ్, లండన్, ఇటలీ, ఇజ్రాయిల్ దేశాలకు చెందిన విదేశీయుల, అధికంగా సందడి చేయడం విశేషం. అనంతరం మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం, వించ్ హౌస్, డుడుమ జలపాతం సైతం విదేశీయులు సందర్శించారు.

## సిఐ జిడి బాబుకు ప్రశంస పత్రం, అభినందనలు



అరకులోయ జనవరి 26 ప్రభాతవార్త

అరకులోయ సర్కిల్ పరిధిలో విశేష సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న సిఐ జిడి బాబుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం లభించింది. ఈ మేర కు గురువారం అల్లూరి జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో సిఐ జిడి బాబుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, చిత్తశుద్ధితో, సమర్థవంతంగా ఉత్తమ సేవలు అందించడంతో సిఐకి అభినందనలతో పాటు ప్రశంసాపత్రం లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ టైపిస్టు రమేష్‌కు ఉత్తమ ప్రశంస పత్రం



గూడెంకొత్తవీధి జనవరి 26 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల తహశీల్దార్ కార్యాల యంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న నాగ వంశం రమేష్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం పొందిన సంద ర్భంగా తహశీల్దార్ రాజ్‌కుమార్, ఆర్ఐలు మహదేవ్ కామేశ్వరరావులు అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చి రెవెన్యూశాఖ తరపున గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం పొందటం సంతోషకరమని అన్నారు. రెవెన్యూ సిబ్బంది కూడా రమేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## శంకర విజియేంద్ర సరస్వతీ మహా స్వామి ఆశిస్సులు పొందిన అవంతి



భీమునిపట్నం, జనవరి 25 ప్రభాతవార్త

శివానంద మూర్తి ఆశ్రయంలో దైవాంశ సంభూతులైన కంచి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారితో పాటు టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దైవ నామస్మరణలో భాగంగా ఆశ్రమంలో ఏర్పాటు చేసిన పూజలలో పాల్గొని దైవ కృపతో పాటు విజియేంద్ర సరస్వతి మహాస్వామి స్వామి వారి అశిస్సులు పొందారు.

## జీకేవీధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ఎందరో మహానుభావుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం: సీఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి జనవరి 26 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ కమాండెంట్ బీరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహా నుభావుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు కుల మత వర్గ బేధాలు లేకుండా లౌకికవాదం అనే నినాదంతో రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ మహా నీయుల కృషి పట్టుదల వలనే మనం ఇంత స్వేచ్ఛగా బ్రతకడానికి నిదర్శనమని, ఆ మహానుధులకు దేశభక్తితో మనసారా గుర్తు చేసు కోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పలసూరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులుగా ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ జేఈకు ప్రశంస పత్రాలు



గూడెంకొత్తవీధి జనవరి 26 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో ఉత్తమ అధికారులుగా ఎంపీ డీవో ఉమామహేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ భగ వంతరావు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి వివిధ శాఖలకు చెందిన అధికారులు అభినందనలు తెలియజేశారు. మండలంలో అనేక కార్య క్రమాలు చేపట్టి ప్రజలకు ప్రయోజనాలు కల్పించడంలో అభివృద్ధికి సహకరించినందుకు గాను ఉత్తమ ప్రశంస పత్రాలతో అభినందించడం మండలానికి గర్వకారణమని అన్నారు. మండలం లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తులో మరెన్నో అవార్డులో పొందాలని కోరారు.

## ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### లౌకికవాదమైన దేశంలో పుట్టడం గర్వకారణం : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి జనవరి 24 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షులు వహించి సీనియర్ అసిస్టెంట్ స్వామి చేతుల మీదుగా జెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ పాల్గొని గణతంత్ర వేడుకల నిర్వచనాన్ని అందరికి తెలియజేశారు. అనంతరం ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ లౌకికవాదమైన భారతదేశంలో పుట్ట డం గర్వకారణంగా ఉందని అందరూ సమానమైన నినాదంతో రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి రుణపడి ఉంటా మని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అందరూ మన స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులందరిని స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ కమాండెంట్ బీరేంద్ర కుమార్ మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీవో చల్లంగి రాంప్రసాద్, ఎస్ఐ అప్పలసూరి, ఇంజనీరింగ్ అధికారులు, వైస్ సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైసిపి యూత్ నాయకులు అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం జరుపుకున్న పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసులు



మధురవాడ, జనవరి 26 ప్రభాతవార్త

పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమాన్ని ట్రాఫిక్ సిఐ టి.సాయి ఆధ్వర్యంలో జోన్ వన్ ఏసీపీ కుమార స్వామి చేతుల మీదగా జెండా ఎగుర వేశారు. ఆయన మాట్లాడుతూ భారత దేశానికి పూర్తిగా స్వతంత్రం వచ్చి నేటికి 74 సంవత్స రాలు గడిచాయని ఆ నాటి స్వతంత్ర సమర యోధులు బ్రిటీష్ వారి నుంచి మన దేశాన్ని కాపాడారని వారి మేలు మరువ లేనిది అని అన్నారు. అలాగే ప్రతి పోలీస్ ఒక యోధుడై దేశానికి సేవ చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిఐ టి.సాయి, ఎస్ఐ మురళి కృష్ణ, బృందం పాల్గొన్నారు.

## జర్నలిస్టుల్లో జాతి రత్నం రాజ్‌కుమార్



మధురవాడ, జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా పోలీసు కమిషనర్ వారు స్థానిక పోలీసు బారెక్స్‌లో జిల్లా వ్యాప్తంగా పలు రకాల ప్రభుత్వ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వారిలో నుంచి ఉత్తమ ఉద్యోగులను కొద్ది మందిని ఎంపిక చేసి వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అం దులో భాగంగా జర్నలిస్టలను కూడా చేర్చటం జర్నలిస్టులు అందరికీ గర్వకారణం అని చెప్పు కోవచ్చు. అయితే అందులో జిల్లా మొత్తం మీద వేల సంఖ్యలో జర్నలిస్టులు ఉన్నప్పటికీ ఇద్దరు ప్రింట్ మీడియా నుండి ఒకరు ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఒకరు ఉత్తమ జర్నలిస్ట్‌గా గుర్తింపు పొందడం ముఖ్యంగా మధురవాడ ఉత్తమ జర్నలిస్ట్‌గా గుర్తింపు పొందడం చాలా గర్వకారణం

## భీమిలి వైసిపి పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భీమిలి పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టిటిడి చైర్మన్ మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎన్.సి.సి. విద్యార్థులు జాతీయ గీతాలాపన చేయగా భారత మాతాకి జైజై హింద్ నినాదాలతో హొరెత్తించారు. జాతీయ జెండాను ఆవిష్కరించాలని ఆహ్వానించగా తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన వైవి సుబ్బారెడ్డికి అవంతి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 1000 అడుగుల జాతీయ జెండాను ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా నాయకులు విద్యార్థులు మాజీ ఆర్మీ సైనికులు జెండాను చేతబూని పార్టీ కార్యాలయం నుంచి భీమిలి పరిసర ప్రాంతాల్లో భారత మాతాకి జై అంటూ ర్యాలీగా తిరిగి తమ దేశభక్తిని చాటారు. గణతంత్ర దినోత్సవంని ఉద్దేశించి అవంతి దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లా డుతూ ఎందరో దేశ భక్తులు వీర యోధులు వీరులు తెల్ల దొరల తో పోరాడి తమ ప్రాణాలు అర్పించిన గొప్ప వరం గురువారం మనం జరుపుకునే ఈ స్వాతంత్ర్యం అని గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ వేళ జరుగుతుండటం ఈ వేడుకలు చాలా ప్రత్యేకమైనవని గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అంటే స్వాతంత్ర్య రోజునో గణతంత్ర దినోత్సవ రోజునో జెండా ఆవిష్కరణ చేయడం మాత్రమే కాదు దేశభక్తి అనేది మనసులో ఉండాలని అంత మాత్రమే కాదు దేశ దశ దిశ నిర్దేశిత కి మూలమైన భారత రాజ్యాం గంని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటు పడటం అని యువత అన్ని రంగాల్లో ముందుండి దేశ ప్రగతిని దోహదపడాలని గురువారం 1000 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీగా తిరగడం చాలా సంతోషం కలిగించిందని మాట్లాడారు. భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు వివిధ సంఘాల నాయకులు విద్యావేత్తలు మాజీ ఆర్మీ సైనికులు విద్యార్థులు కార్యక్రమం పాల్గొన్నారు.

## భీమిలిలో బాలికలు వసతి గృహాలను పరిశీలించిన బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు

భీమునిపట్నం, జనవరి 26 ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పా రావు గురువారం విశాఖపట్నం జిల్లా భీమిలి లో గల గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం, వెనుక బడిన తరగతుల బాలికల వసతి గృహాలను సందర్శించి పరిశీలించిన చేసి సంబంధిత సంక్షేమ శాఖ అధికారులుకు, ప్రిన్సిపల్‌కు, జిల్లా అధికారులకు వసతి గృహాలలో మౌళిక సదుపా యాలు, వసతి సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు మొదలగు లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి బాలికలతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరించమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలికలుకు విద్య, మెరుగైన వైద్యం, ఆరో గ్యం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వసతి గృహాల్లో ఉంటున్న బాలికలుకు అన్ని మౌళిక సదుపాయాలు, నాణ్యమైన సమతుల్య పౌష్టిక విలువలతో కలిగిన ఆహారంను అందించడం జరుగుతుందనీ తెలిపారు. వసతి గృహంలోకి కుటుంబ సభ్యులు మినహా ఇతరులను అనుమతించరాదని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తరుచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహం సిబ్బంది విధులు నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో జరగబోయే పరీక్షలుకు బాగా ప్రిపేర్ కావాలని, పరీక్ష సమయంలో ఆరోగ్యం విషయాల్లో జాగ్రత్తగలు పాటించి ప్రణాళికా బద్ధంగా చదువు కొనాలని కోరారు. బాలికలు హక్కులు కు భంగం కలగకుండా చూడాలని సూచించారు.

## రవాణా కార్యాలయంలో కార్డుల కొరత

**మాధవధార, జనవరి 26 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖలో ఆర్సీ, లైసెన్సు కార్డుల కొరత కారణంగా కార్డుల పంపిణీ నిలిచిపోయిందని, డీటీఓ జీసీ రాజారత్నం తెలిపారు. ప్రతీ ఒక్కరూ రవాణాశాఖ వైబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్//ఏపీఆర్‌టిఎసిటిజన్.ఈప్రగతి.ఓఆర్జీలో ఫారం 6 లేదా 23ని డౌన్ లోడు చేసుకుని ధృవపత్రాన్ని తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఆర్సీ కార్డులను 31 మార్చి 2022 వరకు, లైసెన్సు కార్డులను 30 నవంబర్ 2021 వరకు ప్రింట్ చేసి స్పీడు పోస్టులో పంపిం చావన్నారు. కార్డులు స్టాకు రాగానే మిగతా కార్డులను ప్రింటింగ్ చేసి పంపించనున్నట్లుగా తెలిపారు. ఇప్పటి వరకు పత్రాన్ని డౌన్‌లోడు చేసుకుని వాడుకోవాలని సూచించారు. రవాణా, పోలీస్ అధికారులు ఎవరైనా ఆర్సీ, లైసెన్సులు అడిగితే ధృవపత్రాన్ని చూపితే సరిపోతుందని తెలిపారు.

## చింతపాటి సత్యదేవ్‌కు బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేన్ అవార్డు



**మాధవధార, జనవరి 26 ప్రభాతవార్త**

ప్రజా సత్సంబంధాల నేపథ్యంలో గత నలభై ఐదు సం.లుగా వివిధ రంగాల ద్వారా నిస్వార్ధంగా సామాజిక సేవలందిస్తున్న చింతలపాటి సత్యదేవ్‌కు బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేన్ అవార్డును సమర్పించనున్నట్లు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ చైర్మన్ పిఎల్‌కె మూర్తి తెలిపారు.

## ఘనంగా రిపబ్లిక్ డే



**పీఎం పాలెం, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వరరావు జెండా వందనం చేశారు. కార్యాలయం ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యారెక్స్ గ్రౌండ్ నందు వైద్య ఆరోగ్య శాఖ శకటం ప్రదర్శన, స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మొత్తంగా 10 మంది అధికారులు, సిబ్బందికి ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. డా.పూర్ణేంద్ర, జిల్లా టీబీ, లెప్రసీ అధికారి, బి.నాగేశ్వరరావు, జిల్లా విస్తరణ, మీడియా అధికారి, డా.ఎస్.ఎఫ్ రవీంద్ర, పీహెచ్‌ల్ దేవడ వైద్యా ధికారి, బి.రమేష్‌కుమార్, ఏఓ, ఎన్‌హెచ్‌ఎం విశాఖపట్నం, డా.సందేష్, సిబ్బంది నారాయణరావు, ఎంపిహెచ్ ఈఓ, ఎం.రత్నకుమారి, ఏఎన్‌ఎం, జి.ప్రసర్ల వర్ధిని స్టాఫ్ నర్స్, నజ్మా, ఆశా, సాయికుమార్, ఉన్నారు.

## నేడు టిపిటీ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, జనవరి 26 ప్రభాతవార్త**

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 27న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఏఎస్ఆర్ నగర్ ఫీడర్ 11కెవి వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్, 11కేవీ టిపిటీ కాలనీ ఫీడర్, 11కేవీ శాంతిపురం ఫీడర్, 11కేవీ పి అండ్ టి కాలనీ ఫీడర్స్‌లో విద్యుత్ మర మ్మతులు, చెట్టుకొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం, ఉదయం 09-30 గం.ల నుండి మధ్యా హ్నం 04-30గం. వరకు షిరిడీ సాయి టెంపుల్ ఏరియా, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏరియా, అల్లూరి సీతారామ రాజు స్టాట్యూ ఏరియా, ఏఎస్ఆర్ నగర్, వుడా చిల్డ్రన్ పార్క్, రాకెట్ పార్క్ ఏరియా, క్షత్రియ కళ్యాణ మండపం ఏరియా, ఎన్‌ఈ లేఔట్ ఏరియా, టిపిటీ కాలనీ ఏరియా, పి అండ్ టి కాలనీ ఏరియా, సీతమ్మధార ఏరియా, శాంతిపురం ఏరియా, నక్కవానిపాలెం ఏరియాలలో విద్యుత్ అంతరాయానికి ఉంటుందని జోన్ -1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**నర్సీపట్నం జనవరి 26 ప్రభాతవార్త**

శరభవరం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆర్ధిక సహాయంతో వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్ల బృందంతో అన్ని రకాల వ్యాధులకు ఉచిత మెగా వైద్య శిబిరంలో పేదలకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ వాణిజ్య వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, ముత్యాల సతీష్ సంజుబాబుకి సర్పంచ్ చంద్ర ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా, చోడవరం నియోజకవర్గం, రోలుగుంట మండలంలో గల పలు గ్రామాలు శరభవరం, కొంతలం, పాపంపేట, వడ్డీప, రత్నంపేట, ఆర్ల, బి.బి. పట్నం, ఎం.కె.పట్నం, రాజన్నపేట, సింగ రాజుపేట, పెద్దపేట, జోగంపేట, బుచ్చంపేట, గదబూరు, నాయుడుపాలెం పరిసర ప్రాంతాలలో గల సుమారుగా 20 గ్రామస్తుల ప్రజానీకానికి వైద్యసేవలు అందించారు. రోలుగుంట మండలం కొంతలం జెడ్పీహెచ్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సాయం కోసం కొంతలం ఉపాధ్యాయులు విన్నతిపత్రం అందించారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులకు మంచి బుద్ధి ప్రసాదించాలి

**డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం**

**అందజేస్తున్న ప్రజా సంఘ నాయకులు -39వ రోజు రిలే నిరాహార దీక్ష**



**పాడేరు, జనవరి26,ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులకు మంచి బుద్ధి ప్రసాదించాలని, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, పూలదండలతో నివాళులు అర్పించి అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అందరూ సమానంగా బ్రతికే స్వేచ్ఛ, సమానత్వంగా ఉన్నప్పటికీ, గిరిజన ప్రాంతంలో వరుసగా విద్యార్థుల మరణాలు జరుగుతున్న కూడా కనీసం మరణాలు నివారించడానికి, ఆశ్రమంలో హెల్త్ అసిస్టెంట్లు నియమించకపోవడం ఆశ్రమాల్లో మెరుగైన వైద్యం అందకపోవడంతో విద్యార్థులు రోజురోజు మృత్యువాత పడుతున్నారని, విద్యార్థుల మరణాల పట్ల అధికారులు కనీసం స్పందించే పరిస్థితి లేదని ఇలాంటి అధికారులకు మంచి బుద్ధులు ప్రసాదించాలని రిపబ్లిక్ డే సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినూత్న పద్ధతిలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు, కంబిడి లతకుమరి, స్వరూప సంఘ నాయకులు, వి.నారాయణ, అరుణ, లలిత, కృష్ణవేణి, పుష్ప చంద్రకళ, కళావతి, పి లక్ష్మయ్య, కుమారి, కే రాము, భవాని, సంఘాల వేదిక నాయకులు, చిన్నరావు, బత్తిరి నరేష్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం



**పాడేరు, జనవరి26,ప్రభాతవార్త**


అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ 11 మండలాల గ్రామపంచాయితీ సచివాలయ ఉద్యోగస్తుల డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ మనీ ప్రైస్ మొత్తం రూ.50,000 ఎస్.వి.ఎం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కుర్రబోయిన సింహాచలం చేతుల మీదగా అందించారు. ఇలాంటి కార్యక్రమా లకి మా కంపెనీ ముందుంటుందని తెలియజేశారు అలాగే క్రీడాలనేది మానసిక ఉల్లాసన్న కలిగి స్తుందని, ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రలకు ఎప్పుడూ మేం ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కుర్రబోయిని విశ్వనాథం, జనరల్ మేనేజర్ కిముడు రమేష్, సిబ్బంది, 11 మండలాల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కలక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు

**మేధావుల ఆశయ సాధనకు కృషి చేయాలి : జేసి శివ శ్రీనివాసు**

**పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త**

ఎందరో స్వాతంత్ర్య సమరా యోధుల త్యాగఫలంగా సాధించుకున్న స్వతంత్ర దేశం మరెందరో మేధావుల కృషి వాళ్ళ గణతంత్ర దేశంగా మారిందని, అటువంటి మేధావుల ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంయుక్త కలక్టర్ జే.శివ శ్రీనివాసు కోరారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలక్టరేట్‌లో జరిగిన గణతంత్ర వేడుకలలో జేసి జాతీయ పతాకావిష్కరణ గావించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించటానికి పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి వి.వి.శర్మ, జిల్లా ఖజానాధికారి ప్రసాద్ బాబు, తహశీల్దార్లు చిన్నికృష్ణ, బివి రామారావు, డిపిఆర్ఓ గోవింద రాజులు, కలెక్టరేట్‌లో ఉన్న కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



నాయుడు తోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ డైరెక్టర్ టి.రవీంద్ర, డా.నస్‌రీన్, కె. బంగారురాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ సుభాషిణి, ఎస్‌కెఎల్ రావు, వినోద్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకుంటున్న జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ (ప్రభాతవార్త, మాధవధార)

## నాయుడుబాబు విగ్రహాన్ని ఆవిష్కరించిన అయ్యన్న



**చోడవరం, జనవరి 26 ప్రభాతవార్త**

చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో నాయుడు బాబు విగ్రహాన్ని మాజీ మంత్రి అయ్యన్న ఆవిష్కరించారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో లక్ష్మివారం ఉదయం నాగిరెడ్డి వెంకటరమణ (నాయుడుబాబు) విగ్రహాన్ని జనసమూహం మధ్యలో ఆవిష్కరించారు. మాజీ మంత్రి పోలిస్ బ్యూరో సభ్యులు అయ్యన్న, మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నాయుడుబాబు చేసిన సేవలను కొనియాడారు. నాయుడు బాబు మండల అధ్యక్షుడు గాను ఆర్ఇసిఎస్ చైర్మన్ గాను శ్రీ మజ్జి గౌరమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపనగాను పని చేసి ప్రజల మన్ననలను పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ టిటిడి బోర్డు చైర్మన్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి నాయుడుబాబు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు, మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు సత్యనారాయణ (పెదబాబు) ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడ్డూరు గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కనిశెట్టి సన్యాసిరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, అడ్డూరు సర్పంచ్ దాసరి అప్పలనాయుడు, ఎంపీటీసీ రమేష్, చోడవరం టౌన్ అధ్య క్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, నాలుగు మండలాల ముఖ్య కార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యలమంచిలి, జనవరి 26 ప్రభాతవార్త**

యలమంచిలి మండలం మేజర్ గ్రామపంచాయితీ అయినా ఏటికొప్పాక హైస్కూల్ నందు గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా జడ్పిటిసి సంధ్యా రాము గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గణపతిరావు హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దేవరపల్లి రమణ జండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల పోరాట ఫలితమే దేశ స్వాతంత్రాన్ని కారణమని అన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ ఇన్‌చార్జ్ ఈసం శ్రీనివాస్, వీసంబంగారం, ఉప సర్పంచ్ సింహాచలం, ఎంపిపి స్కూలు చైర్మన్ ముల్లేటి ప్రసాద్ వార్డ్ మెంబర్లు, కన్వీనర్లు, ప్రధానోపాధ్యాయులు హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడను అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయం



**యలమంచిలి, జనవరి 26 ప్రభాతవార్త**

ఈ నెల 28,29,30 తేదీలలో రాష్ట్ర స్థాయి ఉమెన్ హాకీ పోటీలను యలమంచిలి రాజీవ్ క్రీడా మైదానంలో అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అడ్ హాక్ కమిటీ సభ్యులు గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నరేష్, మహేష్‌లు మాట్లాడుతూ యల మంచిలిలో మరింతగా హాకీ క్రీడని అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. యలమంచిలికి ప్రసిద్ధి చెందిన హాకీ క్రీడను మరింతగా అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తా మన్నారు. పట్టణంలో హాకీ క్రీడాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందిస్తున్న హాకీ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కార్యదర్శి హర్షవర్ధన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల నుంచి మొత్తం 16 టీమ్‌లు పాల్గొననున్నాయన్నారు. అనకా పల్లి జిల్లా టీమ్‌కు ఎంపిక పోటీలను డిసెంబర్ 18న జరిగాయని అందులో ప్రతిభ చూపిన క్రీడా కారులతో నూతన జిల్లా టీమ్‌లను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై.పాలిరెడ్డి, హాకీ అనకాపల్లి జిల్లా అడ్ హాక్ కమిటీ సభ్యులు ఎ.వీరునాయుడు కన్వీనర్, కె.నరేష్, కో-ఆర్డినేటర్ డి.మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సభ్యులుగా జి.వి.రెడ్డి, జి.రాంబాబు, కె.సాయి, యమున, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ పశు వైద్యాధికారిగా భాస్కరరావు



**ముంచంగిపుట్టు, జనవరి 26 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అంకిత భావం, పశువులకు అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి ముంచంగిపుట్టు పశువైద్యాధికారి కె.భాస్కరరావుకు ఉత్తమ పశువైద్యాధికారిగా ఎన్నికయ్యారు. గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా పాడేరులో గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రంను అందుకున్నారు. దీంతో తోటి ఉద్యోగులు, సిబ్బంది, మండల వాసులు, నేతలు అందరూ భాస్కర్‌కు అభినందనలు తెలిపారు.

## పెదలబుడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇకనైనా రాజ్యాంగ విలువలు కాపాడండి : సర్పంచ్ దాసుబాబు**



**అరకులోయ, జనవరి 26 ప్రభాతవార్త**

రిపబ్లిక్ డేని పురస్కరించుకొని పెదలబుడు గ్రామపంచాయితీకు సంబంధించి డంపింగ్ యార్డ్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈవోపీఆర్డి పాలక రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ దాసుబాబు, పాలకమండల సభ్యులు, ఎంపిటిసిలు, ఎంపీపీతో సహా ఆహ్వానితులు అంత గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ చట్టం నుంచి భారత రాజ్యాంగ దేశ పరిపాలనకు మార్చరాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్న విషయాన్ని తెలియజేస్తూ ఆనాటి రాజ్యాంగ పెద్దలు ఏ లక్ష్యంతో అయితే దీనిని రూపొందించారో ఆ ఆశయాల సాధన కొరకు పాలకుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ప్రజల పురోభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. రాజ్యాంగంలో ఉన్న నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వాల ఉల్లంఘించి పంచాయతీలకు రావాల్సిన నిధులను కూడా దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని చెప్పారు. ఇకనైనా పాలకులు బుద్ధి తెచ్చుకొని గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ వేదికలైన పల్లెల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులను గ్రామాలకు ఇవ్వాలని కోరారు. వివక్షపూరిత పాలన కాకుండా రాష్ట్ర నలుమూలల అభివృద్ధి చెందాలనే దృక్పథంతో పాలకుల వ్యవహరించాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రంజిపల్లి ఉషారాణి, ఎంపిటిసి-2 దురియా ఆనంద్, ఎంపిటిసి-3 శత్రుఘ్న, బల్లగూడ ఎంపీటీసీ రామ్మూర్తి, మాదల ఎంపిటిసి రామచందర్, వార్డ్ మెంబర్లు శైలజ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా ఈశ్వరమ్మకు ప్రశంసాపత్రం



**గూడెంకొత్తవీధి జనవరి 26 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో సీలేరు-2 అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరమ్మ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాడేరులో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా మండలంలో ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది సిడిపిఓ లక్ష్మీదేవి సూపర్‌వైజర్లు అభినందించారు. మంచి పనితనంతో విధులు నిర్వహిస్తే ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందడానికి అవకాశం ఉంటుందని సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు.

## ఘనంగా జెండా ఆవిష్కరణ



**ఆనందపురం జనవరి 26 ప్రభాతవార్త**

ప్రభాకర్ ఆనందపురం మండలం వేముల వలస గ్రామ సచివాలయం రిపబ్లిక్ డే సందర్భంగా పంచాయితీ సెక్రెటరీ జెండా ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ కొండమ్మ, ఉప సర్పంచ్ నవీన్ జ్ఞానేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేశారు. ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన అనంతరం 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా 1950వ దశకం లోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణ ప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు. భారత రాజ్యాం గానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ, అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశ యాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఎలక్ట్రికల్ సిబ్బంది పంచాయితీ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## ముత్తంశెట్టికి ఘన సత్కారం



**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో బీసీ, కార్పొరేషన్ల పదవీకాలం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మరో 2సం.లు పొడిగించుట పట్ల రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామలక్ష్మణ రావు ఆధ్వర్యంలో పలువురు కార్పొరేషన్ల డైరెక్టరులు భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలను వేసి దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. యాత కార్పొరేషన్ డైరెక్టర్, బాడితబోయిన రాములప్పడు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్, కంటిమహంతి చంద్రమౌళి, దాసరి కార్పొ రేషన్ డైరెక్టర్ కాళ్ళ గౌరీ, పద్మశాలి కులపెద్దలు మాదా బత్తుల గురునాథ్, మాదాబత్తుల శ్రీ రాములు, జోగ అప్పా రావు, తమ్మిన శంకర్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా గణతంత్ర దినోత్సవం పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే అత్యంత ఘనంగా నిర్వహించి జెండా ఎగరవేసి మిఠాయిలు పంచిపెట్టి దేశభక్తిని గీతాలు ఆలపించి త్రివర్ణ పతాకానికి వందనం చేసిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు. వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మూడో డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయ వెంకటరమణ, విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ పిట్ట సురేష్, సోడిపిల్లి నారాయణరావు, రెండో వార్డ్ అధ్యక్షులు బడిగింటి నీలకంఠం, ఆరో వార్డు జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, బుద్ధల వెంకటేశ్వర రావు, భీమిలి నియోజకవర్గం యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ మూడవ వార్డ్ జనరల్ సెక్రెటరీ నరేంద్ర మూడో వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, పెంటపల్లి యోగేశ్వరరావు కొక్కిరి అప్పన్న కాశిరపు నాగరాజు నూకరాజు సన్యాసిరావు పైడ్రాజు దుర్గారావు శ్రీనివాసరావు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంగళ వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం

**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం ఎగువపేట సచివాలయం (10890009) గురువారం అవంతి శ్రీనివాసరావు ప్రజలతో మహాత్మా గాంధీ, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న గ్రామ స్వరాజ్యం జగనన్న చేసి చూపుతున్న కారణం చేత గురువారం గడప గడపకు తిరిగి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయడమే అని ప్రజలకు సేవలు అందించడమే జగన్‌మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యంతో కూడిన సుపరిపాలన అని సేవలు అందించడానికి కావల్సింది పెద్ద అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని నా నియోజకవర్గంకి సేవలు అందించడంలో నేను ఎప్పుడూ ముందుంటానని మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు 151 ఇళ్ళు గడప గడప కు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని-వైసిపి ప్రభుత్వంలో గత మూడేళ్ళలో దీర్ఘకాలిక సమస్యలు చాలా మేరకు పరిష్కారం చేయడం జరిగిందని మహిళలు ముక్త కంఠంతో చెప్పడం జరిగింది. ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అవంతి అడుగగా మంగళవీధి - ఎన్టిఆర్ కాలనీలో అవంతి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు గొల్లి వీధిలో త్రాగునీరు కొరత ఉంది వాటర్ ట్యాంక్ లేదా చేతి బోరు నిర్మాణం చేపట్టాలని, రెగ్యులర్‌గా డ్రెయినేజీ పూడిక తీయించాలని, సమస్యలని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవియంసి వార్డు కార్పొరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు సచివాలయం కన్వీనర్‌లు ఆయా పదవుల్లో ఉన్న వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యపై నివేదిక సమర్పించండి: బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**భీమునిపట్నం, జనవరి 29, ప్రభాతవార్త**

జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న అన్ను యాదవ్(17ఏళ్లు) కళాశాలలో బుధవారం ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై 48 గంటల్లోగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు నివేదిక సమర్పించాలని కమిషన్ సభ్యులు గొండు సీతారాం పోలీసులకు గురువారం ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాల్లో మరణించిన విద్యార్థిని అనారోగ్యంతో బాధపడుతున్నారా, కళాశాలలో ఉపాధ్యాయులు ఏదైనా ఒత్తిడిని కల్గించారా, క్రమ శిక్షణ పేరుతో గానీ, మార్కుల సాధన పేరుతో గానీ దండన వంటి చర్యలు ఏవైనా ఇటీవల కాలంలో చేపట్టారా, ఏదైనా వ్యక్తిగత విషయాలతో ఆత్మ హత్యకు పాల్పడ్డదా అనే కోణంలో దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని కోరారు. నివేదిక ఆధారంగా చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్టు తెలిపారు.

## పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



**ఆనందపురం, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం ఉదయం స్థానిక ఆనందపురం మండల కేంద్రంలో గల సంఘం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం మఖ్య అతిథి ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సంఘం సలహాదారు మమ్ముల తిరుపతిరావు చేతుల మీదుగా పేదలకు చీరలు, దుప్పట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జోనల్ నాయకుడు పి.కనకారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడగల నారాయణరావు, ఉపాధ్యక్షుడు పడాల రామకోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు పి.సుధాకరరెడ్డి, కోశాధికారి రఘు, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వాసుపల్లి ఎల్లాజీరావు



**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవ కమిటీ-2023 అధ్యక్షుడిగా వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగా) ఎన్నికయ్యారు. ఆలయ ప్రాంగణంలో 2023 ఎన్నిక అమావాసం జరిగింది. 2022 ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మైల్లపల్లి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాత కమిటీ ఉత్సవ జమా ఖర్చులు, బ్యాలెన్స్ షీట్ చూపించి, రు.36,000 మిగులు చూపించారు. ఎన్నికల్లో 2023 ఉత్సవ కమిటీ అధ్యక్షు నిగా వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగా), కార్యదర్శిగా రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కోశాధికారిగా కాసారపు పెద్ద ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నమ్మి శేషు, కోఆర్డినేటర్‌గా ముమ్మిడిశెట్టి సునీల్ ఎన్నికయ్యారు.

## దక్షిణ కాశీగా భీమిలి అభివృద్ధి

**ఆనందవనంలో ప్రజల్లో దేశభక్తి-దైవభక్తి కార్యక్రమం అవసరం**

**-కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి**



**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

ప్రజల్లో దేశభక్తి దైవభక్తి పెంపొందించే కార్యక్రమాలు ఆధ్యాత్మిక సంస్థలు చేపట్టాలని కంచి కామకోటి 70వ పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి పిలుపునిచ్చారు. గురువారం వసంత పంచమి పుష్కరించుకొని బ్యాంకు కాలనీ ఆనంద ఆశ్రమంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం ప్రాంగణంలో స్వర్గీయ సద్గురు శివానంద మూర్తి అభీష్టంగా మహా కుంభాభిషేకం శంకర విజ యేంద్ర సరస్వతి నిర్వహించారు. మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వి సుబ్రహ్మణ్యం, టీటీడీ చైర్మన్ వి.సుబ్బారెడ్డి, కలెక్టర్ జేవిఎస్ కె ప్రసాద్, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, సత్యసాయి శ్రీనివాస్ మహా కుంభాక్షంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై విజయేంద్ర సరస్వతి అనుగ్రహ భాషణ చేశారు. భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలలో దేశభక్తి పెంపొందించే భారతదేశ అగ్రస్థానంలో నిలుస్తుందని చెప్పారు. పౌరుల్లో దేశం పట్ల కార్యక్రమాల అవసరం అన్నారు. పేదరికం నిర్మిం చాలి నిర్మించే పథకాల అవసరమని, ప్రజల్లో ఆర్థిక ప్రగతి కల్పించాలన్నారు. ఏ రంగంలో పని చేసిన గురు భక్తితో పని చేయాలన్నారు. ఆనంద వనంలో ప్రతి ఒక్కరు గురుభక్తితో పనిచేసిన వాతావరణం కనిపిస్తుందని అన్నారు. భీమిలిలో మహాలక్ష్మి ఆలయం నిర్మించడం ఒక గొప్ప విష యమని భీమిలి మహాక్షేత్రంగా ఆనందం రూపుదిద్దుకుంటుందని విజయేంద్ర సరస్వతి చెప్పా రు. ఆనందం పర్యావరణం అద్భుతంగా ఉందని భారత దేశ పటంలో కాశీకి సమాంతరంగా ఆనందం క్షేత్రం ఉందన్నారు. దేశ నిర్మాణం కోసం మనుషులను తీర్చిదిద్దే అవసరం గుర్తించాల న్నారు. రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహం, మాజీ కార్యదర్శి, ఐవి సుబ్రహ్మణం కందుకూరి రాజేశ్వరి, కందుకూరి రాజశేఖర్, విశ్వనాథ గోపాలశాస్త్రి, ఎన్.రాధా కుమారి, డాక్టర్ రవిరాజు, డాక్టర్ ప్రభాకర్, గోపాల్ రెడ్డి, సినీ నటుడు అశోక్ కుమార్, మాజీ అధికారి సత్యసాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. పంతులు రమకు సంగీత కళాసాగర బిరుదును విజయేంద్ర సరస్వతి బహూకరించారు. ఎమ్.ఎస్.ఎన్.మూర్తిని వైలెన్ ఆర్టిస్టుగా కంచిపీఠానికి నియమాకం పత్రం స్వామి అందించారు. సద్గురు శివా నందమూరి గీతా గోవిందం ప్రవచనాలు పుస్తకం స్వామి ఆవిష్కరించారు. ఆనంద ఆశ్రమంలో జయేంద్ర సరస్వతి శంకుస్థాపన చేసిన మహాలక్ష్మి ఆలయంలో 12సం.ల తర్వాత విజయేంద్ర సరస్వతి మహా కుంభాభిషేకం నిర్వహించారు. కర్ణాటక చెందిన శ్రీకృష్ణదేవరాయలను విజయేంద్ర సరస్వతి సత్కరించారు. చల్లా విశ్వనాథ్ శాస్త్రి, గంట్యాన వెంకటరమణ శివానంద స్వామి సంకల్పం పూర్తి జరిగిందని చెప్పారు. లక్ష్మీ ప్రియ బృందం స్తుతిస్తూ ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ ఆకర్షించాయి.



# గణతంత్ర వేడుకల్లో ప్రతిభా పురస్కారం అందుకున్న కె.శిరీష

విశాఖపట్నం , జనవరి 26, ప్రభాతవార్త

గడిచిన ఏడాది చివర్లో బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు అద్వితీయంగా నిర్వహించి భక్తులకు విశేషమైన సౌకర్యాలు కల్పించినందుకు గాను 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గురువారం పోలీస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున చేతుల మీదుగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, దేవదాయ ధర్మదాయశాఖ, విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు ఉన్నారు.

# విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్

## -ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాలకవర్గం -నిరాడంబరంగా బాధ్యతల స్వీకారం



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. విశాఖ డెయిరీ పాలకవర్గం ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఉదయం జరిగిన విశాఖ డెయిరీ పాలకవర్గ సమావేశంలో సీనియర్ బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ విశాఖ డెయిరీ తదుపరి చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్ పేరును ప్రతిపాదించగా మరో సీనియర్ డైరెక్టర్ కోళ్ల కాటమయ్య ఇతర పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. నూతనంగా నిమితులైనటువంటి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ తొలుత దివంగత చైర్మన్ ఆడారి తులసీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విశాఖ డెయిరీ నూతన చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ దివంగత చైర్మన్, తన తండ్రి ఆడారి తులసీరావు విశాఖ డెయిరీ చైర్మన్‌గా గత 36 సంవత్సరాలుగా చేసిన సేవలు కొనియాడారు. 13 జిల్లాలో గల 2 లక్షల పాడి రైతులకు వారి కుంటుంబాల అభివృద్ధికి చేసిన కృషి స్మరించుకున్నారు. ఆయన చేసిన కృషిని స్మరిస్తూ మిగతా 11లో









నగరంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా గురువారం పోలీస్ బ్యారెక్స్‌లోని పరేడ్ నిర్వహించారు. దీనిలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, జివిఎంసి కమిషనర్ రాజాబాబు అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

# నరెడ్కో చొరవతో జీవో నెంబర్ 145 రద్దు

## ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చొరవతో అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీస్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసేటువంటి ప్రైవేటు డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వవలసినదిగా గతంలో వచ్చినటువంటి జోవో 145ని ప్రభుత్వం కొత్త జీవో నెంబర్ 13 ద్వారా రద్దు చేయడం ఎంతో హార్షణీయం ఈ జీవో అమలులో ఉన్న సమయంలో ఐదు శాతం ఉచితంగా ప్రభుత్వానికి ఇవ్వవలసినటువంటి నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్‌లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథార్టీలో గడిచిన 2022 సంవత్సరాలలో కేవలం 9 లేఅవుట్లు అనుమతులకు పరిమితమైనటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ ఆఫీస్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్నటువంటి ఆదాయాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ అన్ని విషయాలపై నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన రిపోర్ట తయారుచేయడం జరిగింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నరెడ్కో రాష్ర కార్యవర్గం సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పురపాలక శాఖా మంత్రి ఆదిమూలం సురేష్, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.లక్ష్మీ, డిటిసిపి ముఖ్యలు విద్యుల్లతకి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆ విన్నపాన్ని సహృదయంతో మన్నించి సదరు జీవోను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# మంగళవీధిలో గడప గడపకు మన ప్రభుత్వం

## పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే అవంతి




6లో

# విశాఖలో దావోస్‌ను మించిన సదస్సు

## - దావోస్‌కి మాకు ఆహ్వానం వుంది-విశాఖలో జరగనున్న సమ్మిట్ పై అధికారుల కసరత్తు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖలో దావోస్‌ని మించిన సమ్మిట్ జరగనున్నదని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దావోస్‌కి మాకు ఆహ్వానం లేక పోవడం కాదు మార్చి నెలలో 3, 4 తేదీల్లో విశాఖలో జరగనున్న దావోస్ మించిన సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సదుద్ధేశంతో మేము ఎవరు దావోస్ వెల్లలేదని మాకు ఆహ్వానం లేకకాదని క్లారిటీ ఇచ్చారు. సమ్మిట్ సంబందించిన అధికారులు రోడ్డు షోలును నిర్వహిస్తు, దేశాలలో తిరుగుతున్నారు. గత నెలలోనే దావోస్‌కి ఆహ్వానం స్వయంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చేరిందన్నారు. దానికి ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, జనసేన మిగతా11లో



# గాజువాకలో 45వ లలిత జ్యూయలరీ మార్ట్ ప్రారంభం

## - స్వర్ణాభరణాల సేల్స్‌లో దిగ్గజం లలిత జ్యూయలరీ - టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి అమర్నాధ్





విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

పారిశ్రామికవాడ గాజువాకలో స్వర్ణాభరణాల విక్రయ దిగ్గజ సంస్థ లలితా జ్యూయలరీ మార్ట్ తన 45వ షోరూం ప్రారంభించి రాష్ట్ర ఐటి శాఖామంత్రి గుడివాడ అమర్నాధ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గాజువాక మెయిన్‌రోడ్డులో విశాల బహుళంతస్థుల ప్రాంగణంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాధ్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో లలితా జ్యూ యలరీ అధిపతి కిరణ్‌కుమార్ పాల్గొని, తొలుత అతిధులకు కిరణ్‌కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మంత్రి అమర్నాధ్ తొలి అంత స్థును, మేయర్ హరివెంకటకుమారి రెండో అంత స్థును ప్రారంభించారు. అనేక డిజైన్లతో రాశులు పోసిన స్వర్ణ, రజిత ఆభరణాలు కౌంటర్లను మంత్రి అమర్నాధ్, మేయర్ కలిసి ప్రారంభించారు. పారిశ్రామికవాడ గాజువాకలో స్వర్ణాభరణాల విక్రయ దిగ్గజ సంస్థ లలితా జ్యూయలరీ మార్ట ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ హైందవ సాంప్రదాయంలో ప్రతి శుభకార్యానికి స్వర్ణం, బంగారు, అభరణాలు అవసరమన్నారు. అన్ని వర్గాల అశాలకనుగుణంగా స్వర్ణాభరణాలు విక్రయిస్తున్నందున రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా లలితా జ్యూయలరీ నిలుస్తుందన్నారు. అనేక సంస్థలు సెలబ్రీటీలను బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకుంటున్న తరుణంలో కిరణ్‌కుమార్ తనదైన శైలిలో తన సంస్థకు తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రాచారాన్ని కొత్త పుంతలు తొక్కించారన్నారు. కిరణ్ వాడిన డబ్బులు ఊరికే రావు అన్న నినాదం అన్ని వర్గాలకు చేరువైందన్నారు. నిజమే మరి డబు ్బలు ఊరికే రావు అన్నది నగ్న సత్యంగా అందరికీ చేరువైందన్నారు. ఈ నినాదాన్ని కిరణ్‌కుమార్ తన దైన శైలిలో విలేకరుల సమావేశంలో చెప్పారు. బంగారం, వెండి ధరలను తెలిపే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేశారు. తొలిరోజు కొనుగోలు దారులు అధిక సంఖ్యలో కొనుగోళ్లు జరిపారు. అనంతరం లలితా జ్యూయలరీ సంస్థ అధిపతి మిగతా11లో



# 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు జనసేనలో చేరిక

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, దక్షిణ నియోజకవర్గం 32వ వార్డు వైసీపీ కార్పొరేటర కందుల నాగరాజు గురువారం జనసేన పార్టీలో చేరినట్టు తెలిపారు.



# తృటిలో తప్పిన ప్రమాదం

11లో

## నక్కపల్లి ఎస్సీకాలనీలో ప్రభుత్వ బాలుర హాస్టల్ వద్ద వడ్లమూరి కృష్ణస్వరూప్ జెండా ఆవిష్కరణ

నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో గురువారం నక్కపల్లి ఎస్సీకోలనీలో ప్రభుత్వ బాలు రహాస్టల్ వద్దగల ముందుగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానకు పార్టీ జాతీయఅధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయజెండా ఆవిష్కరించి జెండాకు సెల్యూట్ చేసారు. ఈ సంధర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ రాజ్యాంగఫలాలునేటికీ దళి తులకు దక్కడంలేదన్నారు. రాజ్యాంగానికి విరుద్దంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుపాలన చేస్తున్నట్లు ఆరోపించారు. ఎస్టీఎస్టీ, బిసి ఉపప్రణాళికానిదులు రూ 2లక్షల కోట్లు దారి మళ్ళించారన్నారు. గ్యాస్, పెట్రోల్, విద్యుత్‌చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలనుఎంచి సామాన్య మధ్యతరగతి ప్రజానీకం నడ్డివిరిచారన్నారు. దళితుల రాజ్యాంగ పథకాలనరద్దుచేసి దళితజాతులకు అన్యాయం చేశారని తెలిపారు. దళితులపై ఆదిపత్యకులాలదాడులుచేస్తున్నా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగాఆర్‌ఎస్‌ఎస్ మోడీసర్కార్ హటావో దేశ్ సంవిధాన్ బచావో అంటూ పార్టీ కార్యకర్తలు విగ్రహావద్ద పెద్దఎత్తున ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిబిపి జిల్లాశాఅధ్యక్షులు దువ్వాడ చంటిబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, ఎట పార్టీ పట్టణ అధ్యక్షులు జెక్కల సూరిబాబు, దళిత బహుజన విద్యార్థి సమైఖజిల్లాకన్వీనర్ పెదపాటి నూకరాజు, దళిత బహుజన సైనికదళ్ బోడపాటి సురేష్,పార్టీ ఎస్‌రాయవరం మండల అధ్యక్షులు ఏనుగుపల్లి భాస్కర్, నక్కపలిస్థానిక దళితనాయకులు ప్రేమ్‌కుమార్‌రాజు, బద్దాప్రకాష్, పార్టీ నాయకులుబోడపాటి లక్ష్మీమారుతి సింహాచలం, అనేకమంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్రకార్యదర్శి శివదత్

నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త



రాజ్యాంగం అమలులోనికి వచ్చి 74 సంవత్సరాలు అయిన నేపథ్యంలో నేటికీ రాజ్యాంగ ఫలాలకనోచుకోని ప్రజలకు అందేలా శాసన న్యాయరక్షణ వ్యవస్థలు పారదర్శకంగా కృషిచేయాలకోరుతున్నట్లు జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ తెలియజేశారు. గురువార74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళగిరిలో పార్టీ కార్యాలయం వదజనసేన రాష్ట్ర పార్టీఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను కలిసి రిపబ్లిక్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ కార్యాలయం వద్ద పవన్‌కళ్యాణ్ జెండా ఆవ్కిరించిన అక్కడ కార్యక్రమంలో బోడపాటి శివదత్‌పాల్గొన్నారు.

## గుంటపల్లి సచివాలయం వద్ద గణతంత్ర వేడుకలు

పాయకరావుపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామసచివాలయం వద్ద గురువారం 74వ గణతంత్ర దినోత్స వేడుకలను పురస్కరించుకుని త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. మహాత్ముల త్యాగాలను ఈ సంధర్భం గాస్మ రించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గెడ్డంఅచ్యుతాంబ, గెడ్డం కన్నబాబు, పల్లిదుర్గారావు,పల్యాలలచ్చబాబు, సచివాలయ సిబ్బంది, మహిళాపోలీస్ పాల్గొన్నారు.

## సర్వేయర్ పొడగట్లకు ఉత్తమ సేవాపురస్కారం

పాయకరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం సర్వేయర్‌గా విదులు నిర్వహిస్తున్న పొడగట్లసత్తిబాబుకు ఉత్తమసేవాపురస్కారం లభించింది. గణతంత్రదినోత్సవం పురస్కరించుకుని జిల్లాకలెక్టర్ రవిసుభాష్ చేతులమీదుగా గురువారపొడగట్లసత్తిబాబు ఈ పురస్కారం పొందారు. ఉత్తమపురస్కారం అందుకున్న సత్తిబాబును కామేష్, పలువురు ఉద్యోగులు తదితరులు అభినందించారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న ఈవో చంద్రశేఖర్

పాయకరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మేజర్ పంచాయితీ విధినిర్వహణలో పనితీరు కనపరచినందుకుఈవో చంద్రశేఖర్ గణతంత్రదినోత్సవవేడుకలను పురస్కరించుకుని జిల్లాకలెక్టర్ రవిసుభాష్,డీఓపి శిరీషారాణి చేతులమీదుగా ఉత్తమసేవాపురస్కారం అందుకున్నారు. చంద్రశేఖర్‌ను ఈసందర్భంగా అంతా అభినందించారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం

### అందుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ వినయ్‌కుమార్

పాయకరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన గ్రామసచివాలయం వెల్ఫేర్ అసిస్టెంటు వినయ్‌కుమార్ రిపబ్లిక్ డే పురస్కరించుకుని ఉత్తమసేవా అవార్డు పొందారు. గురువారం రిపబ్లిక్‌డేసందర్భంగా కలెక్టర్ రవిసుభాష్ చేతులమీదుగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఈఅవార్డు నుకున్నారు. పాయకరావుపేట మండలంలో అనేకగ్రామసచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఆయా ఉద్యోగస్తులవారిగా ఉత్తమసేవాప్రశంసాపత్రాలు జిల్లాకలెక్టర్అందజేశారు. ఇందులో భాగంగా మండలం మొత్తంమీద గ్రామసచివాలయాల్లో పనిచేసేవెల్ఫేర్ అసిస్టెంటు మండలంలోని పాల్తేరుగ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఎంకెవినయ్‌కుమార్‌ను ఎంపికచేసారు. విధినిర్వహణలో మంచిప్రతి భకనపరచి దనందుకుగాను వెల్ఫేర్అసిస్టెంటు వినయ్‌కుమార్‌కు ఈ పురస్కారం లభించింది. తనను ఎంపికచేసినందుకు అధికారులకు అవార్డు అందజేసిన జిల్లాకలెక్టర్ రవిసుభాష్‌కు వినయ్‌కుమార్ అభినందనలు తెలియచేసారు. అవార్డు అందుకున్న వినయ్‌కుమార్‌కు పాల్తేరు గ్రామపంచాయితీ ప్రజలుఅభినందనలు తెలియచేసారు.

## సింహాచలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సింహాచలం ప్రభాతవార్త



98వ వార్డులో గణతంత్రదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. సింహాచలం దేవస్థానం కార్య నిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరాజు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇమంది. పైడిరాజు, కో-ఆపరేటివ్ బ్యాంకు కర్రి అప్పలస్వామి అంబేద్కర్ కాలనీలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా మహాత్ముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పాడేరు డివిజన్ కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ కేంద్రంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని పాడేరు పట్టణంలో ఉన్న సంబంధిత శాఖాధికారులు నింగికి ఎగురవేసి గౌరవ వందనం చేసారు.గణతంత్ర దినోత్సవంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, వివిధ విద్యా లయాలు,పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా గౌరవ వందనం చేసారు.రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి,పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద అధికారి,పాడేరు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద సిస్సా,జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఎస్పీ సతీష్‌కుమార్,కలెక్టరేట్ వద్ద జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు తీయ జెండాను నింగికి ఎగురవేసి గౌరవవందనం చేశారు. పాడేరు సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సుధాకర్,పాడేరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మణరావు, ఆర్‌అండ్‌బి కార్యాలయం వద్ద, ఎక్సైజ్ స్టేషన్ వద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి, పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఈఓ కృష్ణారావు,,గిరిజన సహాకార సంస్థ డివిజనల్ కార్యాలయం వద్ద డిఎం కె.పార్వతమ్మ,ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ సాయి నవీన్. పాడేరు ప్రధమ శ్రేణి జ్యూడీషియల్ కోర్టు జడ్జి, పాడేరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ ఝాన్సీరాణి, ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద ప్రిన్స్‌పాల్ డాక్టర్ చిట్టబ్బాయి, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ అధికారులు,ఆర్టీసి డిపో వద్ద డిఎం నాయుడు,,అగ్నిమాపక కేంద్రం వద్ద ఫైర్ స్టేషన్ అధికారి,వెలుగు కార్యాలయం వద్ద ఎపిడి మురళి,అలాగే పాడేరు పట్టణంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలవద్ద సంబందిత అధికారులు,ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల వద్ద ప్రిన్స్‌పాల్స్, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను నింగికి ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. అల్లూరి మన్యంలో అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు.

## తలారిసింగి గ్రౌండ్ వద్ద మన్యం వీరుడు అల్లూరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### విగ్రహాలను ఆవిష్కరించిన కలెక్టర్, పిఒ, ఎమ్మెల్యే, ఎస్పీలు

పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త



74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఇండోర్ స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ విగ్రహాలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా విగ్రహాలను అవిష్కరించారు.ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి,డా.బిఆర్‌అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్,పిఒ,ఎమ్మెల్యే,జిల్లా ఎస్పీ పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు పెన్నులు పుస్తకాల పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం యంపిపి స్కూల్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యాకమిటీ చైర్మన్ అనుపోజు రాజా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఏర్పాటు చేయగా సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, పంచాయతీ కన్వీనర్ మడకం కమలాదేవి చేతులు మీదుగా పంపిణీ జరిగింది. కార్యక్రమంలో పిప్పల వెంకట్రావు, తుమ్మల వెంకట్రావు, నక్కా గోవింద్,గుర్రం కృష్ణ, నెల్లిపూడి ప్రసాద్, దాసరి అబ్బు, వలంటీరు భూముల లోవరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు

**- అల్లూరి జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో అందరూ పనిచేయాలి**

**- నవరత్నాలతో ప్రజలకు పెద్దఎత్తున ప్రయోజనం- చాలెంజ్‌గా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి- 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**





పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త

భారత దేశ చరిత్రలో గణతంత్ర దినోత్సవం రోజు సువర్ణక్షరాలతో లిఖించిన బడిన రోజని ఎందరో మేధావులు,స్వతంత్ర్య సమరయోధులు, కఠోర శ్రమతో ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని తయారు చేసి స్వతంత్ర్య రాజ్యాంగ వ్యవస్థను తీర్చిదిద్దేందుకు కృషి చేసారని..స్వతంత్ర్య భారతదేశం సర్వ శక్తివంతమై,సామ్యవాద,లౌకిక మరియు ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవిర్భవించి దేశంలోనే ప్రజలందరికీ సమానత్వం,న్యాయం, మరియు సమానత్వ విలువలను అందించడానికి కృషి చేసిన వారందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యం అని అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి ఆశ్రమ పాఠశాల గ్రౌండ్‌లో అల్లూరి జిల్లా యంత్రాంగం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి,జెసి శివశ్రీనువాసు,ఎఎస్‌పి తుహిన్ సిన్హా,డిఈఇ డాక్టర్ పి.రమేష్ లకు సభావేధక వరకూ విద్యార్థులు ఆహ్వానం పలికారు. ముందుగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని నింగికి ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను,ప్రగతిని వివరించారు.మహనీయుల ఆశయాల స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత నిస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. నవరత్నలు కార్యక్రమం ద్వారా అన్ని కార్యక్రమాలు ప్రజలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతున్నాయని వారిలో అసమానత,పేదరికాన్ని తగ్గించడానికి నవరత్నాలు దోహదపడుతున్నాయని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అలాగే అల్లూరి జిల్లా అభివృద్ధికి ఐదు వందల కోట్ల రూపాయలతో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నారని అల్లూరి జిల్లాకు ఇది అదృష్టంగా లభించవచ్చని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. రాష్ట్ర విభజనతర్వాత గిరిజనుల కోసం మాత్రమే అల్లూరి కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరగిందని ఈ జిల్లా ఏర్పాటుతో రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో అభివృద్ధి వేగం పెరుగుతుందని బావిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. కొత్త జిల్లా ఏర్పాటు తర్వాత పరిపాలన ప్రజలకు చేరువుగా ఉండటంతో పాటు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా నిజాయితీతో అంకిత భావంతో సానుభూతితో పని చేయడాన్ని చాలెంజ్‌గా తీసుకోవాలని,ప్రజలు విశ్వాసాన్ని గెలుచుకోవడానికి మనమంతా కష్టపడి బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపు నిచ్చారు. కొత్త జిల్లా ఏర్పాటుతో ప్రజల్లో ఆశలు ఆకాంక్షలు పెరిగాయని వారి ఆకాంక్షలు అనుగుణంగా మనందరమూ కలిసి పనిచేసి వారి ఆర్థిక,సామాజిక పంక్షేమాభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఇందులో భాగంగా జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియజేస్తూ ముఖ్యంగా నిర్ణీత గడువులోగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించాలని ఆ దిశగా ప్రతీ శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కారానికి జిల్లా యాంత్రాంగం నిర్విరామంగా పారదర్శకంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని ప్రభుత్వ కార్యక్రమాలలో ఆశించిన ఫలితాలు సాధించేందుకు అంకిత భావంతో పనిచేయాలని అధికారులందరినీ జిల్లాకలెక్టర్ సుమత్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లాలో కొన్ని ప్రాధాన్యతా అంశాలను కలెక్టర్ వివరించారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతీ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు 20 లక్షల రూపాయలు పరిపాలన పరమైన మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ పరివర్తన ఎస్పీ నేతృత్వంలో ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి విధ్వంసం చేపట్టబడిందని అలాగే జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి దాదాపుగా గంజాయి తొలగించడం జరిగిందన్నారు. విద్యారంగం అభివృద్ధికి సంక్షేమ పథకాలు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దార్శనికత మేరకు జగనన్న అమ్మఒడి,జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన,జగనన్న విద్యాకానుక, మనబడినాడు నేడు,తదితర పదకాలు ద్వారా విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధ్యానత ఇస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.అల్లూరి జిల్లాలో ఐసిడిఎస్ విభాగం,జిల్లా వ్యాప్తంగా హైవేల అభివృద్ధి, జల్‌జీవన్‌మిషన్ తదితర శాఖ ద్వారా జిల్లా అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలపై సుధీర్ఘంగా జిల్లా కలెక్టర్ సుమత్‌కుమార్ ప్రసంగించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యతా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అలాగే జిల్లాను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జెసి జె.శివశ్రీనువాసు,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ఎస్‌డిసి వివిఎస్ శర్మ,గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకు ఐ.కొండలరావు,డిఈఒ డాక్టర్ పి.రమేష్,డిఎంఅండ్‌హెచ్ఒ జమాల్‌భాషా,పిడి మురళి, గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ డివిఆర్ఎం రాజు, వివిధ శాఖల అల్లూరి జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.


## పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ అక్షర ఉన్నత పాఠశాల(ఇంగ్లీషుమీడియం)లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ప్రిన్స్‌పాల్ ఐ.రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.సరస్వతీదేవి జయంతిని పురష్కరించుకొని శ్రీ అక్షర ఉన్నతి పాఠశాల ఆవరణలో చిన్నారులతో వారి తల్లిదండ్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిన్నారుల చేత సామూహిక అక్షరాబ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.సామూహిక అక్షరాభ్యాసానికి వందకు పైగా తల్లిదండ్రులు హాజరై వారి పిల్లలు చేత అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం శ్రీఅక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం డిడి కొండలరావుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు




పాడేరు, జనవరి 26,ప్రభాతవార్త

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు,ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా ఎస్పీసతీష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసారు. 74 గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో గణతంత్రదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను,ఉద్యోగులను గుర్తించి వారికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పిఒ గోపాలకృష్ణ,ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసారు.అల్లూరి జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 252 మంది అధికారులకు,ఉద్యోగులు,పోలీసులకు,సిబ్బందికి,ఐటిడిఎ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసారు.


## ఉత్తమ జూనియర్ ఇంజనీర్‌గా ప్రశంసాపత్రాన్ని అందుకున్న సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ సంధర్భంగా విశాఖ పట్టణంలో సీతమ్మధార ప్రాంతంలో గల ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం సర్కిల్ నుండి ఉత్తమ జూనియర్ ఇంజనీర్‌గా రాజవొమ్మంగి సబ్‌స్టేషన్ జెఇ సురేష్‌కుమార్ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని సియండి కె.సంతోష్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న సురేష్‌కుమార్‌ను యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు పలువురు అభినందించారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త

అరకులోయ విజ్ఞాన భారతి పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానాచార్యులు ఎవియస్ ఆచార్యులు ఆద్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. మాఘశుక్ల పంచమి, శ్రీ సరస్వతీ దేవి జన్మించిన రోజు సందర్భంగా పాఠశాల నిర్వాహకులు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది చిన్నారులు కు అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ సరస్వతీ దేవి జన్మించిన రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే వారికి గ్రహణ శక్తి, ధారణ శక్తి, మేధా శక్తి పొంపొంది జ్ఞానవంతులుగా అభివృద్ధి సాదిస్తారనేది ప్రతీకని పాఠశాల ప్రధానాచార్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు అప్పలరాం, రంగా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు యంపిపి గోము వెంకటలక్ష్మి పూలమాలలను వేసారు. యంపిడిఓ బాపన్నదొర జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో స్వాతంత్ర్య పోరాట యోధులను గుర్తిస్తూ విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు పేరున ప్రత్యేకంగా జిల్లాకు పెట్టడం జరిగిందన్నారు. హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల శేయస్సు కోసం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వలనే నేడు అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం గుర్తింపు పొందినదని సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు విశిష్ఠ సేవలను అందిస్తున్న వారికి పురస్కారాలను ప్రశంసాపత్రాలు, మొమెంటోలను యంపిపి వెంకటలక్ష్మి, యంపిడిఓ బాపన్నదొర, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిటిసిలు కనిగిరి గంగాదుర్గ, సుంద్రు లోవలక్ష్మి అందించి అభినందించారు. సెక్రటరీలు శ్రీనివాస్‌సుబ్రమణ్యం, ఏ.కోటేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ కె.రవికిరణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రదీప్‌కుమార్, మత్యశాఖ సహాయకులు దంతులూరి శివసాయి, పశువైద్య సహాయకులు సోముల కిషోర్‌కుమార్, ఎఎన్ఎమ్ జి.సత్యవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.రామప్రసాద్, మహిళా పోలీసు కీర్తన, విలేజ్ సర్వేయర్ శ్రీధర్, విఆర్వో కనిగిరి ద్రాక్షాయణీరావు, ఎనర్జీ అసిస్టెంట్ తమ్మయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ ఈకా సత్యనారాయణ, యు.దుర్గాశ్రీను, కంప్యూటర్ సిబ్బంది శ్రీనివాసరావు పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమంలో దాట్ల వెంకటేష్‌రాజు, మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి గంగాదుర్గ, నాగులపల్లి కుశరాజు, సప్పా ప్రసాద్, కనిగిరి వీరబాబు, ఏపిఓ సురేష్‌కుమార్, సిఆర్పీ విష్ణు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, ఎపిఆర్ విద్యార్థినులు పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, జిసిసి కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి, ఐసిడియస్ ఆఫీసులో సిడిపిఓ మణెమ్మ, బాలికల ఆశ్రమహైస్కూల్‌లో హెచ్ఎం నాగసుశీల, ఎపిఆర్ కాలేజీలో ప్రిన్సిపాల్ ఆర్.విజయమోహన్‌రావు, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, అటవీరేంజ్ కార్యాలయంలో రేంజర్ అబ్బాయిదొరలు జాతీయజెండాలను ఆవిష్కరించారు. సింగంపల్లి బాలికల ఆశ్రమ హైస్కూల్‌లో హెచ్ఎం నాగసుబ్రమణ్యేశ్వరి, జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.షరీఫ్, పిహెచ్‌సిలో డా.సుజి, ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్ఎం వారాతి శైలజ, బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బొంకు ఎర్రాశాస్త్రి, గ్రామపంచాయతీలుల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసారు.

## ఆదివాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**జేఏసి సలహాదారులు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు - కోడా సింహాద్రి**

అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని యండపల్లివలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం 74 వ గణతంత్ర దినోత్సవం ప్రధానోపాధ్యాయులు సన్యాసి ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిది గా జేఏసి సలహాదారులు మరియు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి హాజరై మాట్లాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 వసంతాలు జరుపుకుంటున్న తరుణంలో ఆదివాసీలకు ఉన్న హక్కులు , చట్టాలు పూర్తి స్థాయిలో ప్రభుత్వాలు అమలు చేకపోవడం వలన గిరిజనులకు తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. రాజ్యాంగ ఫలితాలు ఆదివాసీలు సరిగా అందడం లేదన్నారు. దీని కారణంగానే ఆదివాసీలు ఇప్పటికీ పేదరికంతో మగ్గుతున్నారని, అలాగే ఉన్నత విద్య అందకపోవడం వలన విదేశీ చదువులు ఆదివాసీ యువతకు అందని ద్రాక్షగానే ఉందన్నారు. అదే విదంగా పౌష్టికాహారలోపంతో అనేక రకాల వ్యాదుల బారిన పడి సరైన సమయంలో వైద్యం అందక ఆదివాసీల ప్రాణాలు అమాంతంగా గాలి లో కలిసిపోతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా అనేక సమస్యలుతో కొట్టు మిట్టాడుతున్న ఆదివాసులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్ లో ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని కోడా సింహాద్రి తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం నిర్వాహకులు ప్రమీల, మొస్య, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు వినతి

అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ 5వ షెడ్యూల్ ప్రాంత 1 బై 70 (భూబదలాయింపు నిషేద చట్టాన్ని) చట్టం ను పరిరక్షించాలని కోరుతూ గురువారం ఏఐ గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిదులు రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు అరకులోయ కు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు ను గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు పి నందో, జర్రెల సాంభశివరావు, కె జలంధర్, టి పెద్దన్న, టి అప్పలరాజు, కె స్వామి తదితరులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్టీ కమీషన్ చైర్మన్ కు 1 బై 70 చట్టం ను పరిరక్షించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. భారత రాజ్యాంగం కల్పించిన 5 వ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివా సీలకున్న ప్రత్యేక చట్టాలు, హక్కులు , జిఓ లు, సంక్షేమ ఫలాలు పొందుటకు గిరిజనేతరులు కుట్రపూరితంగా సుప్రీం కోర్టు ను ఆశ్రయించినట్లు ఈ సందర్భంగా నాయకులు తెలియజేసారు. ఆదివాసీ ప్రాంతానికి రక్షణ కవచంగా ఉన్న 1 బై 70 భూబదలాయింపు నిషేద చట్టాన్ని నిర్వీర్యం , రద్దు చేయుటకు సూరెడ్డి రమణా రెడ్డి అనే న్యాయవాది కోర్టు లో కేసు వేసారని,దీనికి సంబందించి వాదనలు కూడా జరిగినట్లు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నట్లు వారు తెలిపారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ స్పందించి దీనిపై తక్షణమే తగు చర్య తీసుకుని ప్రభుత్వం ద్వారా సుప్రీం కోర్టులో 1 బై 70 భూబదలాయింపు నిషేద చట్టాని రక్షించడానికి కేసు పెట్టి, గిరిజనేతరులు పెట్టిన కేసును నిలుపుదల చేసి, రద్దు చేసేలా చేసి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు వినతి పత్రం ద్వారా ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును కోరారు.

## ఉత్తమ అధికారిగా డిఎల్‌పిఓ పిఎస్ కుమార్

పాడేరు, జనవరి 26, ప్రభాతవార్త



విధుల్లో నిభద్దత,పనితీరులో శ్రద్ద రెండు కలిపి ఉత్తమ అధికారిగా పదవీ భాద్యతలు స్వీకరించిన తరువాత ప్రతి ఏడాది ఉత్తమ అధికారిగా ఎంపిక అవుతున్న పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి ఈ ఏడాది కూడా ఉత్తమ అధికారిగా ఏంపిక అయ్యా రు. గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా అంకిత భావంతో విధి నిర్వహణ విశిష్ట సేవ చేసినందుకు అల్లూరి జిల్లా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతులు మీదుగా ఆవార్డు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. డివిజనల్ పంచాయితీ కార్యాలయంలో విధులు నిర్వహించే డిఎల్‌సి రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, డిజిపిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జోషిలకు కూడా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశాంసాపత్రాలను అందించారు. వీరితో పాటు ఏంపిక చేసిన అల్లూరి జిల్లాలో ఇఓఆర్‌డిలు, పంచాయితీ కార్య దర్శులకు కూడా ప్రశంసా పత్రాలను అందించారు. డిఎల్‌పిఓ కుమార్‌ను, ఆవార్డులు స్వీకరించిన ఉద్యోగులను జిల్లా గ్రామ పం చాయితీ అధికారి కొండలరావు,పలువురు అధికారులు, పంచాయితీ సర్పంచ్‌లు, కార్యదర్శులు అభినందించారు

## పరవాడ మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పరవాడ, జనవరి 26, ప్రభాతవార్త

పరిపాలనలో అమలు చేయాల్సిన భాద్యతలు,విధులును తెలిపే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును దేశ గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని మండల పరిషత్ అద్యక్షులు పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. దేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎండిఓ హేమసుందరరావు ఎగురవేయగా ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటపద్మలక్ష్మి,ఇఓఆర్‌డి పద్మజ, వైసిపి సిఇసి సభ్యులు, ఎంపిటిసి2 పైలశ్రీనువాసరావు,సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారుతహశీల్దార్ కార్యాలయంలో.. దేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రకాశరావు జాతీయ జెండాను ఎగురవేసారు. పాఠశాల విద్యార్థులు అలపించిన జాతీయ గీతాలు కార్యాక్రమంలో పాల్గొన్న వారిని అలరించాయి. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్‌లో.. స్టేషన్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఐ ఈశ్వరరావు జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.స్టేషన్‌లో విధుల పట్ల అంఖితభావంతో పని,చేసిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో స్టేషన్‌లో పనిచేసే ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.పారిశ్రామికవాడ ఫార్మాసిటిలో దేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఫార్మా డవలపర్ రాంకీలో జాతీయ జెండా ఎగురవేసి సంభరాలు జరుపుకున్నారు. ఫార్మా పరిశ్రమలు, లారస్,వసుధ, రక్షిత, సియాంక్, వర్ధంత్,విష్ణు, ఫార్మాజెల్, సినర్జిన్, అక్టినోస్ తదితర పరిశ్రమల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి పరిశ్రమ సెక్యురిటి నుండి అయా పరిశ్రమల అధినేతలు గౌరవ వందనం స్వీకరించారు. విధుల పట్ల నిభద్దతతో పనిచేసిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.

## ఎన్టీపిసి సింహాద్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పరవాడ, జనవరి 26, ప్రభాతవార్త



దేశ నిర్మాణానానికి స్వాతంత్ర సమరయోధుల కృషి చాలా గొప్పదని ఎన్టీపిసి సింహాద్రి జిజియం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. గురువారం దేశ74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎన్టీపిసి సింహాద్రిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను జిజియం సిన్హా అవిష్కరిం చారు. సిఐఎస్‌ఎఫ్ జవాన్లు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిజియం సిన్హా మాట్లాడుతు దేశ ఆర్థిక వ్యవస్థలో పవర్ కంపినీలు ప్రధమ స్థానంలో ఉన్నాయని వీటి నుండి అనేక విధాలుగా రాబడులు వస్తున్నాయని అన్నారు.ఎన్టీపిసి అన్ని జాయెంటువేంచర్లుతో కలిపి 715444 మెగావాట్లు విద్యుత్‌ను దేశానికి అందిస్తున్నదని అన్నారు.సింహాద్రిలో విధుల పట్ల అంఖిత భావంతో ఉన్న అధికారులకు, ఉద్యోగులకు అవార్డులు అందించారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమాల్లో చీఫ్ జనరల్ మేనేజర్ యస్ గోవిందరాజన్,జియం డి ప్రసాద్,డివిఎసి ప్రెశిడెంట్ అంజుసిన్హా,అధికారులు రుమా డిశర్మ,సిఐఎస్ఎఫ్ డిప్యూటి కమెండెంట్, పలువురు ఉద్యోగులు, వారి కుటుంభ సభ్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీప్రకాష్‌లో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ్‌నాథ్ సెంకడరీ స్కూల్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సివి నరసింహారావు పతాకావిష్కరణ గావించారు. విద్యార్థులు కవాతు ద్వారా వందన సమర్పణ చేస్తూ ముఖ్యఅతిథిగా స్వాగతించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు ప్రాథమిక హక్కులను ఎలా వినియోగించుకుంటున్నామో విధులను కూడా అంతే బాధ్యతతో స్వీకరించాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే భావన ప్రతి ఒక్కరి మనసు నుంచి రావాలన్నారు. నేటి తల్లిదండ్రులు పాఠశాలలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. విద్యార్థులు వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకొని అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చు అన్నారు. ఏదైనా విజయాన్ని సాధించాలంటే ప్రయత్నించండి నేర్చుకోండి ముందుకు సాగండి అని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. కొందరు విద్యార్థులు సంస్కృతం తెలుగు ఆంగ్ల, హిందీ భాషల్లో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి తెలిపారు. చక్కని దేశభక్తి గీతాలను ఆలపించారు. కొందరు విద్యార్థులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, నెహ్రూ, మౌలానా అబుల్ కలాం అజాద్ వంటి దేశ నాయకుల వేషధారణలు ధరించి వారి గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులందరిలో జాతీయతను ప్రేరేపిస్తూ కొందరు విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గీతంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

రుషికొండ, జనవరి 26, ప్రభాతవార్త



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ చౌహాన్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతిలో యువత పాలు పంచుకోవాలని నిపుణతతో అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం నిపుణత గల మానవ వనరులను దేశానికి అందించటానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తోందని ఛాన్సలర్ పేర్కొన్నారు. విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక తీర్చిదిద్దడానికి ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పామని అలాగే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామన్నారు. గీతంను దేశంలో మోడల్ విశ్వవిద్యాలయంగా నిలపడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొ.దయానంద సిద్దవట్టం, ప్రొ-వైస్ ఛాన్సలర్స్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్ వివిధ కళాశాలల డీన్స్ ప్రొఫెసర్ విజయశేఖర్ ప్రొఫెసర్ ఎమ్ బాలాకుమార్, ప్రొ. రామారావు, ప్రొఫెసర్ అమిత్‌భద్ర, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సిసి అధికారులు డాక్టర్ శ్రీనివాస్, డా.పరిమల వేణు, జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ, స్పోర్ట్స్ డైరెక్టర్ అరుణ్‌కార్తిక్ విద్యార్థి వ్యవహారాల విభాగం డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఆయన సర్టిఫికేట్‌లను అందజేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలతో పాటు దేశభక్తిని ప్రభోదించే సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు.

## నారాయణ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాజువాక నారాయణ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తొలుత పతాకావిష్కరణ చేసి జెండా వందనం కావించారు. ఎంతో మంది త్యాగ ఫలమే నేడు మనం గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి కారణమన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎందరో స్వాతంత్ర వీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త



ఎందరో స్వాతంత్ర్య వీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం అని ముఖ్య అతిథిగా హాజరైన సంఘ సేవకులు, వైద్యులు డాక్టర్ జహీర్ అహ్మద్ పేర్కొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేసారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య వీరులను తలచుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ర్యాలీని నిర్వహించారు. వివేకానంద సంస్థ సభ్యులు విద్యార్థులకు బాక్సులు, బిస్కట్లు, లంచ్‌బాక్స్‌లను పంపిణీ చేసారు. సంస్థ మహిళా సభ్యులకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ ఛైర్మన్ మక్బూర్ అహ్మద్, నూరాడఅప్పారావు, సత్తిబాబు, కోటేశ్వరరావు, నాగమణి, సుజాత, భవాని, ఉమాదేవి, పోలితల్లి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొలగాని జన్మదిన వేడుకలు





ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం తూర్పు నియోజకవర్గంలో వివిధ వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. పెదగదిలి మేయర్ క్యాంప్ ఆఫీసులో గ్రామస్తులు, వార్డు వైకాపా నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఆరిలోవ కైలాసనగర్‌లో మహిళలకు, వృద్ధులకు చీరలు అందజేశారు. అదే విధంగా వివిధ పాఠశాలలో విద్యార్ధిని విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీకాశ్యప్ జూనియర్, డిగ్రీ కళాశాలల 13వ వార్షికోత్సవం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



నగరంలోని రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు గురువారం కళాశాల 13వ వార్షికోత్సవము స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిపారు. కళాశాల కరస్పాండెంట్ టి.రవిశంకర్‌వర్మ, ప్రిన్సిపాల్స్ ఎస్.నారాయణమూర్తి, పి సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్స్ జ్యోత్స్నరెడ్డి, మోహన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఉషారాణి వార్షికోత్సవ వేడులను ప్రారంభించారు. ఈ నేపధ్యంలో కరస్పాండెంట్ వర్మ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు పాటించవలసిన ముఖ్యంశాలను వివరించారు. దీనిలో భాగంగా చదువుతో పాటు ఏ రంగంలో అయినా రాణించే స్ఫూర్తి ని తమ కళాశాల అధ్యాపకులు ఏవిధంగా కృషి చేస్తారో వివరించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి సమస్యలను చూసి భయపడకుండా దానిన తెలివిగా ఎలా పరిష్కరించాలో తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమూర్తి మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు పాటించవలసిన ముఖ్యంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు నాటకాలు, జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. అనంతరం కళాశాల పోటీలలో వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### ముఖ్యఅతిథులుగా గుడివాడ అమర్‌నాథ్, ఆడారి ఆనంద్

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం 60వ వార్డు శ్రీహరిపురం గుల్లలపాలెం క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్‌రావు పాల్గొని ప్రారంభించారు. ముందుగా 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ



చేశారు. అనంతరం రక్తదాతలకు ధృవీకరణ పత్రాలు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మేమున్నామనే భరోసాను కల్పిస్తూ ప్రతీ సంవత్సరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తద్వారా అధిక మొత్తంలో రక్తాన్ని సేకరించి ఎన్నో అవార్డులను సాధిస్తూ ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతున్న పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్‌కు ఇతర ట్రస్టీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపామన్నారు. కేవలం రక్తదాన శిబిరాలే కాకుండా ఈ ట్రస్టీ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపడం అమొఘమన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరిన్ని అవార్డులు, రివార్డులను సొంతం చేసుకోవాలని ఆశిస్తున్నామన్నారు. పీవీ సురేష్ మాట్లాడుతూ ఈసారి కూడా రికార్డు స్థాయిలో 918 యూనిట్ల రక్తనిధిని సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి, జియ్యాని శ్రీధర్, కలిదిండి బద్రీనాథ్, గుండపు నాగేశ్వరరావు, గులవిందల లావణ్య, పుర్రె పూర్ణశ్రీ, కొణతాల సుధ, తిప్పల వంశీరెడ్డి, పుర్రె సురేష్‌యాదవ్, గులవిందల కృష్ణ, దాడి సత్యనారారయణ, రేవళ్ళ సత్యనారాయణ, దొడ్డి కిరణ్, మజ్జి సోమేష్, బలిరెడ్డి అప్పారావు, బొడ్డేటి రఘు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాంబ, కుంచమాంబ అమ్మవార్ల పరస

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



అక్కిరెడ్డిపాలెం గ్రామ దేవతలైన దుర్గమాంభ, కుంచమాంభ అమ్మవార్ల పరస మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలు కట్టారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సాయింత్రం రంగుల రట్నాలు, దుకాణాల సముదాయాలతో పరస మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.

## ఘనంగా పతాకావిష్కరణ కార్యక్రమం



గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త

పెదగంట్యాడ కూడలిలో 75వ వార్డు అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు దేశంలో ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చట్టబద్దంగా తన హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగాన్ని భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేది దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమం, యువత కోసం పరిశ్రమలు, రాష్ట్రంలో సమానాభివృద్ధి కోసం మూడు రాజధానులు ప్రతిపాదనలు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, పిట్టారెడ్డి, వేంపాడ అప్పారావు, గంట్యాడ గురుమూర్తి, ధర్మాల శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి సత్యారావు, ప్రభాకర్‌రెడ్డి, వాసా అప్పలరెడ్డి, సంపంగి ఈశ్వరరావు, తోకాడ అప్పారావు, గొందేశి అప్పలరెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గొందేశి సుమన్, రాము, ప్రదీప్, చందు, పిట్టా చంద్రయ్య, గొందేశి రాము పాల్గొన్నారు.

## గాజువాక జీవీఎంసీ కార్యాలయంలో పతాకావిష్కరణ

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాబీఆర్ అంభేద్కర్, గాంధీజీ కలలు కన్న దేశాన్ని ప్రస్తుతం మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సచివాలయాల వ్యవస్థ ద్వారా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలి : బాలు నాయుడు



గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలునాయుడు ఆకాంక్షించారు. 73వ వార్డు పరిధి మామిడి తోట వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద పాదయాత్ర విజయవంతం కావాలని 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రేపటి నారా లోకేష్ పాదయాత్రతో ఈ వైసీపీ ప్రభుత్వం పతనానికి నాంది పడబోతుందని పాదయాత్రకి రాష్ట్ర ప్రజల మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు పెద్ద దేవుడు, చిన్న దేవుడు, పూర్ణచందర్, కర్రి కృష్ణ, లక్ష్మీనారాయణ, వియ్యపు నరేష్, జ్యోతి, రాణి, రాంబాయి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాజువాక చినగంట్యాడ శ్రీకృష్ణదేవరాయ కూడలిలో, పాత కర్ణవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ముఖ్య అతిధిగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం ఫలితంగా 1947వ సంవత్సరం ఆగష్టు 15న సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు 1950 జనవరి 26నుండి దేశ ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిదని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోది వారి త్యాగాలకు గుర్తుగా అండమాన్ నికోబర్‌లో గల 21దీవులకు పరమవీరచక్ర అవార్డు గ్రహితల పేర్లు పెట్టారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకర్‌రావు, సోమశేఖర్, సత్యనారాయణ, బాబూరావు, వెంకటరావు, గొంతిన వరహాలరావు, రాజు, జనసేన నాయకులు, స్థానిక ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయురాలు రాంబాయి పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

డా.వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు అవాతులో పాల్గొని ఎన్సిసి కాడెట్స్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్ధులంతా నిరంతరం శ్రమిస్తున్నారని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను ఎదగాలంటే విద్యార్థులు శక్తివంచన లేకుండా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి జయ, స్టాఫ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా.సిహెచ్ విష్ణుమూర్తి, డా.పోలా ఉమామహేశ్వరరావు, డా. జి రాజశేఖర్, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డా.కె రవిబాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, ఎన్ఆర్సి కోఆర్డినేటర్ డా.పి శ్రీవాణి, రత్నభారతి, శామ్యూల్ డేవిడ్‌రాజ్ , సుధీర్, నికిత అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు మన దేశ రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచానికి ఆదర్శం

### బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర వేడుకలు మన దేశ రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచానికి ఆదర్శం అని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండలం బర్లపేట గ్రామంలో స్మృతి వనమునందు ఘనంగా జరిగాయి. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య అనంతరం అంబేద్కర్ రచించిన రాజ్యాంగము ను మనము అమలులోకి తీసుకువచ్చాము భారత ప్రజల సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని నిర్మించుకోవడానికి ప్రజలందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనలు విశ్వాసం ధర్మము హోదాలను సమానత్వమును ఐక్యతను అమలుచేసుకొనుటకు అంబేద్కర్ ఆలోచన విధానం సరియైనది అని అన్నారు. పద్మనాభ మండలం బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ, పాలూరి కృష్ణారావు, యువమోర్చా అధ్యక్షుడు హంస మహేష్, గౌరిరెడ్డి, పడాల శ్రీను, బర్ల కనకమ్మ, సూరప్పడు బాలాజీ పల్లా రామకృష్ణ, సుశీల, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాయల వెంకట కృష్ణారెడ్డి కార్యాలయంలో తన సోదరుడు పతాకావిష్కరణ చేస్తున్న కాయల సూరారెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## వసంత పంచమి పూజల్లో పాల్గొన్న కెఎన్ఆర్



గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త

గాజువాక కణితి రోడ్డు బీవీకె హైస్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. పలువురు తల్లిదండ్రులు పూజలో పాల్గొని సరస్వతి దేవి సమక్షంలో పిల్లలకు విద్యాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శేషుప్రసాద్, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 74వ వార్డులో పలు ప్రాంతాలలో జాతీయ జెండా ఎగరువేసి వేడుకలను ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ప్రారంభించారు. వార్డు పరిధిలోని దయాల్‌నగర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల వద్ద వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన వంశీరెడ్డి జాతీయ జెండా ఎగరువేసి మహానీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగం చేసారని అటువంటి వారిని స్మరించుకోవడం భారతీయులుగా మనందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి మంగమ్మ, ముఖ్య నాయకులు ఎన్‌వై నాయుడు, ఎస్.రాజారావు, పైడికొండ, దుర్గారెడ్డి, త్రినాధ్, కిషోర్, గొరుసు రామలక్ష్మీ, ఓమ్మి ఈశ్వరి, సాజన్‌సింగ్, నర్సీపట్నం నాయుడు, మండల గోవింద్, సీకు రమణ, చంద్రశేఖర్, కోటా నాయుడు, రామకృష్ణ, రామసూరి, తిరుపతి, కేబుల్ శ్రీను, అప్పలరెడ్డి, ఆటోశివ, ఆర్‌టీసీ మూర్తి పాల్గొన్నారు.

## 28న పౌర గ్రంథాలయంలో వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త


విశాఖ నగరంలోని పౌర గ్రంథాలయం వేదికగా ఈనెల 28న వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్ జరగనుంది రిటైర్ట్ ఇంగ్లీషు అసిస్టెంట్ ప్రొఫెసర్ కసిమి గీతా బాల ఆధ్వర్యంలో జరగబోయే వన్ ఉమెన్స్ ఆర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఏయూ రిటైర్ట్ సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ ఎం నిర్మలదేవి ప్రారంభించున్నారు. ఉదయం 10గంటలకు రాత్రి 9వరకు జరిగే ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో కసిమి గీతా బాలా వేసిన చిత్రాలను ప్రదర్శిస్తారు. ప్రవేశం ఉచితమని చిత్రాలను వీక్షించేందుకు అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9550521746, 965256118 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త



వసంత పంచమి సరస్వతిదేవి పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం చోడవరం ఉషోదయ విద్యాసంస్థలలో భాగమైన ఉషోదయ కాన్సెప్ట్ స్కూలులో జె.రమణాజీ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చోడవరం మరియు పరిసర గ్రామల నుంచి సుమారు 400 మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుటకు తరలివచ్చారు. 200 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. తల్లిదండ్రులకు రవాణా ఇబ్బంది లేకుండా ఉషోదయ యాజమాన్యం వారు స్కూల్ బస్‌లను కూడా ఆయా గ్రామాలకు పంపించారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితుల సమక్షంలో సకల సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అక్షరాభ్యాసానికి కావలసిన సమస్త పూజా సామాగ్రిని పలక, బలపం వంటి వస్తువులను యాజమాన్యం వారే ఉచితంగా సమకూర్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు జె.రమణాజీ, డైరెక్టర్ జె.కృష్ణకుమారి, ఉషోదయ కాన్సెప్ట్ స్కూలు ప్రిన్సిపాల్ పీ.శ్రీనివాసరావు, ఉషోదయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ గ్రంథాలయాధికారిణిగా జోగేశ్వరి

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త

ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా చోడవరం చీడికాండ గ్రంథాలయలో పనిచేస్తున్న జోగేశ్వరి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆమెకు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున సర్టిఫికెట్ ఆఫ్ మేరిట్ ప్రసంశాపత్రాన్ని అందించారు. విశాఖ పోలీస్ బ్యారెక్స్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని చీడికాడ గ్రంథాలయ అధికారికి ఈ గౌరవ దక్కింది. జిల్లా గ్రంథాలయ సంస్థ విశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న చోడవరం మండలం చీడికాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిగా ఆమె పనిచేస్తున్నారు. ఆమె సేవాభావంతో పనిచేస్తున్నందుకు సేవలను గుర్తించి బెస్ట్ లైబ్రేరియన్‌గా సర్టిఫికెట్ ఆఫ్ మేరిట్ ను ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున చేతుల మీదుగా ప్రసంశాపత్రం అందించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

**మాధవధార, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డిటిసి రాజారత్నం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్టీఓ ఐ.వేణుగోపాల్‌రావు, మోటారు వాహన తనిఖీదారులు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు, కార్యాలయసిబ్బంది హెూం గార్డులు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మాధవధార, జనవరి 26 ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీతం ఇంజనీరింగ్ కళాశాల, సత్య డిగ్రీ కళాశాలలు కలిసి సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సత్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బి.ఝాన్సీలక్ష్మి ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా గొర్లె లక్ష్మణరావు (గాయకుడు, సహజకవి), తూనిగుట్ల విజయకుమారి (పొడి ప్రపంచ పరిశ్రమ వ్యవస్థాపకురాలు), ఎ సాయి కిరణ్ (ఫిల్మోజి, మిడిల్ క్లాస్ మధు ఫేమ్)లు వేడుకలు జరుపుకున్నారు. మాజీ పార్లమెంట్ సభ్యురాలు, సత్య విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డా.వచ్చా ఝాన్సీలక్ష్మి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం, జనగణమన విద్యార్థులు అధ్యాపకులు ఆలపించుండగా వందనం చేశారు. ముఖ్యఅతిథి ఉపన్యాసం చేస్తూ డా.బొత్స ఝాన్సీలక్ష్మి భారత దేశ ఐక్యత కాపాడుకోవాలని అన్నారు. సీతం, సత్య డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్‌లు అద్భుతమైన కవాతు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విశిష్ట సేవలు చేసి గుర్తింపు తెచ్చుకున్న గొర్లె లక్ష్మణరావు (గాయకుడు, సహజకవి), తూనిగుట్ల విజయకుమారి (పొడి ప్రపంచ పరిశ్రమ వ్యవస్థాపకురాలు), ఎ సాయి కిరణ్ (ఫిల్మోజి మిడిల్ క్లాస్ మధు ఫేమ్)లకు, బొత్స ఝాన్సీలక్ష్మి అభినందనలు తెలిపి, సన్మానం చేసి, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, సత్య డిగ్రీ ప్రిన్సిపాల్ డా.సాయిదేవమణి, హెచ్ఓడిలు, ఇరు కళాశాలల అధ్యాపకులు, ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, అధికారి ఎస్.ప్రశాంత్, సీఎస్‌వో కె.సత్యనారాయణ, పీడీ మహేశ్, బోధనేతర సిబ్బంది ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

**పీఎం పాలెం, జనవరి 26 ప్రభాతవార్త**

అయ్యప్పనగర్‌లో గల స్వర్గీయ మల్లు వలస జగదీశ్వర గృహం నందు జాతీయ పతాకాన్ని బెల్లాపు పాపారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి ప్రకాష్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేశారు. పౌర సంక్షేమ సంఘ కోశాధికారి జగన్మోహన్‌రావు ఎఎస్సార్ కాలనీ పీహెచ్‌ఈలో ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని ఆయన పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి సతీమణి జ్ఞాపకార్థం (ఎఎస్సార్) అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీ కొత్తగా నియమించిన పీహెచ్‌సీకి రెండు బల్లలు ఇచ్చారు. ఎఎస్సార్ కాలనీలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి డా.హరీష్ కుమార్ పూలమాల వేసి పౌర సంక్షేమ సంఘం చేస్తునటువంటి సేవలకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పౌర సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి టి.ప్రదీప్ కుమార్, టి.మోహన్‌రావు, ఎన్. బాబ్జి, పి.పోలిశెట్టి నాగేశ్వరరావు, ఆశాజ్యోతి, అషా స్వరూప్ ఎం.వరలక్ష్మి, ఎస్.కె.కరీం, కె.నాగేశ్వరరావు ఉమామహేశ్వరరావు, బి.సతీష్‌కుమార్, వై.శంకర్‌రావు సత్యం, గొల్లంగి ఆనందబాబు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సీపట్నం జనవరి 26 ప్రభాతవార్త**



నర్సీపట్నంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్. జయరాం గురువారం పోలీస్ గౌరవాన్ని స్వీకరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారిందన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ జయమాధవి, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, కమిషనర్ కనకారావు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ కార్యాలయం, వివిధ బ్యాంకుల వద్ద రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

**హుకుంపేట, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూడా రాజబాబు జెండా ఎగరవేసి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహా నాయకుల కృషి మరువలేనిదన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జూనియర్ కళాశాల హుకుంపేట ప్రభుత్వ పాఠశాలల్లో సచివాలయం, మార్కెట్ గ్రామాల సైతం ఈ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి రేగ్యమ్మ పుచ్చరంగం మండల విద్యాశాఖ అధికారి రామచంద్రరావు పరతురాం మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చింతపల్లి జనవరి 26 ప్రభాతవార్త**



గణతంత్ర వేడుకలు మండల కేంద్రంలో పాటు మారుమూల ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్, ప్రథమ శ్రేణి జుడీషియల్ కార్యాలయంలో న్యాయాధికారి ప్రసన్న మువ్వన్నెల జెండా ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాలం సీతయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి జెండా ఆవిష్కరించారు, తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి పసల బాల వీర వెంకట వరప్రసాద్, కార్యాలయంలో నాగ జయలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ కేంద్రకృత ఆశ్రమ ఉన్నత బాలుర, గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో రామారావు పడాల్, కొండలరావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాలు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు మువ్వన్నెల జెండా ఎగరవేసి గణతంత్ర సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులము, మతము, లింగము భేదములు, భావ వ్యత్యాసాలు లేకుండా స్వేచ్ఛగా జీవించేందుకు ఆనాడు స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే నేడు స్వేచ్ఛగా ఊపిరి తీసుకుని బ్రతకగలుగుతున్నామని వారు కొనియాడారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉండడమే దేశమాతకు మనమిచ్చే ఘనమైన నివాళి అని వారు కొనియాడారు.

## ఉత్తమ సిఐగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న పేట సిఐ అప్పలరాజు

**పాయకరావుపేట జనవరి 26 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లాలో ఉత్తమ సిఐగా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ సిఐ అప్పలరాజు ఎంపికయ్యారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ రిపబ్లిక్ డే సందర్భంగా సిఐ అప్పలరాజుకు గురువారం ప్రశంసాపత్రాన్ని అవార్డు అందజేశారు. అనకాపల్లి జిల్లాలో ఇద్దరు సీఐలను రిపబ్లిక్ డేకి ఉత్తమ సిఐలుగా ఎంపిక చేశారు. ఇందులో పాయకరావుపేట పోలీసు సర్కిల్ సంబంధించి ఇక్కడ సిఐగా పని చేస్తున్న అప్పలరాజును ఉత్తమ సీఐగా ఎంపిక చేశారు. అనకాపల్లి జిల్లాలో పోలీస్ రంగంలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకుగాను పోలీసు ఉన్నతాధికారులు అప్పలరాజు ప్రతిభను గుర్తించి ఉత్తమ సిఐగా ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయం. ఎంపికైన సిఐకు పేట పోలీస్ సిబ్బంది పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న సిఐ అప్పలరాజు ప్రభాత వార్తతో మాట్లాడుతూ తన సేవలు గుర్తించి పోలీస్ అధికారులు తనను ఈ అవార్డుకి ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కలెక్టర్ రవి సుభాష్‌కు ప్రశంసాపత్రం అందించడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీస్ శాఖ తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధ్యుక్తంగా విధులు నిర్వహిస్తానని అన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పరేడ్‌లో గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న డీఆర్ఎం అనూప్ సత్పతి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)



## చెరువు పనులకు భూమి పూజ

**జి.మాడుగుల, జనవరి 26 ప్రభాతవార్త**

సొలభం పంచాయితీ సొలభం పిడుగు బయలులో అమృత సరోవర్ చెరువు పనులను స్థానిక సర్పంచ్ ఐ.హనుమంతరావు చేతులమీదగా భూమి పూజ చేశారు. ఈ భూమి పూజాకార్యక్రమంలో ఎంజిఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది సచివాలయం సిబ్బంది వార్డ్ సభ్యులు వాలంటీర్స్ ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్కపల్లి హైస్కూల్‌లో శ్రీపంచమి వేడుకలు

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



చదువులతల్లి, అక్షరాల అధిదేవత, విద్యలకురాణి, సకలజ్ఞానప్రదాయిని సరస్వతీదేవి జన్మదినం శ్రీ పంచమి వేడుకలను హెచ్.ఎమ్.రాణీలలిత ఆధ్వర్యంలో నక్కపల్లి హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఉపమాక దేవస్థానం అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులచే శాస్త్రోక్తంగా ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి బాబూజీ అప్పారావు పూజలు నిర్వహించారు. ఆచార్యులు మాట్లాడుతూ మానవజాతికి సరస్వతీదేవి ప్రసాదించిన ఒక మహావరం అక్షరం అని, ఆమె అనుగ్రహం మనందరిపై ప్రసరించి విద్యార్థులు అందరూ ఈ సంవత్సరం మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుందూరు రాజు, టి.వి.రమణ, సుందరరావులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండపై ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



### -ఆకర్షణీయంగా త్రివర్ణ పతాకం

**పాడేరు, జనవరి26, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండపై గణతంత్ర దినోత్సవం వేడుకలను వంజంగి సర్పంచ్ వి.బొంజుబాబు, వైస్ సర్పంచ్ దివాకర్ నాయకులు చైర్మన్ కె.బొంజుబాబు ఏపీ టూరిజం సిబ్బంది, కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వంజంగి కొండ ఎత్తైన ప్రదేశంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. త్రివర్ణ పతాకం మేఘాల కొండపై ఎంతో ఆకర్షణీయంగా కనిపించడంతో పర్యాటకులు కేరింతలు కొడుతూ గణతంత్ర దినోత్సవాన్ని ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, వాలంటీర్స్, గ్రామస్తులు అందరు జెండా అవిస్కరణలో పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**పాడేరు జనవరి 26,ప్రభాతవార్త**



స్థానిక తలరసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. 11 పాఠశాలల విద్యార్థు లు నృత్య ప్రదర్శనలు చేశారు. తలారి సింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన స్కిట్ ఆకట్టుకుంది. తలారి సింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ స్థానం, తలారి సింగి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు.

**శకటాల ప్రదర్శన**

వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఆరోగ్యశాఖ, అమెరికన్ ఇండో ఫౌండేషన్, గిరిజన సహకార సంస్థ, పౌరసరఫరాలు, విద్యాశాఖ, డిఆర్‌డిఏ, వైఎస్సార్ క్రాంతి పదం కటాలను ప్రదర్శించారు.

**ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు**

వ్యవసాయ, ఉద్యానవన శాఖ గిరిజన సహకార సంస్థ, ఐసిడిఎస్, ప్రదర్శన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఒక యూనిట్ రూ.75000 విలువైన ఐదు యూనిట్‌లను 60 శాతం రాయితీపై అతిథుల చేతుల మీదగా పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 3,708 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.1,07,93,00ల బ్యాంకు లింకేజ్ కల్పించి చెక్కును అందజేశారు.

**విగ్రహాల ఆవిష్కరణ**

తలారిసింగి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డా.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, పిఓ రోణంకి గోపాలకృష్ణ, శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. గోపాలకృష్ణ, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్, పాడేరు ఎమ్మెల్యే కే.భాగ్యలక్ష్మి ప్రదర్శన స్టాల్స్ సందర్శించారు.

## ప్రేమ సమాజంలో ఎస్సై కుమారుడి పుట్టినరోజు వేడుకలు

**చోడవరం, జనవరి 26 ప్రభాతవార్త**




చోడవరం స్థానిక ప్రేమ సమాజంలో చోడవరం ఎస్ఐ అప్పలనాయుడు చిన్న కుమారుడి పుట్టిన రోజు వేడు కలు ప్రేమ సమాజం పిల్లల మధ్య కుటుంబ సమేతంగా వచ్చి నిరాడంబరంగా జరుపుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ పిల్లలకి ఇలాంటి సేవా కార్యక్రమాలు అలవాటు చేయడం ద్వారా మంచి సమాజాన్ని నిర్మించడమే కాకుండా వారికి మంచి వ్యక్తిత్వం అలవాటు చేయవచ్చని తెలియజేశారు. ఏ ఊరు వెళ్ళి నా సరే ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి అనాధాశ్రమాలలో పిల్లల పుట్టిన రోజు వేడుకలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం ప్రసాదరాజు ఆర్కు స్వచ్ఛంద సంస్థ ప్రసాద్ గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యలమంచిలి, జనవరి 26 ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో స్థానిక మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపిడిఓ, టౌన్, రూరల్, సర్కిల్ స్టేషన్, సచివాలయాలు, పలు కార్యాలయాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల పోరాట ప్రతిఫలమే దేశ స్వాతంత్రానికి కారణమని 1950 జనవరి 26న పూర్తి స్వాతంత్రం పుట్టినరోజు కావున జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సాయంత్రం పట్టణంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఎంపీడీవో జి.డి.వి.ప్రసాద్, సర్కిల్ పోలీస్ స్టేషన్లో సిఐ ఎస్.కె. గఫూర్, ఎస్సై కె.సన్నిబాబు, టౌన్ ఎస్సై కె.పాపినాయుడు, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా,వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు బి.ఎర్రయ్య దొర, డిఈ వీరయ్య, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, అటవీశాఖ, కోర్టుల సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ముంచంగిపుట్టు, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముంచంగిపుట్టు మండలంలో గురువారం మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ఆరోగ్య కేంద్రాల్లో, గ్రామ సచివాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, విద్యార్థులు జాతీయ జెండాను ఎగుర వేసి వందనం చేశారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ నర్సమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్, సీఆర్పీఎఫ్, బేస్‌క్యాప్, పోలీస్ స్టేషన్‌లో సీఆర్పీఎఫ్ డిఎస్పీలు, జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసులు జెండా వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ఎస్‌ఈ కె.వి.నాగేశ్వరరావు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ మండల అధ్య క్షులు మల్లికార్జున్, ఎంఈవో చెల్లయ్య, సర్పంచ్‌లు, రమేష్, భాగ్యవతి, నీలకంఠం, ఎంపీటీసీ కమల, సుబ్బలక్ష్మి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## అరకు నియోజకవర్గం టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడిగా రత్నరాజు

**అరకులోయ, జనవరి 26 ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా అరకులోయ బార్ అసోసియేషన్ సభ్యుడు జె.కే.రత్నరాజు నియామకమయ్యారు. ఈ మేరకు అరకు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గురువారం ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రత్నరాజు ఎన్నో ఏళ్ళ నుండి సేవలను అందిస్తున్నారని, ఈ సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనను అరకు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ జె.కే.రత్నరాజు సేవలను గుర్తించి అరకు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా అరకులోయ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షునిగా నియామకమైన రత్నరాజు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని చెప్పారు. టిడిపి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కాగా నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు రత్నం రాజుకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భీమునిపట్నం, జనవరి 26, ప్రభాతవార్త**

భీమిలి మండలం, చిప్పాడ పంచాయితీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మాజీ సర్పంచ్ సరగడ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేడుకలలో భాగంగా రఘునాథ్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాలాపన చేయగా యువత భారత మాతాకి జై అంటూ నినాదాలతో హొరెత్తించారు. కార్యక్రమంను ఉద్దేశించి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం అంటే నాడు ఎంతో మంది అమర వీరుల త్యాగఫలం ఈ స్వాతంత్ర్య గణతంత్ర దినోత్సవం అని గురువారం చిప్పాడ పంచాయితీ యువకులు దేశభక్తి పెంపొందించెలా వేడుకలు జరపడం చాలా సంతోషంగా ఉందని యువత మంచి మార్గం లోనే నడవాలని ప్రతీ ఒక్కరకీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పంచాయితీ పెద్దలు నాయకులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో గణతంత్ర వేడుకలు .. మహాత్ములకు ఘన నివాళ్ళు

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని పలు సచివాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మహాత్ములకు ఘనంగా చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. నక్కపల్లి, చినదొడ్డిగల్లు, దేవవరం, వేంపాడు, ఉపమాక, రాజయ్యపేట, గొడిచెర్ల డిఎల్ పురం, పెదతీనార్ల, అమలాపురంతో పాటు పలు సచివాలయాల్లో ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోపిఆర్టీ వెంకట నారాయణల ఆధ్వర్యంలో ఆయాయా కార్యదర్శులు మజ్జి శ్రీనుతోపాటు పలువురు జెండాను ఎగురవేశారు. నక్కపల్లి సచివాలయం వద్ద ఇవో పిఆర్టీ వెంకటనారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ముందుగా మహాత్మ గాంధీ, డా.బి.ఆర్. అంబేద్కర్‌ల చిత్రపటానికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, స్కూల్ చైర్మన్ కర్రి పద్మ, వార్డు సభ్యులు గొడుగుల, బంగార్రాజు, అల్లాడ కొండబాబు, సురేష్, ఎంఇవో డివిడి ప్రసాదు, సామాజిక కార్యకర్త నవర నూకరత్నాల శర్మ, సచివాలయ సిబ్బందిలతో పాటు సర్పంచ్‌లు గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి, కిల్లాడ కృష్ణ, ఏడిద నూకరత్నం, అల్లు పార్వతి, మైలపల్లి శ్రీను, మేరుగు నాగేశ్వరరావు, లొడగల చంద్రరావు, వీసం దేవి, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, పిక్కి అప్పలనర్స, తంగెన కృష్ణ, కొల్నాటి పార్వతి, బుజ్జి, పిఎసిఎస్ పూర్వపు అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, సీనియర్ నాయకులు దేవవరపు వెంకట సత్తియ్య ఉన్నారు.

## వైకాపా కార్యాలయం వద్ద జెండా పండుగ

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ (దక్షిణ నియోజకవర్గపు ఇన్‌చార్జి) చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్ముల త్యాగ ఫలితమే ఈనాడు స్వేచ్ఛా జీవితమని, ఆనాడు వాళ్ళు స్వార్థానికి చోటు ఇచ్చి ఉంటే ఈనాడు మనం ఎక్కడ ఉండేవాళ్ళమోనని, అటువంటి త్యాగమూర్తుల బాటలో ప్రతీ ఒక్కరూ ముందడుగు వేయాలన్నారు. సర్పంచ్ నేతల జయరత్నకుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, ఎంపిటీసీ గంటా తిరుపతిరావు, సామాజిక కార్యకర్త నవర నూకరాజు శర్మ, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావు, స్కూల్ చైర్మన్ కర్రి పద్మ, వార్డు సభ్యులు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, వైకాపా నాయకులు దేవవరపు సత్తియ్య, కొల్నాటి బుజ్జి, ఎల్లేటి సత్యనారాయణ, ముద్దా శ్రీను, వార్డు వాలంటీర్లు (చిన్ని) ఎలిజిబెత్తి రాణి ఉన్నారు.

## టోల్ ప్లాజా వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు కాగిత టోల్‌ప్లాజా వద్ద గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మేనేజర్ చిరంజీవి నాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రపంచంలో భారత దేశానికి ఇంత గుర్తింపు వచ్చిందంటే అది మన మహాత్ముల త్యాగ ఫలితమేనని, వారి స్ఫూర్తితో మన సమాజానికి హద్దులని అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో మనం స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామంటే ఆనాడు వారు చేసిన త్యాగాలేనని ఆ త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు గెడ్డపాలెం సత్యనారాయణ, వివిధ విభాగాల ఇన్‌చార్జిలు ఉన్నారు.

## అట్టహాసంగా మండల కేంద్రంలో గణతంత్ర వేడుకలు.. మహాత్ములకు ఘన నివాళ్ళు

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా మహాత్ముల విగ్రహాలకు, చిత్రపటాలకు పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ నారాయణ రావు, స్టేషన్‌లో ఎస్ఐ శిరీషా తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ శైలజా, ఎపిరెసిడెన్షియల్‌లో ప్రిన్సిపాల్, కేజీబీవిలో ప్రిన్సిపాల్ త్రివేణి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్‌గా బేగం, 50 పడకల ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డా.జనార్ధన్, నక్కపల్లి హైస్కూల్‌లో రాణిలలిత, పుష్యరాగం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇవో ఆర్టీ వెంకట నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్‌లో డిఇ ఆనంద్‌బాబు, నాగభూషణంలతో పాటు పలుచోట్ల ఆయాయా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎండివో కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మాట్లాడుతూ మనం ఎలా నడుచుకోవాలి, మన హక్కులను ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది మన కళ్ళ ముందు ఉంచిన ఈ రాజ్యాంగ దినోత్సవమే గణతంత్ర దినోత్సవమని, ఆ మహాత్ముల త్యాగాలను ఈ సమాజం మరచిపోదన్నారు. పేదరికాన్ని పూర్తిగా పారద్రోలాలని, అందరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి అమోఘమని, ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి జీవించే హక్కు, ధైర్యాన్ని కల్పించారన్నారు. ఉప తహశీల్దార్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు, రీ సర్వే డిటి అశోక్, ఆర్ఇలు శ్రీపాద భాస్కర ప్రసాదు, నర్సింగరావు, పంచాయితీ ఇవో పివిపి రాజశేఖర్, వీఆర్వోలు కామరాజు శ్రీని వాసరావు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్య క్షులు వీసం నానాజీ, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, తంగే కృష్ణ, మేరుగు నాగేశ్వరరావు, కొల్నాటి బుజ్జి, జెడ్పీ హైస్కూల్ చైర్మన్ కర్రి పద్మ, ఎంఇవో డివిడి ప్రసాదు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, పలువురు సిబ్బంది శంకర్, గణేష్, ఆర్‌డబ్ల్యుఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

## దెందుకూరి ఉత్తమ పురస్కారం

### పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు

**నక్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి పలువురు పలుశాఖలకు సంబంధించిన అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భం గా అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లా ఎస్‌సీ శాలినీ, జెసీ కల్పనాకుమారిల చేతుల మీదుగా ప్రసంశా పత్రాలను గురువారం అందుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు, ఇంటిలిజెన్స్ విభాగంలో పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వేచలపు రామకృష్ణ, నక్కపల్లి ఎస్ఐ జి.శిరీషాలతో పాటు సచివాలయాలకు చెందిన నలుగురు ఉద్యోగులకు ఈ ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మండల పరిషత్‌లో ప్రభుత్వ పథకాలు పర్యవేక్షణ, అనుకున్న లక్ష్యాలను సాధించడం, ప్రజలకు నిరంతరం సేవలందించడం గాను ఈ పురస్కారం దక్కిందని, జిల్లా అధికారులకు, కలెక్టర్ రవిపట్టన్ శెట్టిలకు ఎండివో దెందుకూరి సీతారామరాజు కృతజ్ఞతలు తెలిపారు.

**పలువురు అభినందనలు**

ఎండివో సీతారామరాజు, ఎస్ఇ జి.శిరీషలకు మేచలపు రామకృష్ణ ఉత్తమ అధికారులుగా ప్రశంసలు అందుకోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు. ఇటువంటి అధికారులు మండలంలో ఉండడం గర్వంగా ఉందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, జిల్లా వైకాపా నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, గంటా తిరుపతి రావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవింద్, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, గొర్ల నాగఅప్పలరాజు, గొర్ల బాబూరావు, అయినంపూడి సురేష్ శర్మ, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు నూకరాజులు అభినందనలు తెలిపారు.

## స్వేచ్ఛా సమానత్వమే 74 ఏళ్ళ గణతంత్ర దినోత్సవం

గొలుగొండ జనవరి 26, ప్రభాతవార్త



ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా..సమానత్వమైన జీవనం సాగించడంమే 74ఏళ్ళ గణచంత్ర దినోత్సవ మంగా.. ఏందరో మహనుభావులు శ్రమించి రూపొందించన రాజ్యాంగం అమెదించిన రోజు అని తాహశీల్ధార్ జి అనందరావు అన్నారు. మండంలో ఎంపిడిఎ,తాహశీల్ధార్ కార్యాలయం,గొలుగొండ,కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్లు,8 హైస్కూల్లో,పాఠశాలలు,సచివాలయాలు వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిపంచారు. ఈ సందర్భంగా అనందరావు, ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజు, మాట్లాడుతూ రాజ్యాంగం రూపొందించడాని రెండు సంవత్సరాలు 11నెలల18రోజులు కాలం పట్టిందన్నారు. బ్రీటీష్ చట్టాలను కాలరాస్తు భారతదేశ రాజ్యాంగం రూపొందించి నేటికి 74ఏళ్ళు కావస్తుదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు నారాయణరావు,సూర్యనారాయణ,ఎన్‌ఆర్‌జిసి ఇసి రాధిక,కార్యదర్శి రఘరాం,అర్ఐలు నాగరాజు,హరి,విఆర్ఓలు,పాఠశాల ఉపాధ్యాయులు,కస్తూరిభా పాఠశాల విధ్యార్థులు,సర్పంచ్ కసిపల్లి అప్పారావు పాల్గోన్నారు.

## ఆర్ఓఆర్ పట్టాలకై సర్వే ప్రారంభం



గొలుగొండ జనవరి 26, ప్రభాతవార్త

పోడు భూముల హక్కు పత్రాలకై అర్హులైన అబ్ధిదారులు సాగుచేసుకుటున్న అటవీ భూములను రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అదేశాలతో చోద్యం పరిసర ప్రాంతాల్లో ఉన్న సాగుదారులకు పట్టాలు మంజూరుకు సర్వే ప్రారంభించారని వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ అన్నారు. 120మందికి పట్టాలు మంజూరు చేసేందకు సర్వే చినబాబు, ఆర్ఐ నాగరాజు సహయక సిబ్బది సర్వేలో పాల్గోన్నారు. కార్యక్రమ లంలో బిసి కార్పోరేషన్ డైరెక్టర్ బొందల రాజు,వైసిపి గ్రామపార్టీ అధ్యక్షుడు పోతల సత్యనారాయణ,బోడు భూములు సాగుచేసుకుటుంన్న లబ్ధిదారులు పాల్గోన్నారు.

## రాజ్యాంగ పట్టాలను పూర్తిస్ధాయిలో అమలు చేయాలి

గొలుగొండ జనవరి 26,ప్రభాతవార్త



74ఏళ్ళ రాజ్యాంగంలో చీకటి పట్టాలను రూపుమాపి హేతుబద్దంగా పోందుపర్చిన పట్టాలనుపూర్తి స్ధాయిలో అమలు పర్చాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయుకులు జి రాధాకృష్ణ అన్నారు. చోద్యం దలితవాడలో ఉన్న అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి గనతంత్ర దిన్సోవం నిర్వహించారు. స్వేచ్ఛకు సంకోళు ్ళవేసి అర్ధరాత్రి చట్టాలను అడ్డగోలుగా అమలు చేస్తున్న ప్రభుత్వ విదానల్లో మార్చు వచ్చిన నాడే నిజమై గణతంత్ర దినోత్సవం అన్నారు. జిఓ నెంబర్ 1తో స్వేచ్ఛకు సంకెళ్ళువేసి అడ్డగోలు నిబందనలు తీసుకోచ్చి చట్టాలను సమాజంపైకి విసురుతున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్ధుల యువజన నాయకులు పి బాలరాజు,ఎల్ సత్యనారాయణ,బి అప్పలనాయుడుతో పాటు యువత పాల్గోన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర సఫలీకృతం కావాలని సర్వమత ప్రార్ధనలు

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయపార్టీ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో 27న చేపట్టనున్న పాదయాత్ర జైత్ర యాత్ర కావాలని కోరుకుంటు 33వవార్డులో విశాఖపట్నం టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు వి.చక్రవర్తి వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర గవర సామాజిక వర్గం సాధికారికసమితి సభ్యురాలు వి.తిరుమలదేవి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు.దీనిలో భాగంగా వెంకటేశ్వరమెట్టలో గల వెంకటేశ్వరస్వామికి101 కొబ్బరికాయలు సమర్పించి, జగదాంబ జంక్షన్‌లో గల ట్రినిటి లూథరన్‌చర్చిలో ప్రార్ధనలు జరిపించి,ఎస్‌ఆర్‌ఎంటి వద్ద గల దర్గాలోదువ్వ చేయించి నారా లోకేస్ పాతయాత్ర విజయవంతం కావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు సింగంపల్లి మాధవి, గందాసత్య, వార్డుకార్యకర్తలు బి.కె.రమేష్‌రెడ్డి, సూరిశెట్టి శంకర్రావుకోరిబిల్లి ఆదితదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవం

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త



ప్రముఖ సేవాసంస్థ ఎలయన్స్‌క్లబ్ నార్త్‌ఈస్ట్ ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేట మహవిశాఖ నగర పాలక సంస్థ ప్రాధమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సురేష్‌కుమార్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలాలతోనే గణతంత్ర దినోత్సవం ఏర్పడిందన్నారు. గణతంత్ర వేడుకలలో ఎలయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.గాంధీ చేతుల మీదుగా సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సంస్థ అధ్యక్షులు జె.లక్ష్మణరావు, కార్యదర్శి ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, జోన్ ప్రతినిధులు సిహెచ్.కృష్ణమూర్తి, జె.అనూరాధ, సిహెచ్ విశ్వనాధ్ సభ్యులు వరిగాలపండు, అద్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఉత్తమ ప్రతిభ'కు దక్కిన 'ఉత్తమ ప్రశంస'



కొయ్యూరు, జనవరి 26, ప్రభాతవార్త

శ్రమకు తగిన ఫలితం రాకపోదు, ఉత్తమప్రతిభకు తగిన ప్రశంస దక్కకామానదు. ఇది జగమెరిగిన సత్యం, మండలంలో పలువురు అధికారులు,ఉద్యోగులు ఉన్నతాధికారుల చేతులమీదుగా గణతంత్ర దినోత్సవం రోజున ప్రశంసాపత్రాలు అందుకోవడమే ఇందుకు నిదర్శనం. మండలం నుండి తమ తమ శాఖల ద్వారా గురువారం ఉన్నతాధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నవారి వివరాలిలా ఉన్నాయి. మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, కొయ్యూరు ఎపిజివిబి బ్యాంకుమేనేజర్ గంటాసతీష్‌కుమార్, డౌనూరు ఆశ్రమపాఠశాల హెచ్‌డబ్ల్యుఓ కె.హరిదేవు, మండలపరిషత్ ఇఓపిఆర్డీ ఆర్‌పి నాయుడు, కొమ్మిక వెల్ఫేర్ అసిస్టెంటు ఆర్.జగదీష్, బంగారంపేట-1 డిజిటల్‌అసిస్టెంటు కె.ప్రసాద్ జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, ఆయాశాఖల ఉన్నతాధికారుల చేతులమీదుగా వేర్వేరుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

## గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెల్సుకోవాలి

### పోలీస్ కమాండెంట్ హోంగార్డ్స్ రామ్మోహన్

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త



సూర్యాబాగ్‌లో గలపబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్టేట్ చిల్డ్రన్స్ పాపాహోంప్రాంగణంలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పోలీస్‌శాఖ కమాండెంట్ హోంగార్డ్స్‌యు. రామ్మోహన్ విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం సమర్పించారు.అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధసాంస్కృతిక పోటీలలో నిజేతలైన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డి.ఎస్.ప్రకాశరావు, కార్యదర్శి హేమచంద్, కోశాధికారి ఆర్సిజెన్‌కార్యవర్గసభ్యులు, డాక్టర్ బి.కె.స్వామి, కృష్ణారావు ఆచారి, పికే లింగేశ్వరరావు, కైలాష్ పట్నాయక్ హాజరయ్యారు. వీరితోపాటు పాపాహోం విద్యార్ధులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్

7వపేజీ తరువాయి

ఆయన బాటలోనే నడుస్తానని చెప్పారు. మేలైన పశువైద్యాన్ని అందించి పాడి దాణా పశువైద్యాన్ని అందించి పాడి రైతుల వారి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. పాడి రైతులకు ఆరోగ్య సంక్షేమ పధకాల సేవలు అందిస్తూ విశాఖ డెయిరీ ని మరింత అభివృద్ధి పధంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎప్పటిలాగే వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు, పాల పదార్థాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. నూతన చైర్మన్‌కు విశాఖ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్వీ రమణ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సారధ్యంలో మరింత ఉన్నత శిఖరానికి విశాఖ డెయిరీని తీసుకెళ్తారని ఆకాంక్షిస్తూ పుష్ప గుచ్ఛాన్ని అందించారు. అనంతరం ఆనంద్‌కుమార్‌కు పాలక వర్గ సభ్యులు, అధికారులు విశాఖ డెయిరీ వివిధ విభాగాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## గాజువాకలో 45వ లలిత జ్యూయలరీ మార్ట్ ప్రారంభం

7వపేజీ తరువాయి

కిరణ్‌కుమార్ విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తన 50వ షోరూంను సొంతూరు నెల్లూర్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం 45వ షోరూంప్రారంభోత్సవాన్ని పూర్తి చేసుకున్న తరుణంలో 46వ షోరూంను చిత్తూరులో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. దక్షిణ భారత స్వర్ణాభరణాల ప్రేమికులు చూపుతున్న ఆదరణ తన అంకితభావం కలిసి లలితను 50వ షోరూంకు చేరువు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ లలితా జ్యూలరీ అన్ని వర్గాల ప్రజలకు చేరువైందని, ప్రతి ఒక్కరి విశ్వసాన్ని లలితా జ్యూయలరీ చూరగొందన్నారు. అనంతరం గాజువాక బంగారు వర్తకుల సంఘం అధ్యక్షుడు సీతారాం (మణికంఠ జ్యూయలరీస్) కె రాంబాబు, (అంబికా జ్యూయలరీస్)తో పాటు ప్రముఖ వ్యాపార వేత్త కె దివాకర్, భీమా రావు, లక్ష్మిణరావు, దామోదర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో దావోస్‌ను మించిన సదస్సు

7వపేజీ తరువాయి

నాయకులు వారికి నోటికి వచ్చిన విధంగా మాట్లాడటం పరిపాటిగా మారిందన్నారు. దావోస్ కార్యక్రమానికి వెళ్లకపోడానికి మాకు ఉత్సహంలేక బాధ్యత లేక కాదు మా సీఎం ఆదేశాలు మేరకు వెళ్లలేదని దావోస్ వెళ్లి ఆరునెలలు కూడా కాలేదు అని, మరల విశాఖలో అతి పెద్ద సమ్మిట్ నిర్వహించనున్నాం కదా అని తెలిపారన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### ఆటో బోల్తా : ఆరుగురికి తీవ్రగాయాలు

నక్కపల్లి జనవరి 26,ప్రభాతవార్త



మండలంలోని జానకయ్యపేట - సిహెచ్.ఎల్‌పురం రహదారి మార్గంలో గురువారం తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ ఆదమరిస్తే తొమ్మిది మంది ప్రయాణికులు ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. అటువంటిది చాకచక్యంగా అదుపుతప్పిన ఆటో బోల్తాపడటంతో ఆటోలో ఉన్న సామాన్లు పడటంతో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.





వివరాలిలా ఉన్నాయి. పెదతీరనార్ల నుంచి అడ్డురోడ్డుకు బయలుదేరిన ఆటోలో జానకయ్యపేటకు చెందిన కె.లక్ష్మి, ఎరిపల్లి సింహాచలం, జి.అప్పలనర్స, డి.సత్యవతి, కె.మత్తయ్య, కె.దేముడమ్మ (చినతీనార్ల) వీరిని మరో ముగ్గురిని డ్రైవర్ ఆంజి ఎక్కించారు. సిహెచ్‌ఎల్ పురం వద్దకు వచ్చేసరికి మలుపు తిప్పబోయి పక్కనేవున్న చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడటంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బంధువులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శిరీషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగనంపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవం

అగనంపూడి, జనవరి 26,ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ముఖ్యఅతిధిగా సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఉష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్ పి.ఉష, ఎడిసి చైర్మన్ బలిరెడ్డిసత్యనారాయణ, గ్రేటర్ విశాఖ నగర వసిపి నాయకులు నక్క రమణబాబు,జాతిపిత మహాత్మాగాంధీ, భారతరత్న మథర్‌థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మహానుభావులు పోరాటంతో భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చినా, డాక్టర్ అంబేద్కర్ రూపకల్పనచేసిన రాజ్యాంగంతో అన్ని వర్గాలకు స్వేఛ్ఛత సంక్షేమం, హక్కులు కల్పించారు. డాక్టర్లు, నర్సులు,సిబ్బంది సమిష్టి సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి అగనంపూడి ఏరియా ఆసుపత్రికిపేరు ప్రతిష్టలు తీసుకొస్తున్నారని, వంద పడకల వలన అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులను నియమించం జరిగిందన్నారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నూతనజిల్లాలో విభజన వల్ల విశాఖపట్నంజిల్లాలో అగనంపూడిఏరియా ఆసుపత్రికి భవిష్యత్‌లో ప్రాఉమఖ్యత కలుగుతుందన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిసిహెచ్‌ఎస్ డాక్టర్ టి.రమేష్ కిసోర్ ఆర్థోపెడిక్ డాక్టర్ వై.కృష్ణమూర్తి వైద్య శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్నందునందుకు జిల్లాకలెక్టర్ ప్రశంస పత్రాలు అందచసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ గోపికృష్ణ, నర్సింగ్‌సూపర్నెంట్ టి.హేమలక్ష్మి, ఐసిటిఎసి కన్సిలర్ ఎం.రవికుమార్, సీనియర్‌ల్యాబ్ టెక్నీషియన్స్‌పిల్లా రాజశేఖర్, డాక్టర్లు, నర్సులు ఇతర శాఖ ప్రతినిధులు అవుట్‌సోర్సెస్ కార్మికులు పాల్గొన్నారు.అనంతరం విచ్చేసిన వారికి మిఠాయిలు పంచిపెట్టారు.

## అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



అనకాపల్లి, జనవరి 26,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ (పరిపాలన) జాతీయ పతాకావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు,డిఎస్పీలు బి.సునీల్ అనకాపల్లి కె.ప్రవీణ్‌కుమార్ నర్సీపట్నం పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్‌డివిజన్,డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఆర్మ్‌డ్‌రిజర్వ్, ఇన్స్పెక్టర్లు/ ఆర్ఐలు చంద్రశేఖర్‌అప్పలనాయుడు, రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్ ఇతర అధికారులు సిబ ంది పాల్గొన్నారు.అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ మైదానంలో ముందుగా పోలీసుల నుండి జిల్లాకలెక్టర్, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ మైదానంలో జాతీయ జెండాను జిల్లాకలెక్టర్ ఎగురవేసిప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన పరేడ్ వాహనం నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీస్ పరేడ్‌ను పరిశీలించారు. పరేడ్‌కమాండర్ ఆర్ఐ కె.వెంకటరావు ఆధ్వర్యంలో ఆర్ ్డ రిజర్వ్ సిబ్బంది నిర్వహించిన కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వివిధశకటాల ప్రదర్శనలో జిల్లాపోలీస్‌తరుపున మాబ్‌ను కంట్రోల్‌చేసే వజ్ర వాహనం, ఫోక్సో కేసుదర్యాప్తునిమిత్తం దిశా వాహనం, మహిళల, బాలబాలికలకు ఫోక్స, రాగింగ్, ఈవ్ టీజింగ్ సంబంధిత చట్టాలపై అవగాహనకల్పించడం కోసం ప్రచార వహనం ద్వారా వీడియోలు ప్రదర్శించే వాహనాలుపాల్గొన్నాయి. జాతీయ మైక్యతనుచాటేలా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్ధులు, కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్‌లకువిధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మొత్తం 43 మందికి జిల్లాఎస్పీ గౌతమి శాలి సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందచేసారు.

### ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు

నర్సీపట్నం సబ్‌డివిజన్ ఇన్‌ర్జి డిఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, దిశాడిఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఆర్ మ్డ రిజర్వ్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు,ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్‌గపూర్, పాయకరావుపేట, ఎస్‌హెచ్ఓ ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై సబ్బవరం ఎల్.సురేష్,ఎస్సై నక్కపల్లిజి.శిరీష,జిల్లా పోలీస్‌కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి.శేషయ్య, జూనియర్ అసిస్టెర్ పి.సన్యాసమ్మ, అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జికోర్టు అనకాపల్లిపబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.త్రినాధరావు, 32 మంది పోలీస్ అధికారులకు ప్రశంసాపత్రాలు అందచేసారు.

## గణతంత్ర దినోత్సవ జాతీయ పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, జనవరి 26 ,ప్రభాతవార్త



జిల్లా ఏర్పడిన తరావ్త తొలిసిరాగా జరిగిన గణతంత్ర దినోత్సవ సభలో జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీస్‌ల వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ74 సంవత్సరాల క్రితం ఇదేరోజున మన రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకున్నామన్నారుఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పద్మశ్రీ అవార్డు పొందిన చింతలపాటి వెంకటపతిరాజును సన్మానించారు. తర్వాత వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంసస్కృతిక కార్యక్రమాలనుప్రదర్శించారు. అనంతరం వివిధ శాఖలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తున్నశకటాలు అందరినీ అలరించాయి. ఆపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు.

## ఆగని మరణమృదంగం.. మరొకరిని మింగేసిన జలపాతం

### 'గాదిగుమ్మి'వద్ద రక్షణచర్యలు శూన్యం - పట్టని అధికారగణం

కొయ్యూరు, జనవరి 26, ప్రభాతవార్త



చూడ్డానికి అందంగా, ఆహ్లాదంగా కనిపించే 'అందాలరాక్షసి' మండలంలోని గాడిగుమ్మి జలపాతం మరొకరిని పొట్టనపెట్టుకుంది. ఈ జతపాతం వద్ద మరణమృదంగం కొనసాగుతూనే ఉంది. అయినా స్థానికనాయకులు, ఉన్నతాధికారులు జలపాతంవద్ద రక్షణచర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు సర్వత్రా వినబడుతున్నాయి. ఇప్పటికే ఈ జలపాతం వీక్షించడానికివచ్చిన సుమారు 40మంది వరకు పర్యాటకులు మృత్యువాతపడిన విషయం విధితమే. తాజాగా గురువారం విశాఖపట్నం వేపగుంట దగ్గరలోని పురుషోత్తమపురంనకు చెందిన మంతెన సుబ్బరాజు(50) గాదిగుమ్మిలో గల్లంతై వికతజీవిగా తేలారు. ఓ వివాహానికికని బుధవారంరాత్రి భార్య శిరీష, స్నేహితుడు శివశంకర్, పిల్లలు లాస్య,కార్తీక్‌లతో వచ్చిన సుబ్బరాజు గతంలో నర్సీపట్నం పాలిటెక్నిక్‌లో విద్యాభ్యాసంచేసి ఉన్నందున గాదిగుమ్మి జలపాతంగూర్చి తెలిసి, కుటుంబంతోసహా గురువారం జలపాతంవద్దకు వచ్చారు. జలపాతం వద్ద కుటుంబంతోసహా ఫోటోలు తీసుకుంటూ, ఆనందంపొందుతూనే ప్రమాదవుశాత్తూ జలపాతంలో పడిపోయి గల్లంతయ్యారు. కుటుంబీకులు,స్నేహితుడు చూస్తుండగానే సుబ్బరాజు గల్లంతవడం వారిని తీవ్రవిషాధానికి గురిచేస్తోంది. విషయం దావాలంగా వ్యాపించడంతో కొయ్యూరు ఎస్ఐ రాజారావు తనసిబ్బందితో సంఘటనాస్థలంవద్దకు చేరుకుని మృతదేహంకోసం గాలింపుచర్యలు చేపట్టగా సుబ్బరాజు మృతదేహం బయటపడింది. ఈ విషయమై కేసు నమోదుచేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం నర్సీపట్నం తరలించారు. బాధిత కుటుంబం తీవ్రంగా విలపిస్తుంటే వారిని ఓదార్చడం ఎవరితరం కాకపోయింది. ఇదిలా ఉండగా జలపాతంవద్ద ఉన్న పనుకును బ్లాస్ట్ చేయడంలేదా? ఇనుపకంచెను అమర్చినాసరే, అలాగే పనుకువద్ద కాంక్రీటుతో పూడ్చినా పర్యాటకులకు ప్రాణాపాయం ఉండకపోవచ్చు. కాని గతంలో రక్షణచర్యలు చేపట్టిన ఉన్నతాధికారులు అర్ధాంతరంగా ఆపేసారు. ఇక మండలంలో వైసిపి,టిడిపి,జనసేన, బిజెపి,సిపిఐ, సిపిఎం ఇలా ఎంతోమంది నేతలున్నప్పటికీ వీరు ఏమాత్రం ఈ జలపాతంవద్ద రక్షణచర్యలుగూర్చి పట్టించుకున్న దాఖలాలులేవు. ఇలాగే ఉంటే మరికొంతమంది జలపాతానికి బలయ్యేప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## హక్కుకోరేవారు బాధ్యత స్వీకరిస్తారు.. తప్పించుకోరు

### టిడిపి సీనియర్ నేతలపై టిడిపినేత చల్లంగి లక్ష్మణరావు సెటైర్

కొయ్యూరు/చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



కుటుంబంలోనైనా, ఏ వ్యవస్థలోనైనా , పార్టీలోనైనా హక్కుకోరావారు ఖచ్చితంగా బాధ్యతకూడా స్వీకరించాల్సి ఉంటుందని, తప్పించుకుతిరగడం సమంజసంకాదని, పాడేరుటిడిపిలో సీనియర్లమని చెప్పుకుంటున్న కొందరునేతలు పార్టీకార్యక్రమాల నిర్వహణలో ఎటువంటి బాధ్యతతీసుకోకుండానే పదవులకుమాత్రం వెంపర్లాడుతున్నారని టిడిపిసీనియర్‌నేత చల్లంగిలక్ష్మణరావు ఎద్దేవాచేసారు. మాజీఎమ్మెల్యే, టిడిపినియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరిని ఉద్దేశించి టిడిపినేతలు మాజీమంత్రి మణికుమారి, బొర్రానాగరాజు, వంజంగికాంతమ్మ, బొర్రా విజయరాణి, ఎంవివిప్రసాద్, కొట్టగుల్లిసుబ్బారావు విమర్శలు గుప్పించడంపై గురువారం ఆదేపార్టీ సీనియర్‌నేత చల్లంగి లక్ష్మణరావు ఇలా ప్రతిస్పందించారు. పార్టీఅధిష్టానం అప్పటించిన ఏ కార్యక్రమమైనా గిడ్డిఈశ్వరి తన భుజస్కందాలపై వేసుకుని విజయవంతం చేస్తున్నారని, ఈ కార్యక్రమాలకై ముందుగా సమాచారమిచ్చినా సీనియర్‌నేతలని చెప్పుకుంటున్న కొంతమంది మాత్రం బాధ్యతపడాల్సి వస్తుందని తప్పించుకుతిరుగుతున్నారన్నారని ఎద్దేవా చేసారు. ఫోటోలకు ఫోజులిస్తే చాలదని, కార్యకర్తల, ప్రజలకష్టాలో బాధ్యతగా పాలుపంచుకోవాలని చురక అంటించారు. పార్టీలో ఆ ఐదారుగురే సీనియర్లుకాదని, తనలాంటి చాలామంది ఉన్నామని, తామంతా కార్యకర్తల అభీష్టంమేరకు, అధిష్టానం ఆదేశంమేరకు పార్టీకార్యక్రమాల్లో గిడ్డిఈశ్వరితో కలిసిముందుకు సాగుతున్నామని, రాష్ట్రంలోనూ,పాడేరులోనూ టిడిపిగెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని చల్లంగిలక్ష్మణరావు పునరుద్ఘాటించారు. విమర్శలుమాని కలిసిపనిచేద్దామని ఆయన సీనియర్లకు పిలుపునిచ్చారు.

## రాజ్యాంగం అమలుతోనే దేశంలో సమానత్వం

### మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం



కొయ్యూరు, జనవరి 26, ప్రభాతవార్త

భారతదేశంలో రాజ్యాంగం అమలుతోనే దేశంలో సమానత్వం వచ్చిందని, దేశపురోగతికి రాజ్యాంగం ఎంతో ఉపకరించిందని, అటువంటి రాజ్యాంగం అమలులోనికివచ్చిన రోజును గణతంత్రదినోత్సవంగా జరుపకోవడం ఎంతో ఆనందదాయకమని ఎంపిపి బడుగురమేష్, పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం 74 గణతంత్ర దినోత్సం సంధర్భంగా మండలంలోని మండల పరిషత్, తహశీల్దార్, పోలీసుస్టేషన్, జిసిసి, ఐసిడిఎస్, ఫారెస్టు తదితర ప్రభుత్వ కార్యాలయాలవద్దనూ, అలాగే ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలవద్దనూ, వివిధ గ్రామసచివాలయాల్లోనూ జాతీయ జెండాను అవిష్కరించి గణతంత్రదినం యొక్క ప్రాముఖ్యతను మరోసారి నెమరువేసుకున్నారు. ఇందులోభాగంగా మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బడుగురమేష్, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోడంనాయుడు,వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, సర్పంచ్ పీటాసింహాచలం, పలువురు అధికారులు గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు. కొయ్యూరులో సర్పంచ్ మాకాడబాలరాజు, పలువురు ఉపాధ్యాయులు, నేతలు గణతంత్రదినోత్సవంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు, సచివాలయాల్లో జెండావిష్కరణ గావించారు.

## ఉత్తమ ఆర్డీఓగా వి.జయప్రకాష్

అగనంపూడి, జనవరి 26 ,ప్రభాతవార్త



గణతంత్ర వేడుకల్లో భాగంగా పలు శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులను జిల్లాకలెక్టర్ అందచేసారు. దీనిలో భాగంగాగాజువాక ఉత్తమ ఆర్డీఓగా వి.జయప్రకాష్ ఎంపిచేసారు.ఈ అవార్డును విశాఖపట్నం జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఆర్డీఓ అవార్డును వి.జయప్రకాష్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాకలెక్టర్, జాయింట్‌కలెక్టర్, విశాఖజిల్లా సిపి, రవాణాశ్శాఖ డిటిసి జిల్లాలో పలు ఆర్డీఓలు తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా మధుర గీతాలు

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త



శారదా స్వర సంగమం ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్‌హాల్లో 'నా పాట పంచామృతం' పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రావ్యంగా సాగాయి. ఈ సందర్భంగా గాయకుడు భయ్యా శ్రీనివాస్ పాడిన జననీ జన్మభూమిచ్చా, లోకేష్, రమణి పాడి నిన్న నువ్వు నాకెంత దూరం, రాము, సత్యశ్రీ పాడిన రేపంఇరూపంకంటి, ఎస్ఎస్ఎన్ రాజు లయ పాడిన అందాల ఆటబొమ్మా, వెంకటేష్ సాత్విక పాడిన ఇవ్వాలి ఇవ్వాలి, సూర్యప్రభ పాడినఅలిగిన వేళనే చూడాలి, టీచర్ రాజు పాడిన నా పాట పంచామృతం పాటలు అందరిని అలరించాయి. కీబోర్డుపై సోమేష్, ప్యాడ్స నాని, కాంగో పైడిరాజు చక్కని సంగీత సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సన్‌మూర్తి, చెన్నా తిరుమలరావు, శ్యామ్‌సుందర్,శారద,జెఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి : ఎస్పీ



**విజయనగరం క్రైం, జనవరి 26 ప్రభాతవార్త :**
జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ జీవితంలో మనం ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రతీ భారతీయ పౌరునికి రాజ్యాంగం కొన్ని హక్కులను, బాధ్యతగా వ్యవహరించేందుకు కొన్ని ప్రత్యేక విధులను అందించిందన్నారు. ప్రతీ విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతీ విషయంపై ఆలోచన చేసి, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆలపించిన జాతీయ గీతాలు, దేశభక్తి పెంపొందించే విధంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆహుతులను ఎంతగానో అలరించాయి. జాతీయ నాయకుల వేషధారణలో వచ్చిన విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఎం.దీపిక కాసేపు ముచ్చటించి, చాక్లెట్స్, బిస్కెట్‌లను పంచారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం. ఎం. సోల్మన్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ సిఐ జి.రాంబాబు, ఆర్.బి.రమణమూర్తి, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ, నారాయణరావు, పాఠశాల ప్రిన్సిపాల్ పి. సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, దంతేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవజీవన్ హాస్టల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**సాలూరు, జనవరి 26 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ ప్రభుత్వం జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ ఆర్గనైజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండా ను ఆవిష్క రించి ఆశ్రమ విద్యార్థిని విద్యార్థులు అంతా భారతమాత గొప్పతనంపై పాటలు పాడి సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు. అనంతరం ఆర్గనైజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ జనవరి 26 భారతదేశానికి ముఖ్యమైన రోజు అని ఎన్నోఏళ్లుగా బ్రిటిష్ పాలనలో మగ్గిన భారతదేశంలోకి 1947 ఆగస్టు 14న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అయినప్పటికీ కొన్నేళ్లుగా బ్రిటిష్ రాజ్యాంగం కొనసాగిందని, మనకు ప్రత్యేక రాజ్యాంగం కావాలని నిర్ణయించి 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చి గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందన్నారు. నవజీవన్ హాస్టల్ సిబ్బంది జయంతీ, పార్వతీ, లక్ష్మీ విద్యార్థులు పండు, నిత్య, లావణ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి



**శృంగవరపుకోట, జనవరి 26 ప్రభాతవార్త :**
లోకేష్ బాబు నిర్వహిస్తున్న 400 రోజులు, 4000 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం కావాలని అందుకు అందరం సమీష్టిగా కృషి చేయాలని ఎస్.కోట నియోజకవర్గ ఐటిడిపి, ఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, డెక్కా ఈశ్వరరావు, వాకాడ బాలేశ్వర్ భరత్ తెలిపారు. గురువారం ఎస్.కోట దుర్గాదేవి అమ్మ వారి ఆలయంలో ముందుగా లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచనలు మేరకు లోకేష్ బాబు పాదయాత్రకు సంబంధించి 400 రోజులు కూడా మూడు విభజన విభాగాలు, గ్రామ కమిటీలను అనుసంధానం చేసుకుని పాదయాత్ర విశేషాలను ఎప్పటికప్పుడు నియోజకవర్గ చిట్టచివరి గ్రామలు వరకు తీసుకువెళ్ళి కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.అలాగే గ్రామ కమిటీ విశేషాలను ఇన్ ఛార్జ్ కోళ్ల లలిత కుమారి దృష్టికి తీసుకువెళ్లి అనంతరం ఆమె ద్వారా లోకేష్ బాబుకు అందజేయడం జరుగుతుందన్నారు.ఇన్ చార్జ్ కోళ్ల లలిత కుమారి సూచనల మేరకు కార్యచరణ రూపొందించామని తెలిపారు. మొత్తం మీద లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేసేందుకు యువత ఎంతో ఆశతో ఎదురు చూస్తుందని అందుకు అందరం కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం టీడీపీ పార్టీ అధ్యక్షుడు జిఎస్ నాయుడు,కార్యవర్గ సభ్యులు జి.గణేష్, కె.సత్యనారాయణ, కోళ్ల భూపాల్ నాయుడు,బి.రమేష్, కె.పవన్,నవీన్, శ్రీనాథ్, కొండలరావు, గోపి,శివాజీ, బంగారునాయుడు, జగదీష్, పైడిరాజు, రాజేంద్ర,శంకర్, రవి, మోహన్, మణికంఠ, యువత పాల్గొన్నారు.

# పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయనగరం క్రైం, జనవరి 26 ప్రభాత వార్త :**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎఆర్అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్ ముఖ్య అతిధిగా హాజరై, జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎఆర్ అదనపు ఎస్పీ పోలీసు అధికారులకు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, డిపిఓ ఎఓ వెంకటరమణ, కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకర్, కామేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ తహశీల్దార్‌గా రాజశేఖర్



**పాచిపెంట, జనవరి 26 ప్రభాతవార్త :**
గణతంత్ర వేడుకల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదగా పాచిపెంట తహశీల్దార్ రాజశేఖర్ ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డును అందుకున్నారు. పాచిపెంట మండల తహశీల్దార్‌గా పనిచేసిన కొద్ది నెలల్లో ఆయనకు అవార్డు దక్కడం ఆనందదాయకమని ఆర్ఐ రామచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ సిబ్బంది తెలియజేశారు. ముందుగా గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల గొప్పతనాన్ని కొనియాడారు.

# నెల్లిమర్ల ఎస్ఐకు ఉత్తమ అధికారి అవార్డు



**నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. విజయనగరంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్ఐ నారాయణరావుకు ఈ అవార్డును కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జిల్లా ఎస్పి దీపికా ఎం.పాటిల్ తదితరుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఐబి జిల్లా అదనపు ఎస్పి అస్మా ఫర్హీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ రావును భోగాపురం సిఐ కెకెవి విజయానాథ్, పలువురు ప్రజా ప్రతినిధులు, సహచర ఎస్ఐలు, ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

# బెస్ట్ వెలుగు మహిళా మండలి సమాఖ్య సీసీగా తిరుపతిరావు



**గరుగుబిల్లి, జనవరి 26 ప్రభాతవార్త :**
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గరుగుబిల్లి మండలం నుంచి బెస్ట్ వెలుగు మహిళా మండలి సమాఖ్య సీసీఆ చందాన తిరుపతిరావు ఎంపికయ్యారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నిశాంత్‌కుమార్ చేతులు మీదుగా సీసీ తిరుపతిరావుకి అవార్డు అందించి, అబినందించారు. అవార్డు అందుకున్న సీసీని గరుగుబిల్లి మండలి అధికారులు, వెలుగు సిబ్బంది అభినందించారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

## జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జీఎస్ఆర్ కాంప్లెక్స్ లో గురాన అయ్యలు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ స్వేచ్ఛాయుత భారతంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువకావాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా ప్రజలందరూ బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణకు ఒక్కసారి అవకాశమిస్తే అప్పులు లేని రాష్ట్రంగా ఆర్థిక పురోగతి సాధిస్తామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒక్కసారి జనసేన వైపు చూస్తే, వ్యవస్థలను బలోపేతం చేసి, రాష్ట్రానికి ఆర్థిక పురోగతిని తీసుకొస్తామన్నారు. పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా జనసేన కార్యకర్తలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఏది కావాలో అది తెలుసుకుని ప్రభుత్వం అమలుచేసేలా ఒత్తిడి తేవడంలో జనసేన కార్యకర్తలు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, జన సైనికులు ఎంటి రాజేష్, రవి పట్నాయక్, పవన్ కుమార్, అభిలాష్, అయ్యప్ప, తేజ, కౌశిక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 26 ప్రభాతవార్త :**
నగరపాలకసంస్థ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతకాన్ని కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులను ఏ విధంగా స్వీకరిస్తామో బాధ్యతలను కూడా అదేరీతిలో నిర్వహించాల్సిన అవసరముందన్నారు. నగరంలో సంపూర్ణ పారిశుద్ధ్యం, నగర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ పి.అమ్మాజీ రావు, కార్పొరేటర్లు అల్తి సత్యకుమారి, కనకల నాగవల్లి, పొట్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గాయత్రీ పీఠంలో ప్రత్యేక పూజలు



**కురుపాం, జనవరి 26 ప్రభాతవార్త :**
సాధనిక మతా భగవతీ దేవి గాయత్రి శక్తి పీఠంలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పంచకుండీల గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు గాయత్రీ అరాధకులకు గాయత్రీ దీక్షలు చేయించారు. కురుపాం చుట్టు పక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో గాయత్రీ ఆరాధకులు వసంత పంచమి వేడుకలలో భాగం పంచుకున్నారు. 800 భక్తులకు అన్నప్రసాదాలను సమకూర్చారు. స్థానిక పరివార్ ఆదినారాయణ, శంకరరావు, సత్యనారాయణ, సావిత్రమ్మ, మహేష్, వాసుదేవరావు, వెంకటరమణల ఆధ్వర్యంలో కార్యక్రమం జయప్రదంగా నిర్వహించారు.

# మురిసిన మువ్వన్నెల.. రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**గరివిడి, జనవరి 26 ప్రభాతవార్త :**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గరివిడిలో గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలు, ఇతర సముదాయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. గరివిడి తహశీల్దార్ కార్యాలయం వద్ద హెచ్‌డిటి బి.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, జాతీయ జెండాను కార్యాలయం వద్ద ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎ.ఎం.సీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు పాల్గొని గణతంత్రదినోత్సవ ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ అవంతీస్ సెయింట్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, ఎ.ఓ. జి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొనగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఎస్.డి.ఎస్, ఎస్.ఆర్.జె కళాశాలల వద్ద ఫేకర్ డి.జి.ఎం టి.కమలాకరరావు జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి ఆయన గౌరవవందనాలను స్వీకరించారు. ఎన్.సి.సి క్యాడెట్లు విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. తాటిగూడ ఉన్నత పాఠశాల వద్ద హెచ్.ఎం.పి.రామారావు జెండాను ఆవిష్కరించగా డిఎసిస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు, ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లను అబ్బురపరిచాయి. ఫేకర్ పాఠశాల వద్ద ఫేకర్ సిఈ ఎం.ఎస్.ఎస్.శర్మ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు దశావతారాన్ని దశావతరాన్ని ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వికలాంగ విద్యార్థులకు శర్మ రామకృష్ణ, కమలాకరరావు అభినందించి జ్ఞాపికలను అందజేశారు. గరివిడి పెన్షనర్ల సంఘ భవనం వద్ద సంఘ అధ్యక్షుడు యజ్జపురపు సత్యం జెండా ఆవిష్కరించగా ప్రతినిధులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్



**పాచిపెంట, జనవరి 26 ప్రభాతవార్త :**
సామాజికవేత్త, న్యాయవాది, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిపి బి.ప్రమీల గురువారం ప్రారంభించారు. 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని అందరూ కలిసి ఆయనకు ముందుగా నివాళులు అర్పించారు. కొత్తగా స్థాపించిన ఆయన విగ్రహానికి పూల దండలు వేసి ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం కార్యాలయం ముందు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ కొరప్రజన్ని సింహచలం , ఎ.ఓ ఉమామహేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయనగరం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ద్వారపూడి పంచాయితీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయితీ కార్యదర్శి కె.శ్రీకాంత్ మెదట జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మన దేశం సర్వ సత్తాక, సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన రోజని,బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన బారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని అన్నారు. సుసంపన్నమైన మన వారసత్వ సంపదను కాపాడుకుంటూ, భావితరాలకు మంచి వారసత్వ సంపదను, సర్యావరణాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యజ్జల ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ వెన్ను శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు రామోలు అప్పలనాయుడు, అల్లి సూరిబాబు, మూడడ్ల సూరిబాబు, మజ్జి అప్పలరాజు, రామోలు గౌరినాయుడు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 27 జనవరి 2023

# సమాజాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ సూర్యకుమారి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- శకటాలతో ప్రభుత్వ శాఖల ప్రగతి ప్రదర్శన
- ఉత్తమ సేవలకు ప్రశంసలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
సమాజాభివృద్దికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ముఖ్య అతిధిగా హాజరై, పతాకావిష్కరణ చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర వేడుకల కవాతును తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమ ప్రసంగంలో జిల్లా ప్రగతికి చేస్తున్న కృషిని వివరించారు. చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత దిశగా తీసుకువెళ్తున్నామని చెప్పారు. సఖి గ్రూపులను ఏర్పాటు చేసి, 9 నుంచి 21 ఏళ్ల మధ్య వయసున్న బాలికలు, మహిళలకు వివిధ అంశాలపట్ల అవగాహన కల్పించి, చైతన్యవంతం చేస్తున్నామన్నారు. కొత్తగా వివాహం అయిన వారిచేత సఖి గ్రూపులను ఏర్పాటు చేసి, అవగాహన చేస్తున్నామన్నారు. సామాజిక దురాచారాలను, బాల్య వివాహాలను అరికట్టడంలో ఈ సఖి గ్రూపులు చురుకైన పాత్రను పోషిస్తున్నాయని చెప్పారు. జిల్లాలో అర్హత గల ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని, చిరుధాన్యాల సాగును, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం క్రింద, జిల్లాలో ఇప్పటివరకు 179 గ్రామాల్లో 84,327 ఎకరాల భూమిని సర్వే చేయడం జరిగిందని చెప్పారు. పలు జాతీయ, రాష్ట్రస్థాయి ప్రాజెక్టుల కోసం భూసేకరణ పూర్తి చేయడంలో ఇతర జిల్లాలకు మన జిల్లా ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. మహాకవి గురజాడ అప్పారావు రచనల స్ఫూర్తితో సమాజాభివృద్దికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**వైవిధ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు :**
ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వైవిధ్యంగా నిలిచాయి. సినీ గీతలు కాకుండా దేశ భక్తి పై ప్రత్యేకంగా కంపోజ్ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. రీసర్వే, సఖి బృందాలు, ఫామిలీ ఫ్యజిసియన్, అవయదనం, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్‌లపై ప్రదర్శించిన ప్రత్యేక స్కిట్లు సందేశాత్మకంగా ఉన్నాయి.

**ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన :**
వివిధ ప్రభుత్వ శాఖలు శకటాల ద్వారా తమ ప్రగతిని వివరించారు. వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, మెడికల్ కాలేజ్, విద్యా, హౌసింగ్, భూ సేకరణ, చిట్టి గురువులు, కాలుష్య నియంత్రణ, ఫిష్ ఆంధ్ర శకటాలు ఆకట్టుకున్నాయి. మెప్మా, ఐసిడిఎస్, ఫిష్ ఆంధ్ర, మార్కుఫెడ్, ప్రకృతి వ్యవసాయం, అటవీ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన స్టాల్స్ ఆకర్షణీయంగా నిలిచాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను బహూకరించారు. ఈ వేడుకల్లో ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి, ఎస్పీ దీపిక, జెసి మయూర్ అశోక్, డిఆర్ఓ గణపతిరావు, ఆర్‌డిఓ సూర్యకళ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మక్కువ, జనవరి 26 ప్రభాతవార్త :**
మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని సచివాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేసి వందన సమర్పన చేశారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మరిపారమ్మ జండా ఎగరవేసి వందన సమర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవకుమార్, తాసిల్దార్ సూర్యనారాయణ, వైసీపీ నాయకులు రంగునాయుడు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలవలసలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**గుర్ల, జనవరి 26 ప్రభాతవార్త :**
మండలంలో పాలవలస గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, గ్రామ వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, అప్పలనాయుడు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**గజపతినగరం, జనవరి 26 ప్రభాతవార్త :**
మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.కిషోర్ కుమార్ పతాకావిష్కరణ చేయగా, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, బెల్లాన త్రినాధరావు, పప్పు సుదర్శన్ పాల్గొన్నారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో మరడాన అరుణ కుమారి, సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఎల్ .అప్పలనాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ గంగరాజు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి గౌర్నాయుడు, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బూసినాయుడు పతాకావిష్కరణ చేశారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**మెరకముడిదాం, జనవరి 26 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన మెరకముడిదాం మండల కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ కార్యాలయ ఆవరణలో పతాకా విష్కరణ చేశారు. అదేవిదంగా మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ రత్నాకుమార్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పత్రీ సచివాలయం నుంచి ముగ్గురిని ఎంపిక చేసే వారి అందించిన సేవలకు గాను బహుమతి ప్రదానంతో పాటు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాడ్డి కృష్ణవేని, మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

### కలెక్టర్ చేతుల మీదుగా
## ప్రశంసా పత్రం అందుకున్న కమిషనర్



**సాలూరు, జనవరి 26 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ మున్సిపల్ కమీషనర్ హనుమంత్ శంకరరావు అందించిన సేవకులుగాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లాలో ఘనంగా నిర్వహించిన 74 వ గణతం త్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా మున్సిపల్ కమీషనర్ శంకర్రావు ఉత్తమ సేవల కుగాను ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. అనంతరం స్థానిక విలేకరులతో కమీషనర్ మాట్లాడుతూ విధుల్లో భాగంగా తను చేసిన ఉత్తమ సేవలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషంగా ఉం దన్నారు. పట్టణ అభివృద్ధి కి మరిన్ని సేవలు అందించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సైనిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు



**విజయనగరం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:** విజయనగరం మండలం కోరుకొండ సైనిక పాఠశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ కల్నల్ అరుణ్ కులకర్ణి జాతీయ జెండా ఎగురవేసి ఎన్ సిసి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలతో పాటు 54వ ఉత్తీర్ణత పరేడ్‌లు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కల్నల్ అరుణ్ ఎం.కులకర్ణి ముఖ్య అతిథిగా హాజర య్యారు. యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, యుద్ధ వీరులకు నివాళులర్పించారు. అనంతరం 450 మంది ఎన్‌సిసి క్యాడెట్‌లు పాల్గొన్న ఆకట్టుకునే సెరిమోనియల్ పరేడ్‌ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో డ్రిల్‌లో బెస్ట్‌గా నిలిచిన క్యాడెట్‌లకు అవార్డులను అందజేశారు. అలాగే సంస్థకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సిబ్బందికి ప్రశంసాపత్రాలు, నగదు పురస్కా రాలు అందజేశారు. డ్రిల్, టర్న్ అవుట్ ఉన్నత ప్రమాణాలతో చాలా ఆకట్టుకునే అద్భుతమైన పరేడ్‌ను నిర్వహించినందుకు క్యాడెట్‌లు సిబ్బందిని అభినందించారు. ఏడేళ్ల శిక్షణను విజయ వంతంగా పూర్తిచేసి ఉత్తీర్ణులైన క్యాడెట్లందరికీ ఇది చిరస్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు. పాఠశాల వారి కోసం బలమైన పునాదిని నిర్మించిందని, క్యాడెట్‌లు జీవితంలోని సవాళ్లను సులభంగా ఎదుర్కొంటారని మరియు జీవితంలోని వివిధ రంగాలలో విజయవంతమైన నాయకులుగా తమను తాము తీర్చిదిద్దుకోగలరని తనకు చాలా నమ్మకం ఉందని ఆయన అన్నారు. రాబోయే సంవత్స రాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడే క్రమశిక్షణలో ఉన్నత ప్రమాణాలు పాటించాలని ఆయన వారికి సూచించారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాలి



**శృంగవరపుకోట, జనవరి 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగను ప్రతీఒక్కరూ గౌరవించాలని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనువాస రావు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని ఆనాటి నుంచి దేశం ప్రజాతంత్ర పరిపాలన ఆవిర్భావించిందన్నారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,ఎస్ కోట వైస్ఎంపీపీ సుధారాజులు ఎస్ కోట దేవీబొమ్మ జంక్షన్ వద్ద నున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా స్వాతంత్ర్య కోసం పోరాడిన యోధులను స్మరించుకున్నారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్, మున్సిఫ్ కోర్టు, ప్రభుత్వ ఆసుపత్రి, ఎక్సైజ్, ఫైర్ స్టేషన్, అటవీశాఖ, ఆర్టీసీ కార్యాలయాలు, కిల్తంపాలెం నవోదయ విద్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు వద్ద గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసి వెంకటలక్ష్మి, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో శ్రీనువాసరావు, కోర్టు జడ్జి సబ్బవరపు వాణీ, ఆశుపత్రి సూపరెండెంట్ సత్యశేఖర్, సీఐ సింహాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త :** నెల్లిమర్ల మండలంలో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.గిరిబాల జాతీయ పతాకా విష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కెవి రమణరాజు, సెంచూరియన్ యూనివర్శిటీ వద్ద వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి.నారాయణరావు, సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ,సతివాడ జెటిఎన్ఎం కళాశాల వద్ద సత్యం నాయుడు ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ పాల్గొన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్.ఎస్.వర్మ పాల్గొన్నారు. నెల్లిమర్ల నగరపంచాయితీ కార్యాలయం వద్ద కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారు కొండ వెంకటకృష్ణారావు, సచివాలయాల కన్వీనర్ మజ్జి గణేష్, కౌన్సిలర్లు, టిడిపి నాయకుడు లెంక అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనా ప్రసాద్‌తో పాటు కౌన్సిలర్ జనా సంధ్యారాణి, కన్వీనర్ జనా రమణమ్మ, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. జరజాపుపేటలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు పతాకావిష్కరణ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఉషారాణి, జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకుల కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కె.బి.బి.రావు పతాకావిష్కరణ చేశారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**సంతకవిటి, జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలో గురువారం గణతంత్రదినోత్సవం సందర్భంగా శ్రీహరి నాయుడుపేట గ్రామంలో ఆజాద్ కా అమృత్సవ్‌లో భాగంగా చెరువు చుట్టూ మొక్కలు వేయడం జరిగింది. అక్కడ పంచాయతీ ఎంపీటీసీ గండేటి కేసరినాయుడు జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జెండా ఆవిష్కరించారు. అలాగే పిలలకు రిపబ్లిక్ డే సందర్భంగా ఆటల పోటీ పెట్టడం జరిగింది. పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే జిఎంఆర్ వారు కూడా పిల్లలకు పోటీలు పెట్టడం జరిగింది. గెలుపొందిన వారికి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ప్రకాష్‌రావు ప్రదానోపాధ్యాయులు ప్రసాద్‌రావు జిఎంఆర్ అంటే అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ట్‌సిటీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**విజయనగరం, కలెక్టరేట్, జనవరి 26 ప్రభాతవార్త :** పోర్ట్‌సిటీ పాఠశాలలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు దేశభక్తిని తెలియజేసే నృత్యాన్ని ప్రదర్శిం చారు. విద్యార్థులు గణతంత్రదినోత్సవాన్ని గురించి తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో వివరిం చారు. ఇంగ్లీషు ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో బంగారు పతకాలు పొందిన విద్యార్థులకు, నేషనల్ డ్రాయింగ్ పోటీల్లో బంగారు, కాంస్య, రజత పతకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడే విధానంపై దీనికి కృషి చేసిన వారి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రేయినాఖాన్ డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయంతం చేశారు.

## వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చీపురుపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలు గురు వారం మండలంలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకటనర్సమ్మ, సర్పంచ్ సుధారాణి, వైసీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లన వంశీకృష్ణ పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మామిడిపల్లి సురేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కె రామకృష్ణ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవీ, సచివాలయ కన్వీనర్ల మండల కోఆర్డినేటర్ సువ్వాడ అప్పలనాయుడు, కోరుకొండ దాలయ్య, గెరిడీ రామదాసు, కొసిరెడ్డి రమణ, ముళ్ళు పైడిరాజు, టెలికం బోర్డు మెంబెర్ ఇప్పిలి తిరుమల, యాదవ సంఘం అధ్యక్షుడు బొంతు తిరుపతి యాదవ్, వార్డు మెంబెర్లు అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ లో సి ఐ సంజీవరావు, ఎస్ ఐ ఆరంగి సన్యాసి నాయుడు, సిబ్బంది ఆధ్వర్యంలో పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని అన్ని పంచాయితీ కార్యాలయాలు, పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## కార్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**కురుపాం, జనవరి 26 ప్రభాతవార్త :** కురుపాంలో పలు కార్యాలయంలో మూడురంగుల జెండా రెపరేప లాడింది. తహశీల్దార్ కార్యాల యంలో తశీల్దార్ రమేష్ కుమార్, మండల పరిషత్ కార్యాల యంలో, కురుపాం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శెట్టి పద్మావతి జెండా ఎగురు వేయగా, ఎంపీడీఓ, ప్రధానోపాధ్యాయులు శంకరరావు, జడ్పిటిసి సుజాత, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు నిషార్, కురుపాం మేజర్ పంచాయతీ సర్పంచ్ గార సుజాత, వైస్ సర్పంచ్ ఆదిల్, ఎంపీటీసీలు బంగారు నాయుడు, స్వామి, గౌడ్ సంతోషి, మండల కోఆప్షన్ సభ్యులు జిలాని, తదితరులు పాల్గొ న్నారు. కురుపాం ఫ్రిస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మేజిస్ట్రేట్ ఈ.ఆంజనేయులు, జెండా ఎగురవేశారు. జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో ఘనతంత్ర వేడుకలు, కార్యక్రమంలో న్యాయమూర్తి ఆంజనేయులు, న్యాయవాదులు. చంద్రమౌళి, కుమారస్వామి, అశోక్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ రాజు, సుధాకర్‌లు ఎంల్ఓ కోటేశ్వరరావు తదితర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కురుపాం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్‌రావు జెండాను ఎగురవేశారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ జెండా ఎగురవేగా అధ్యాపకులు ఆకుల రామమోహన్, నడికట్ల మురళీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉప తహశీల్దార్‌గా స్వర్ణకుమార్



**గంట్యాడ, జనవరి 26 ప్రభాతవార్త :** గంట్యాడ మండల తహశీల్దార్ కార్యాల యంలో పనిచేస్తున్న స్వర్ణకుమార్‌కు ఉత్తమ ఉపతహశీల్దార్‌గా అవార్డు దక్కింది. ఈ మేరకు విజయనగరంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఎ.సూర్యకుమారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ మండల మహిళా సమైక్యగా గంట్యాడ మహాల సమైక్య చోటు దక్కించు కుంది. ఉత్తమ ఏపీఎంగా శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు. మండలంలో పలువురు అధికారులకు ఉత్తమ పురస్కారాలు రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 26 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక 30వ వార్డు పరిధిలోని ధర్మపురిలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రోటరీ క్లబ్ సౌజన్యంతో ధర్మపురి రోటరాక్ట్ క్లబ్ బృందం, వివేకానంద లైబ్రరీల సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో విజయనగరం ఆపిల్ డెంటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందచేసారు. సుమారు 105 మంది ఈ వైద్యశిబిరంలో సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ అధ్యక్షుడు బాలి చంద్రశేఖర్,కార్యదర్శి బాలి సాయి,పూసర్ల శేఖర్,కంది శేఖర్,చందక అశోక్,అట్టాడ గోవింద, కెల్ల పవన్, కంది సాయి, కోరాడ ధర్మ తదితర సభ్యులు పాల్గొని సహకారం అందించారు.

## జెఎన్టీయు-గిరిజన విశ్వవిద్యాలయాల్లో గణతంత్ర వేడుకలు



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 26 ప్రభాతవార్త :** గిరిజన విశ్వవిద్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వైస్ చాన్సలర్ ఆచార్య తేజస్వీ కట్టమణి మువ్వన్నెల జెండా ఎగురవేసి ప్రసంగించారు. భారతదేశం పుణ్యభూమి అని,ఈరోజు మనం ఆస్వాదిస్తున్న ఈ స్వాతంత్ర్యం ఎందరో త్యాగధనుల కృషికి నిదర్శనమన్నారు. యువత తమ శక్తి సామర్థ్యాలను గుర్తెరిగి వాటికి అనుగుణంగా పట్టుదలతో కృషి చేసి సమున్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం దేశభక్తిని ఇనుమడింపజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**జెఎన్టీయులో...** జెఎన్టీయు-గురజాడ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రిజిస్ట్రార్ ప్రొ.డా.జి.స్వామినాయుడు జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సముపార్జనలో ఎంతోమంది సమర యోధులు ప్రాణాలకు తెగించి పోరాడారని,వారి త్యాగాల ఫలమే నేటి గణతంత్ర దినోత్సవమని ఉద్ఘాటించారు. నేటి సాంకేతిక యుగంలో యువత అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డులు మరింత బాధ్యతను పెంచాయి
### - వీరఘట్టం మండలానికి ఆరు అవార్డులు





**వీరఘట్టం, జనవరి 26 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన జిల్లాలో మొట్టమొదటిసారిగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం జిల్లా కేంద్రం పార్వతీపురంలో ఘనంగా నిర్వహించారు. వీరఘట్టం మండలంకు అవార్డుల పంట పండింది. అయితే పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ శాఖలకు మాత్రమే ఈ అవార్డులు పరిమితమయ్యాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అవార్డు గ్రహీతలకు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. కలెక్టర్‌తో పాటు అడిషనల్ ఎస్‌పి డాక్టర్ ఓ.దిలీప్, కిరణ్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఎ పిఓ సి.విష్ణుచరణ్, పాలకొండ డిఎస్‌పి జి.వి.కృష్ణారావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన ఎస్సై ఎం.హరికృష్ణ, వీరఘట్టం పశువైద్యాధికారి పి.చైతన్య శంకర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వి.ప్రసాదరావులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ అవార్డులు తాముపొందటం వలన తమ బాధ్యతలని మరింతగా పెంచామన్నారు. ప్రభుత్వం నుంచి ఉన్నతాధికారుల నుంచి ఇంతటి గుర్తింపు రావటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. వీరితో పాటు రిజర్వు డిప్యూటీ తహశీల్దార్ బి.కుమారస్వామి, నడిమికెళ్ల సచివాలయ గ్రామసర్వేయర్ ఎం.సాయిప్రకాష్, చలివేంద్రి విఆర్ఎ కె.శశికుమార్‌లకు కూడా ఈ అవార్డులు దక్కాయి. వీరందరికీ ఆయా వర్గాల ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజలు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు









**విజయనగరం కార్పొరేషన్, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చేతుల మీదుగా పలువురు అధికారులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలను అందించి తమశాఖల్లో మంచి పేరు సంపా దించుకున్న మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ యు.దుర్గాప్రసాద్, హౌసింగ్ డి.ఇ జి.రంగారావు, పిటిసి సిఎల్ఓ జి.రామకృష్ణ, జిల్లా ఎపిఆర్ఓ డి.నారాయణరావులకు కలెక్టర్ అవార్డులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు వీరిని అభినందించారు.

## ఎంవీజీఆర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎంవీజీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ) ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి యూనిట్ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఎన్.సి.సి కవాతు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎల్.రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాముఖ్యత, గొప్పతనాన్ని తెలిపారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యత, డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన గొప్ప కృషి, రాజ్యాంగంలోని కీలకమైన ఆర్టికల్స్, సవరణల గురించి ఆయన చర్చించారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టడం మాత్రమే కాకుండా క్రీడలు, కళలు, నృత్యం మొదలైన పాఠ్యేతర కార్య కలాపాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఆర్ట్ క్లబ్ విజేతలు, ఎన్‌సిసి సీనియర్ అండర్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్ అవార్డులు, ఎన్ఎస్ఎస్ బెస్ట్ వాలంటీర్లు, వ్యాస రచన, వక్తృత్వ విజేత లకు అతను బహుమతులు, మెమెంటోలను పంపిణీ చేశాడు. అల్లూరి రామచంద్రరాజు, ఎన్.సి.సి కెప్టెన్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.షణ్ముఖరావు, స్టూడెంట్స్ డీన్ ఎస్.మోహన్ కుమార్, వివిధ డీన్‌లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



**రామభద్రపురం, జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా ఎస్ఐ సురేంద్రనాయుడు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పుణ్యఫలమే గణతంత్ర దినోత్సవమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భారతదేశంలో వేడుక ఎందరో ఎందరో మహానుబావుల ప్రాణ త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవం లభించింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పార్వతీపురం, జనవరి 26, ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన జిల్లాలో మొదటిసారిగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు పెరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా ఇక్కడ జరుగు కోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి తెలియజేసారు. డిఆర్‌డిఎ, వ్యవసాయం, పోలీసు, ఆరోగ్యం ఐసిడిఎస్ విద్యాశాఖ, జల వనరులు, 198 బిఎన్ సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్ మొదలైన ప్రభుత్వ శాఖలవారి పథకాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించారు. డి.వి.ఎం.ఎం. స్కూలు, పార్వతీపురం, కె.జి.బి.వి. సీతానగరం, జి.టి.ఎన్.ఎ. హెచ్.ఎస్. స్కూలు, లొంకిగూడ, డా.అంబేద్కర్ గురుకులం, కొమరాడ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, శాసన సభ్యులు అలజంగి జోగారావు, అడిషనల్ ఎస్.పి.ఒ. కిరణ్ దిలీప్, రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలత, జిల్లా అధికారులు, ప్రజలు హాజరయ్యారు. శాసనసభ్యులు అలజంగి జోగారావు ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శించారు.

## రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే ప్రతి పౌరుడు మెలగాలి



**రేగిడి, జనవరి 26 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అలాగే ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీఓ కాశీ విశ్వనాథ్, ఎంఈఓ వరప్రసాదరావు ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై ఈ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన గవేడుకలకు ఎంపీపీ ధార అప్పలనరసమ్మ, వైస్ఎంపీపీలు జగన్మోహన్‌రావు, అచ్చె న్నాయుడులు ముఖ్యఅతిథులుగా హజరయ్యారు. ముందుగా మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీఓ కాశీవిశ్వనాథ్, ఎంపీపీ, వైస్ఎంపీపీలు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మనకు మనం చట్టం చేసుకుని సర్వసత్తాకరాజ్యంగా ప్రకటించుకున్నామన్నారు. అలాగే రాజ్యాంగాన్ని రూపొందించుటలో ఎనలేని కృషి చేసిన డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తదితరుల త్యాగనిరతిని భారతీయులందరూ గుర్తెరిగి, వారి ఆశయ సాధనలో పయనించాలని అన్నారు. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుతోనే భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించినట్లయ్యిందని అన్నారు. రాజ్యాంగంలో గల పెక్కు సోపానాలను రచించిన నేపథ్యాలనూ విశదీకరించారు.

## కలెక్టర్ సూర్య కుమారి చేతుల మీదుగా అవార్డులు



**వంగర జనవరి 26 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా కలెక్టర్ సూర్య కుమారి చేతుల మీదుగా ఉత్తమ ఎంప్లాయిస్ అవార్డు లను వంగర మండలానికి చెందిన ఉద్యోగులు అందుకున్నారు. వీరు విధుల్లో అందించిన సేవలు పట్ల గుర్తించిన ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వీరికి అవార్డులు అందజేశారు. వంగర మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జె.మురళి మోహన్ రావు, ఏపిఎం. మీసాల చక్రపాణి, ఐకెపి సిసి డి.త్రినాథ్, మద్దువలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థ ఉపాధ్యాయుని పి.ప్రతిభా భారతిలు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఆయా శాఖలకు చెందిన ఉద్యోగులు వీరు అవార్డులు పొందడం పట్ల అభినందించారు.

## వీరఘట్టం మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు




**వీరఘట్టం జనవరి 26 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలో గురువారం 74వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీ ల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చాదక సత్యన్నారా యణ పతాకా విష్కరణ గావించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దమల పాటి వెంకటరమణనాయుడు జెండాను ఎగురవేయగా ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు ఎఓ వై.వి.రమణ, సీనియర్ అసిస్టెంట్ నాగభూషణరావు, సిబ్బంది పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పి.గౌరమ్మ పతాకావిష్కరణ గావించగా పంచాయతీ అభివృద్ధి కమిటీ సలహాదారులు దిబ్బ లలితకుమారి, ఇఓ వి.రమాచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఉపాధిహామీ పథకం కార్యాల యంలో ఎపిఓ జి.సత్యంనాయుడు, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎఇ బాలాజీ పతాకావిష్కరణ గావించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.శంకరరావు పతాకావిష్కరణ గావించగా అధ్యాపకులు ఎం.కమలకుమారి, సత్యప్రభ, రవిశంకర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# శర్వానంద్ నిశ్చితార్థ వేడుక



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ తాజాగా ఒకేఒక జీవితం మూవీ ద్వారా అడియెన్స్‌ను అలరించి మంచి సక్సెస్ అందుకున్నారు. త్వరలో శ్రీరామ్ ఆదిత్యతో మరో మూవీ చేయనున్నారు. ఇదిలా ఉండగా శర్వానంద్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్న సంగతి తెలిసిందే. తాజాగా గురువారం హైదరా బాద్‌లో శర్వానంద్, రక్షితరెడ్డిల ఎంగేజ్మెంట్ ఎంతో గ్రాండ్‌గా జరిగింది.. పలువురు సినీ ప్రముఖులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు పాల్గొన్నారు.త్వరలో శర్వానంద్ వివాహ వేడుక తేదీని



ప్రకటించనున్నారు.. తమ అభిమాన హీరో పెళ్లిపీటలు ఎక్కుబోతుండటంతో ఫ్యాన్స్ ఆయనకు సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు సంబంధించి హాజరైన సెలబ్రిటీల ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

# హీరో రక్షిత్ 'ఆపరేషన్ రావణ్'

పలాస 1978 లాంటి పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌తో అఖండ విజయం సాధించటమే కాకుండా పలువురు చిత్ర ప్రముఖులు, విమ ర్శకుల ప్రశంసలు అందుకున్నారు. న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'లో యువనటుడు రక్షిత్ అట్లూరి హీరోగా, సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిం చారు.. ఈచిత్రంలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్,నటుడు చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ నటిస్తున్నారు.. ఈచిత్రం తో వెంకట సత్యదర్శకుడిగా పరిచయం





అవుతున్నారు.. నీ ఆలోచనలే నీ శత్రువులు అనే క్యాప్షన్‌తో రక్షిత ఉన్నఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేఘా అండ్ ఓమేఘా విద్యా సంస్థల వైస్‌చైర్‌పర్సన్ మాలతిరెడ్డి లాంచ్ చేశారు.. ఈ టైటిల్ పోస్టర్‌లో ఉత్కంఠంగా హైవే, సిటీ, ఇతర విజువల్స్ ఉండటం చిత్రంపై అంచనాలు కల్గిస్తోంది.. ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో నిమగ్నమైన ఈచిత్రం యూనిట్ నుంచి మరిన్ని వివరాలు త్వరలో వెలువడనున్నాయి.

# ఫ్యామిలీ డ్రామా 'సోదర సోదరీమణులారా'


నూతన దర్శకుడు రఘుపతి రెడ్డి రచన, దర్శకత్వంలో కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో 9 ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ బ్యానర్లు సంయుక్తంగా విజయ్ కుమార్ పైండ్ల నిర్మిస్తున్న చిత్రం సోదర సోదరీమణులారా.. ఆకట్టుకునే టైటిల్‌తో రూపొందిన ఈచిత్రం ఇటీవల చిత్రీకరణ పూర్తిచేసుకుంది. పక్కా స్క్రిప్టుతో పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో 35రోజుల్లో




తెరకెక్కిన ఈచిత్రం హార్ట్ టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ప్రేక్షకులను అలరించనుంది.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలుతెలుపుతూ యూనిట్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. సిస్టర్స్ అండ్ బ్రదర్స్ టాగ్‌లైన్‌తో కమల్ కామరాజు, అపర్ణాదేవి ఎమోషనల్ లుక్‌తో ఉన్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ చూడాగానే ఆకట్టుకుంది.. టైటిల్ పోస్టర్‌తోనే అందరూ అన్వయించుకునే పాత్రలతో రియాలిస్టిక్ డ్రామాగా ఈసినిమా ఉండనుంది అనే ఫీలింగ్ కల్గిస్తోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని సమ్మర్‌లో విడుదల చేయనున్నారు. సిట్యువేషన్ పరంగా వచ్చే 3 పాటలున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'విక్టరీ' వెంకటేష్ 'సైంధవ్' ప్రారంభం

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్‌మూవీ 'సైంధవ్'. గురువారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శ కత్వం వహిస్తున్నారు.. హీరో నాని,రానా దగ్గుబాటి, నాగ






చైతన్య, నిర్మాత సురేష్‌బాబు, దిల్ రాజు, కె.రాఘవేంద్ర రావు, నిర్మాతలు మైత్రీ నవీన్, శిరీష్, వైరా మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల, 14రీల్స్ ప్లస్ గోపీ ఆచంట, దర్శకుడు విమల్‌కృష్ణ, షైన్‌స్క్రీన్ నిర్మాత సాహు గారపాటి, ఎస్‌ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి, బండ్ల గణేష్, సితార నాగవంశీ, డైరెక్టర్ బి.గోపాల్, ఎంఎస్ రాజు, నిర్మాత బెల్లంకొండ సురేష్, జెమినీ కిరణ్, జీసినిమాస్ ప్రసాద్ నిమ్మకాయల, రంజిత్ మూవీస్ దామోదర్ ప్రసాద్, క్లాసిక్ సుధీర్, నిజాం శశి ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రానా దగ్గుబాటి, నాగచైతన్య, సురేష్‌బాబు స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. కె.రాఘవేంద్రరావు క్లాప్ బోర్డ్ ఇవ్వగా, దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. సైంధవ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉన్న వీడియో భారీ అంచనాలను నెలకొల్పిం ది..సైంధవ భారీ స్థాయిలో రూపొందనుంది.. ఇది వెంకటేష్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా నిలవనుంది,ఇతర నటీనటుల వివరాలను త్వరలో మేకర్స్ ప్రకటించనున్నారు. అన్ని దక్షిణాది భాషలతో పాటు హిందీలోను విడుదల కానుంది.

vaartha.com




**టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రైటర్‌పద్మభూషణ్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో సుహాస్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

# 'రైటర్ పద్మభూషణ్' అందరికీ కనెక్ట్ అవుతాడు



**ఈచిత్రం ప్రయాణం ఎలా మొదలైంది?**

ప్రశాంత్ కలర్ ఫొటో సినిమాకు సహాయ దర్శకుడు.. తర్వా త ఫ్యామిలీ డ్రామా అనే సినిమా చేశాను.. దానికి ప్రశాంత్ రైటర్.. తను అలా పరిచయం.. కలర్‌ఫొటో తర్వాత ఈ కథ చెప్పాడు.. చాలా ఎక్సయిట్ అయ్యాను.. నిర్మాతలు అనురాగ్, శరత్‌కి చెప్పాం..వారు ఎక్సయిట్ అయి వెంటనే తెరకెక్కించారు.

**అంత ఎక్సయిట్ అయిన పాయింట్ ఏంటి?**

సినిమా అంతా చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటుంది. ముఖ్యం గా క్లైమాక్స్‌కు అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తాడు. ఇందులో అనుమానమే లేదు.

**ఈచిత్రంలో సస్పెన్స్ ట్విస్ట్ ఎలిమెంట్స్ ఉంటాయా?**

ఉంటాయి.. ఫస్ట్‌హాఫ్‌లో రెండు, సెకండాఫ్‌లో మూడు ట్విస్టులు వస్తాయి. క్లైమాక్స్‌లో ఇంకా మంచి ట్విస్ట్ ఉంటుంది. ప్రతి మలుపుని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్త దర్శకులతో పనిచేయటం రిస్క్ కదా?**

నేను కొత్తవాడినే కదండీ.. ఛాయ్‌బిస్కెట్‌లో కొత్తవాళ్లు రాసిన స్క్రిప్టులతోనే నాకు పేరు, అవకాశాలు వచ్చాయి.. వాళ్ల కథలు బావుంటాయి.. ప్రేక్షకులకు నచ్చుతాయనే నమ్మకం ఆశతో మేం అంతా ఒక టీంగా ప్రయాణం చేస్తున్నాం.

**చెప్పిన టైం కంటే ముందే సెట్స్‌లో ఉంటారట కదా?**

కొంచెం ముందే వెళ్లిపోతే పనులు సరైన సమయంలో జరుగుతాయి.. హను రాఘవపూడి, శివ నిర్వాణ లాంటి దర్శకులతో పనిచేస్తున్నపుడు అది అలవాటైంది.. వాళ్లు ఉందయం 5 గంటలకే సెట్‌లో ఉంటారు. అలా ఉండటం వలన పనులు ఫాస్ట్‌గా నడుస్తాయి.. ఈసినిమాకు 60 రోజులు అనుకున్నాం.. కానీ 43రోజుల్లోనే పూర్తిచేశామంటే దానికి కారణం ఇదే..

**ఇది మీ మొదటి థియేటర్ రిలీజ్ మూవీ... ఇంకా విడుదల కాకముందే చాలా సినిమాలు లైన్‌లో పెట్టినట్టు ఉన్నారు?**

తర్వాత సినిమా గీతా ఆర్ట్స్ 2లో వస్తోంది. షూటింగ్ పూర్తయింది.. తర్వాత ఆనందరావు అడ్వంచర్స్ అనే మరో సినిమా చేస్తున్నాను.. అన్ని మంచి కథలు.. త్వరగా పర్తిచేసి ప్రేక్షకులకు చూపించాలనే ఎక్సయిట్‌మెంట్ ఉంది.

**ఈ కథకునిర్మాతలను మీరు ఒప్పించారా? లేదా దర్శకుడా?**

కంటెంట్ తనదే కాబట్టి ఆ బాధ్యత తనపైనేఉంటుంది.. అయితే నేను ఒక సోర్స్‌గా మాత్రమే ఉన్నాను.. మా హోం బ్యానర్ కాబట్టి ఒకసారి కథ వినండని చెప్పాను.. ఈ కంటెంట్‌కి ఎవరైనా ఎక్సయిట్ అవుతారు.. చాలా మంచి కంటెంట్.. ట్రైలర్‌లో చెప్పనిది ఒకటి సినిమాలో వస్తుంది. సినిమా చూసిన తర్వాత అది అర్ధమవుతుంది.

**మీ కథలను ఎలా జడ్జ్ చేస్తారు?**

దీని కోసం పెద్ద ఆలోచించి లెక్కలు వేసుకోవటం ఉండదు.. కథ వింటున్నపుడు నేను ఎలా ఎంజాయ్ , ఎక్సయిట్ అవుతున్నానో చూస్తాను. డబ్బులు పెట్టే నిర్మాతలకు కూడ అదే ఎక్సయిట్‌మెంట్ ఉందో లేదో చూసుకుంటాను.. ఇలా అందరూ ఉత్సాహంగా ఉంటేనే చేయొచ్చనే నమ్మకం వస్తుంది..

**మీరు చేసిన చిత్రాల్లో బాగా నచ్చిన చిత్రాలు?**

కలర్‌ఫొటో, నా కెరీర్‌కి ఒక టర్నింగ్ పాయింట్.ఆ సినిమా చాలా ఇష్టం. అలాగే తెరపై నన్ను నేను చూసుకున్న చిత్రం మిజిలీ.. అలా తెరపై చూసుకోవటంలో ఆ ఆనందమే వేరు

**ఈచిత్రం గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**

ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారు. హెవీ హార్ట్ ఫీలింగ్‌తో మంచి చిరునవ్వుతో బయటకు వస్తారు.. మంచి సినిమా చేశారని అభినందిస్తారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.

# 'దర్శకేంద్రుడు' నిర్మాణంలో 'సర్కారు నౌకరి'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్‌కె టెలీషో ప్రై.లి. బ్యానర్‌పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో సర్కారు నౌకరి.. అనే నూతన చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నూతన నటి భావనా వళపండల్ హీరోయిన్‌గా ఈచిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్ నిర్మాత ప్రసాద్ నిమ్మకాయల, కెమెరా స్విచ్చాన్ చేశారు. మ్యాంగో మీడియా అధినేత,



గాయని సునీత భర్త రామ్ వీరపనేని గౌరవదర్శకత్వం వహించారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దేవుడిపటాలపై క్లాప్ ఇచ్చారు. అనంతరం హీరో, హీరోయిన్లపై తీసిన తొలిషాట్‌కు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా, గాయని సునీత కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఫిబ్రవరి 6 నుంచి నిరవధికంగా షూటింగ్ జరుపుకోనున్న ఈచిత్రంలో ఆకాష్, భావనా వళపండల్ , తనికెళ్లభరణి, సూర్య సాయి శ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, రాజేశ్వరరి ముళ్లపూడి, రమ్య పొందూరి , త్రినాధ్ తదతరులు నటిస్తున్నారు.

# సత్యదేవ్ పాన్‌ఇండియా మూవీ 'జీబ్రా'

వెర్సటైల్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు.. సత్యదేవ్, డాలీ ధనంజయ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్టు.. కాగా రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం ఈచిత్రం టైటిల్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రానికి జీబ్రా అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు. టైటిల్ లోగోకు స్పీడోమీటర్ అమర్చబడి ఉంది.. దీనిలో చెస్ ఫీనస్ వైట్ నైట్, బ్లాక్ నైట్ లని కూడ గమనించవచ్చు.. చెస్ ఆటలో నైట్ ఒక తెలివైన మూవ్.. టైటిల్ మాదిరిగానే టైటిల్ పోస్టర్ కూడ ఆకట్టుకునేలా ఉంది.. ఇది తప్పకుండా సినిమాపై ఆసక్తిని కల్గిస్తోంది.. పద్మజ ఫిలింస్ ప్రై.లి. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్‌ఎన్‌రెడ్డి , బాల సుందరం, దినేషన్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెనిఫర్ పిచనెటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెటరన్ యాక్టర్ సత్యరాజ్ ఈసినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నారు.. సత్య ఆకల, సునీల్ ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. టీం 50 రోజుల మొదటి షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. మిగిలిన షూటింగ్ హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతాల్లో ప్లాన్ చేశారు.. ఈ పాన్‌ఇండియన్ మూవీ కోసం మేకర్స్ మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్‌ను ప్రాజెక్టులో పనిచేస్తున్నట్టు ప్రకటించారు.. రవి మ్యూజిక్ చిత్రాన్ని మరోస్థాయికి తీసుకెళ్తుందని, అతని మ్యూజిక్ సినిమా పోల్ అని ఎస్‌ఎన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బాలసుందరం, సహనిర్మాత సుమన్ ప్రసార బాగే ఉన్నారు. ఈపాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.



# సెన్సేషనల్ రికార్డు సొంతం



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పడుకొనే హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం పఠాన్. .భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రంలో మరోబాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం ఇందులో విలన్‌పాత్రలో నటించారు. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీస్థాయిలో నిర్మించింది.. సిద్ధార్ధ ఆనంద్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. అందరిలో మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడిన ఈచిత్రం అత్యధికంగా 8వేల స్క్రీన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానులకు చేరువైంది.. ఇక్కడ ఫస్ట్‌డే షో నుంచి సూపర్ డూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈమూవీ ఈనెల 24 అర్ధరాత్రి 12.30కు స్పెషల్ షో అని కూడ అదనంగా ప్రదర్శించనున్నారు.. ఈ స్పెషల్ షోలను పఠాన్ బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాడు చేసినట్టు తెలుస్తోంది..



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంతబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు సమక్షంలో ఎంపిడిఓ ఉమాసుందరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో చలమయ్య, హెచ్ఎన్ పేట పార్టీ కార్యాలయంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ఎస్సై మధుసూధనరావు, నౌపడ పోలీస్‌స్టేషన్‌లో షేక్ మహమ్మద్ ఆలీ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే గ్రామ సచివాలయాలలో, పాఠశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, శాఖా గ్రంథాలయాల్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనలో అసువులు బాసిన ఎంతో మంది మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఈ వేడుకలలో వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ కోత సతీష్, పంచాయతీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

కొత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ మేరకు కొత్తూరు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు సవర సావిత్రి, లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావులు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించిందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకుని వారందరికీ ఘన నివాళులు అర్పించాలని గుర్తు చేశారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు ఎందరో సమరయోధుల ఆత్మార్పణ ఫలితమేనన్నారు. అంతకంటే ముందు కొత్తూరు మండల విద్యాశాఖాధికారి బోయిన శ్రీధర్ గణతంత్ర వేడుకల గొప్పతనాన్ని ప్రాధాన్యతలను చాటి చెప్పారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపిపి సవర సావిత్రి, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, కొత్తూరు విద్యాశాఖాధికారి బోయిన శ్రీధర్, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, మండల పరిషత్ సూపరింటెండెంట్ బంగ్రోతు చిన్నమ్ముడు, ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్ మార్కండేయులు, ఐకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మ, మండల పరిషత్ సిబ్బంది భవానీ, శ్రీను, బాబూరావు, ఎస్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు లైన్‌మెన్‌కు అవార్డు

ఆమదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త

మండలం నిమ్మతొర్లాడ గ్రామ విద్యుత్ శాఖ జూనియర్ లైన్‌మెన్ జి.నర్సింహనాయుడుకురైతులకు గ్రామస్తులకు అందించిన సేవలకు గాను ఉత్తమ లైన్‌మెన్ అవార్డును అందుకున్నారు. గురువారం జరిగిన గణతంత్ర వేడుకలు సందర్భంగా శ్రీకాకుళం ఎస్ఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సర్కిల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎస్ఇ ఎల్.దైవప్రసాద్ చేతుల మీదుగా నర్సింహనాయుడు అవార్డును అందుకున్నారు.

## నారా లోకేష్‌ది లక్ష్యం లేని పాదయాత్ర

ఆమదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త



నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ఒక లక్ష్యం అంటూ లేదని, పాదయాత్ర అంటే ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాళ్ల హృదయాలను తాకే ఒక పవిత్రమైన కార్యక్రమం అని, లోకేష్ పాదయాత్ర వెనుక రాజకీయ దురుద్దేశ్యం తప్ప ఇంకొక లక్ష్యం లేదని ఆమదాలవలస నియోజకవర్గం వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలోని గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రజల కష్టాలను తెలుసుకోలేదా? అలా తెలుసుకుని ఉంటే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి ఉండేది కాదని, నిజంగా లోకేష్ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి ఈ పాదయాత్ర చేస్తుంటే తన తండ్రి 40 ఏళ్ల రాజకీయ అనుభవం ప్రజలకు చేసింది మోసమని లోకేష్ ఒప్పుకున్నట్టేనని చింతాడ రవికుమార్ అన్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితం అంతా వెన్నుపోట్లు, వ్యవస్థల దుర్వినియోగం, పెత్తందారులకు దోచిపెట్టడం లాంటి వాటితో కాలుకుపోయినదని, ఇప్పుడు ఈ వారసత్వాన్ని అంది పుచ్చుకోవడానికి లోకేష్ ఈ బూటకపు పాదయాత్ర చేస్తున్నాడని రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లెన్ పైడి రామారావు, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, గొండు నర్సింగరావు, చిగురుపల్లి గిరి, గురుగుబెల్లి భాస్కరరావు, రుప్ప దుర్గారావు, చింతాడ రఘువేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర సంబరాలు

కొత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా 74వ గణతంత్ర సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో పాల బాల జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాకు గౌరవ వందనం చేయాలన్నారు. 1950 జనవరి 26న భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించిందని ఆమె గుర్తు చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ మాట్లాడుతూ నేడు మనమంతా అనుభవిస్తున్న స్వేచ్ఛావాయువులు అలనాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమేనన్నారు. అలాగే గణతంత్ర వేడుకల గొప్పతనాన్ని ప్రాధాన్యతలను డిటి బాలకృష్ణ చాటి చెప్పారు. కార్యక్రమంలో కొత్తూరు ఎమ్మార్వో పాల బాల, డిప్యూటీ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ, జెడ్పీటీసి కామక భాగ్యవతి, కామక త్రినాధరావు మండల సర్వేయర్ రమణయ్య, ప్రసాదరావు, అల్లు తిరుపతిరావు, మిన్నారావు, వీఆర్వోలు లింగాల వసంతకుమారి, పలుగొండ నారాయణరావు, అలికాన హరిహరరావు, లుకలాపు రామారావు, రవికుమార్, శ్రీనివాసరావు, బాలకృష్ణ, రాము, కళ్యాణితో పాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త



భారతదేశం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ లాఠకర్ ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేసి పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ప్రజలనుద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నివేదించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలం, తిలారు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు మంత్రి అప్పలనాయుడు భార్య అప్పలనరసమ్మను దుశ్శాలువతో సత్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రవాణా, మత్స్య, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్యా, మహిళ, శిశు అభివృద్ధిసంస్థ, విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటిపారుదల, ఉద్యానశాఖ, గిరిజన సహకార సంస్థ సీతంపేట సెంట్రల్ ఆటవీ వ్యవసాయ ఉత్పత్తులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను తిలకించారు. అనంతరం వివిధ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన 221 మంది అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ప్రగతిని చాటిచెప్పిన ప్రగతి శకటాలు:పారిశుధ్యం, గృహనిర్మాణ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, విద్య, జలవనరులు, జలజీవన్ మిషన్, మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధిహామీ పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విపత్తుల అగ్నిమాపక శాఖలు ఆయా విభాగాల ప్రగతిని తెలియజేస్తూ శకటాలు ప్రదర్శనను ఆకర్షించాయి. శకటాల ప్రదర్శనలో గ్రామ శకటానికి మొదటి స్థానం, ఆర్‌డబ్ల్యుఎస్ ద్వితీయ స్థానం, గృహనిర్మాణశాఖ తృతీయస్థానం కైవసం చేసుకున్నాయి. సంబంధిత శాఖాధికారులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అలాగే నృత్య ప్రదర్శనల్లో గార కెజిబివి స్కూల్ మొదటి బహుమతి, కస్తూర్బ సాంఘిక గురుకులాల ద్వితీయ స్థానం, రణస్థలం ఎనిఆర్ స్కూల్ తృతీయస్థానం కైవసం చేసుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిఆర్ రాధిక జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఎఫ్ఒ నిషాకుమారి, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డివిజనల్ రెవెన్యూ అధికారి బొడ్డేపల్లి శాంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

మందస, జనవరి 26 ప్రభాతవార్త

పోత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బాబూరావు ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ పిరమిడ్లను చక్కగా వేశారు. తదుపరి ఉపాధ్యాయులు మరియు సిబ్బంది గణతంత్ర దినోత్సవం గొప్పతనం గుర్చి తెలియజేశారు. అదే విధంగా స్థానిక విద్యార్థులు ఆధ్వర్యంలో పలు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిఎంసి చైర్మన్ శివప్రసాద్ మహంతి మరియు ఉపాధ్యాయులు సోమనాథ్, సింహాచలపతి, కరుణాకర్, భీమారావు, సుశాంతకుమార్ రౌళో, ఉండేశ్వర చౌదరి, ఢిల్లి, నారాయణరావు, బాబూరావు, శశి, తనూజ, మోహనరావు, రమణరావు, వేణుగోపాల్, జయలలిత, లక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సంగీత ప్రియులను అలరించే సరిగమప ఛాంపియన్

ఆరసవిల్లి, జనవరి 26 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో సరిగమప ది సింగింగ్ సూపర్‌స్టార్ సక్సెస్‌తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ సరిగమప ఛాంపియన్ కార్యక్రమం జీతెలుగులో 29వ తేదీ నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా విభాగం తెలిపింది. ఈ షో అన్ని సీజన్ల్లో తమ స్వరంతో ప్రేక్షకులను అలరిస్తూవచ్చిన గాయకుల మధ్య పోటీ కాన్సెప్ట్ ప్రారంభమైందని టాలెంట్‌ని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలిపారు.



## ఉత్తమ సేవలకు పురస్కారం

మెళియాపుట్టి, జనవరి 26 ప్రభాతవార్త







వ్యవసాయ ఆధారిత మండలం కావడంతో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నివృత్తి చేస్తూ సేవలందించిన వ్యవసాయశాఖ అధికారి దానకర్ణుడు, అలాగే తహశీల్దార్ పి.సరోజిని, ఎఓ తిరుపతి పట్నాయక్, ఎస్.ఓ మనోహర్‌లు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

## గాంధీజీ విగ్రహావిష్కరణ గావించిన ఎమ్మెల్యే

కొత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త



మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవం నాడు స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గురువారం గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీజీ గొప్పతనాన్ని తెలియజేశారు. ఇదిలా ఉండగా మహాత్మాగాంధీ విగ్రహానికి అవసరమయ్యే దిమ్మ నిర్మాణం కోసం అవసరమయ్యే ఖర్చును మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు భరించి ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, ఎఎంసి చైర్మన్ జి.మాధవి, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.సూర్యనారాయణ, కొత్తూరు సర్పంచ్ పి.కృష్ణవేణి, జెడ్పీటిసి కె.భాగ్యవతి, మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, వైకాపా నేతలు కె.త్రినాధరావు, పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, వరహాలింగం తదితరులు పాల్గొన్నారు.



## ఆటల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

పలాస, జనవరి 26 ప్రభాతవార్త

66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ స్కూల్ బాల్ బాడ్మింటన్ అండర్ 17 బాయ్స్ మరియు గర్ల్స్ పోటీల్లో పలాస నుంచి షిస్టు సత్యన్నారాయణ కుమార్తె షిస్టు ప్రియమణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వగా జామి రవి కుమార్తె జామి జ్యోత్స్న కూడా ప్రతిభ కనబర్చింది. వారిని ఈ రోజు ప్రగతి భవన్‌లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అభినందించారు.

## ఎర్రముక్కాం మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

సోంపేట, జనవరి 26 ప్రభాతవార్త



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రముక్కాం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జెమ్స్ హాస్పిటల్ సహకారంతో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 350 మందికి జెమ్స్ హాస్పిటల్ ద్వారా అనుభవజ్ఞులైన వైద్యులు శ్రావ్య, శ్రీయ, వివిధ వైద్య పరీక్షలు చేసి వాటికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఎంపిలు పొట్టి లింగరాజు, దుము లక్ష్మినారాయణ ఎఎన్ఎం జగదీశ్వరి, ఆశా వర్కర్లు గంగాదేవి, గౌరమ్మ వారి అమూల్యమైన సేవలు అందించారు. జెమ్స్ హాస్పిటల్ ఏరియా ప్రతినిధి దొంక శ్రీధర్‌తో పాటు స్థానిక సర్పంచ్ బైపల్లి ఈశ్వరమ్మ, మండల ప్రాదేశిక సభ్యురాలు పుక్కళ్ల సరోజిని సంఘ సభ్యులు బైపల్లి రమేష్, బైపల్లి హరి, రట్టి, శ్యామ్, పొట్టి శ్రీను, మద్దు శివ, బైపల్లి మురళి, సింహాచలం, కార్తీక్, శ్యామ్, మూర్తి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన వైఎస్సార్‌సిపి కార్యక్రమం

పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మేదరవీధి మరియు రెల్లివీధిలో స్థానిక నినాదంతో తూలుగు మేనక, లోతుగెడ్డ తులసిబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు, గ్రామగ్రామాన వైఎస్సార్‌సిపి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాన్‌లోకల్ వాళ్లకి సమస్యలు పట్ల అవగాహన లేక సమస్యలు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామని అందుకే స్థానికులకే ఈసారి టికెట్ ఇవ్వాలని పార్టీ దృష్టికి తీసుకెళ్లాలని ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తట్ల శంకరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్యస్వామి, వైఎస్సార్‌సిపి జిల్లాకార్యదర్శి గొర్లె మోహనరావు, గోందర సింహాచలం, మాజీ సర్పంచ్ గొల్లంగి మోహనరావు, పోలాకి చందు, ఉర్లపు రవిబాబు, చేగానా తిరుపతిరావు, లోతుగెడ్డ ఆనందరావు, తదితరులు ఉన్నారు.



## చల్లవానిపేటకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని 33/11 కెవి చల్లవానిపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల 33 కెవి, 11 కెవి రోడ్డు క్రరెసింగ్ వర్క్స్ మెయింటెనెన్స్ నిమిత్తం శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఇఇ, ఎఇ, ఎ.రాజశేఖర్, వెంకటేశ్వరరావు తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

గార, జనవరి 26 ప్రభాతవార్త



74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గార తహశీల్దార్ కార్యాలయంలో జి.టి ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు జెండాను ఎగురవేశారు. పై కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి గొండు రఘురాం మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ మహనీయుడని ఆయన స్ఫూర్తితో నేడు మన రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. అలాగే ప్రతీ ఒక్కరు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గార సర్పంచ్ పృధ్వీరాజ్, ముంజేటి కృష్ణమూర్తి, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఘనంగా రిపబ్లిక్‌డే దినోత్సవం

కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త

కంచిలి మండలంలో గురువారం రిపబ్లిక్‌డే సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఓ ఆఫీసు వద్ద ఎంపిడిఓ సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య పోరాట వీరులను స్మరించుకున్నారు. బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం తెచ్చినందుకు ఎంతో మంది అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హైమావతి, ఎంపిపి దేవదాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కోటబొమ్మాళి, జనవరి26 ప్రభాతవార్త



మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ముందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ఆవరణలో ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు సాధించి తెచ్చిన స్వాతంత్ర్య ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించిననాడే ఉద్యమనేతలకు నిజమైన నివాళులు అని అన్నారు. అలాగే జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జ్ (ఎఫ్ఎసి) సి.హరిప్రియ జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విన్యాసాలు చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి జెండాను ఎగురవేశారు. అలాగే కొత్తపేట సచివాలయం వద్ద మండల ఉపాధ్యక్షురాలు దుక్క రోజా రామకృష్ణారెడ్డి జెండాను ఎగురవేయగా కోప్షన్ సభ్యులు ఎస్‌కె రంజాన్ రాజుబాయ్ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. చీపుర్లుపాడు సచివాలయం వద్ద సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, అప్పలస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి సచివాలయం వద్ద సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, నేతింటి సింహాచలం, ఉపాధ్యాయులు ఎండ సూర్యనారాయణ, ఎస్.వినోద్, తదితరులు పాల్గొన్నారు

## జలుమూరులో గణతంత్ర దినోత్సవాలు

జలుమూరు, జనవరి 26 ప్రభాతవార్త



మండలంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవికుమార్ జాతీయజెండాను 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిపి బిసత్యం, రవికుమార్, వానగోపి మాట్లాడుతూ



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, సేవలను స్మరించుకుని దేశాభివృద్ధికి అందరం పునరంకితం కావాలని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరి వదిలిన సత్యం, అహింస, సౌభ్రాతృత్వం భావనలు సదా అనుసరణీయమని పేర్కొన్నారు. అదే విధంగా జలుమూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పారినాయుడు, జలుమూరు, సవిరిగాం, అచ్యుతాపురం పిహెచ్ కేంద్రాలలో గల వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, వంశీకృష్ణ, గురునాధరావు, కొయ్యాన అప్పారావు, జలుమూరు బాలురహైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు చందక గోవిందరావు, కెజిబివిలో ప్రిన్సిపాల్ శారద, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్‌ఎంపిపిలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, మండల వ్యవసాయ సలహా చైర్మన్ బుక్కా లక్ష్మణరావు, మండల జెసియస్ కన్వీనర్, ధర్మాన జగన్, సీనియర్ నాయకులు శ్యామలరావు, మండల ప్రత్యేక సలహాదారు పైడి విఠల్, ఎంపిటిసి కరుకోల హరిప్రసాద్, ప్రతినిధులు విజయకుమార్, తర్ర జీవరత్నం, సర్పంచ్ ప్రతినిధి భాస్కరరావు, అధికారులు ఎఓ సురేష్, ఎంఇఓ బమ్మిడి మాధవరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఆర్ఐ సతీష్ తదితర సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది గణతంత్ర దినోత్సవం సందర్భంగా నినాదాలతో ర్యాలీ చేపట్టారు. మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.


# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్తబుట్టలు

కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త



కంచిలి మండలం తలతంపర గ్రామంలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగబందు దొళాయి, ఎంపిటిసి బృందావన్‌సాహు, తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్రిపాటి పూర్ణ, పంచాయతీ కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

## 150 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

కోటబొమ్మాళిజనవరి 26 ప్రభాతవార్త



ఎర్నాగులపేట జంక్షన్ వద్ద ఉన్న ఆదిత్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలోని సరస్వతి మందిరంలో వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ రాజారావు, ప్రిన్సిపాల్ సిమ్మ అప్పన్నల ఆధ్వర్యంలో 150 మంది చిన్నారులకు వేద పండితులు సుశరాపు అరుణ్‌కుమార్ మంత్రోచ్ఛరణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు వారణాశి రామారావు, రాళ్లపాటి నర్సింహమూర్తి, మెండ రామినాయుడు, రెడ్డి సూరిబాబు, జి.కృష్ణారావుల చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇంత మంది ఉపాధ్యాయులచే అక్షరాభ్యాసం చేయడం ఎంతో సంతోషకరమని చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే స్థానిక సత్యసాయిబాబా మందిరంలో సాయిభక్తుల ఆధ్వర్యంలో చిన్నారులకు విశ్రాంత ఉపాధ్యాయులు సకలాబత్తుల విశ్వనాధం అక్షరాభ్యాసం చేయించారు. ఉడికలపాడు శ్రీరామ మందిరంలో దుర్గంపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల రమణమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## స్వాతంత్ర్య పలాలు అందరికీ

కవిటి,జనవరి26ప్రభాతవార్తి:



స్వాతంత్ర్య పలాలు అందరికీ ఉన్నాయని పలువురు వక్తలు కొనియాడారు. గురువారంనాడు గణతంత్రదినోత్సవం సందర్భముగా మండలంలో వాడవాడలా వీధివీధిలా మూడురంగుల జెండా రెపరెపలాడింది.కవిటిపంచాయితీ కార్యాలయంవద్ద సర ్పంచ్ పూడి లక్ష్మణరావు జాతీయజెండాను ఎగురవేయగా,కవిటిరెవెన్యూ కార్యాలయంలో తహశీల్ధార్ ఆర్ అప్పలరాజు అలానే మండలపరిషత్ కార్యాలయంవద్ద ఇఆర్‌డిఓ శివాజీ,వివిధ ప్రభుత్వ కార్యాలయాలవద్ద సంబందిత అధికారులు,పాఠశాలల వద్ద ప్రదానోపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేసారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,ఎంఇఒ ధనుంజయ మజ్జి,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు,మాజీ అధ్యక్షులు పులకల శ్రీరాములు,ఆర్‌బికె చైర్మన్ దువ్వు క్రిష్ణారెడ్డి,నేతలు బెందాళం రమణమూర్తి,పులకల వెంకటరావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పట్టుదల,క్రమశిక్షణతో విజయ సోపానాలు

కవిటి,జనవరి26ప్రభాతవార్త:



పట్టుదల,క్రమశిక్షణ విజయ సోపానాలు సాధ్యమౌతుందని జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు అన్నారు. గురువారం నాడు మండలం బెజ్జిపుట్టుగ గ్రామములో శ్రీచక్రధర యువజనసంఘం అద్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీ విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమములో జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు పాల్గొన్ని మాటా ్లడారు.క్రమశిక్షణతో మానసిక ఉల్లాసంతోపాటు వివిద ప్రాంతాల మధ్య ఐక్యమత్యం సాధ్యపడుతుందని అన్నారు.ఈ సందర్భముగా ప్రధమ ,ద్వితీయ,తృతీయ,చతుర్ధస్థానాలను కైవసం చేసుకున్న బల్లపుట్టుగ,బివైఆర్ ప్రగడపుట్టుగ,బెజ్జిపుట్టుగ,ప్రగడపుట్టుగ గ్రామాలకు బహుమతులు అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ పోటీల్లో బెస్ట్ అపెన్స్ గోపి,బెస్ట్ సెట్టర్ నరేష్,బెస్ట్ ఆల్‌రౌండర్ సాయి,బెస్ట్ డిపెన్స్ విజయరామరాజులు కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,మండలపరిషత్ ఉపాధ్యకు ్షలు కర్రి గోపయ్య,మాజీ జెడ్‌ఫటిసి పొందల క్రిష్ణారావు,పెద్దలు బార్ల జగన్నాధం,బొడ్డ మోహనరావు,ఎస్‌ఫి ప్రవీణ్,పొందల విజయక్రిష్ణ,పొందల రాంబాబు,గొండ్యాల రామమూర్తిలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు ,గ్రామపెద్దలు,యువజనసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



వాడవాడలా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మువ్వెన్నల జెండాలు రెపరెపలాడాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఎన్.రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ కె.రామారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిఐ ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై కె.గోవిందరాజులు జాతీయ జెండా ఆవిష్కరించారు. పంజావీధి పాఠశాలలో హెచ్‌ఎం ధనలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. మాజీ సైనికోద్యోగుల పట్టణ సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్‌లో బ్రాంచ్ మేనేజర్ ఎం.ఎస్.మూర్తి జాతీయ జెండా ఆవిష్కరించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు, రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్కూల్‌లో 17వ వార్డు కౌన్సిలర్ టెంక లక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ సదాశివుని గురుప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వర్ణభారతి స్కూల్‌లో చాట్ల తులసీదాస్, చాట్ల నీలిమారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. భిర్లంగి జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం వాసంతి పట్నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్యసాయి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ సాహుకారు కృష్ణమూర్తి, భానుతేజ, ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ రమణ, శేఖర్, హెచ్‌ఎం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియంస్కూల్ ఆవరణలో జరిగినకార్యక్రమంలో సిఐ ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావు, సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి పాల్గొన్నారు. రవీంద్రభారతి పాఠశాలలో మహలక్ష్మినర్సింగ్‌హోం వైద్యులు డాక్టర్ ఉలాల శేషుయాదవ్, హెచ్‌ఎం గేదెల కన్నంనాయుడు పాల్గొన్నారు. బెల్లుపడ పాఠశాలలో చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలాపు లక్ష్మి పాల్గొన్నారు. 7వ వార్డు మున్సిపల్ ఒరియా పాఠశాలలో వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి జాతీయ జెండా ఆవిష ్కరించారు.

## ఘనంగా శ్రీపంచమి పూజలు

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



శ్రీపంచమి సందర్భంగా ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతిఅమ్మవారి ఆలయంలో కొలువుదీరిన జ్ఞానసరస్వతిదేవి ఆలయంలో మూలవిరాట్‌కు పంచామృత అభిషేకాలు, అర్చన నిర్వహించారు. 3 విడతలుగా 40 మంది చిన్నారులకు ఓనమాలు బియ్యంలో దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. నర్సింహమూర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. పంజావీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మూడేళ్లు నిండిన అంగన్వాడీ చిన్నారులకు శ్రీపంచమి సందర్భంగా సరస్వతిదేవి విగ్రహం వద్ద అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 7వ వార్డు మున్సిపల్ ఒరియా పాఠశాలలో జరిగిన శ్రీపంచమివేడుకలో సరస్వతిదేవి విగ్రహం వద్ద పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పటాన కృష్ణ, హరి, హనుమా, సోమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం సచివాలయం ఎఎస్‌పేట 3వ వార్డుకు చెందిన రత్నాల బృందావన్ చౌదరి గత ఏడాది డిసెంబర్ 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుని భార్య రత్నాల సావిత్రికి మంజూరైన 5 లక్షల రూపాయల వైఎస్సార్ బీమా పరిహారం మొత్తాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్రి తవిటయ్య, కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శి దయాకర్, వెల్ఫేర్ సెక్రటరీ సుజిత్, వాలంటీర్లు పాల్గొన్నారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, SOMESHWARA RAO NEYYALA, Service No:10329731M, Rank: NK, name of 125INFBN(TA) THE GUARDS, C/o 56 APO. My mother's name is wrongly mentioned in my service records as BHARATI instead of NEYYALA BHARATHI and her date of birth is 28.03.1964 please rectify in my army all records vide affidavit dated: 09.01.2023 for all purpose.

# జడేజా కమింగ్ బ్యాక్!






**అహ్మదాబాద్:** మోకాలి గాయం కారణంగా ఆసియాకప్ మధ్యలోనే వైదొలిగిన భారత ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తిరిగిక్రికెట్‌లో ఆడుగుపెట్టాడు. రంజీట్రోఫీలో భాగంగాతమిళనాడుతో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరపున బరిలోకి దిగిన జడేజా సత్తాచాటాడు. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలోజరుగుతున్న మ్యాచ్‌లో 17.1 ఓవర్లలో 53 పరుగులిచ్చి ఏడువికెట్లుతీసాడు. దీనితో జడేజా ఈజ్‌బ్యాక్ అని అభిమానులు చెపుతున్నారు. సెప్టెంబరుతర్వాత తొలిసారి క్రికెట్‌లోకి వచ్చి, జడేజా తమిళనాడుతోజరుగుతున్న రంజీమ్యాచ్‌మొదటి ఇన్నింగ్స్‌లోపెద్ద ప్రభావం ఇవ్వలేదు. 24 ఓవర్లుబౌలింగ్‌చేసి 48 పరుగులిచ్చిన జడేజా ఒక్క వికెట్‌నే తీసాడు.

సౌరాష్ట్ర బౌలర్లలోయువరాజ్ సింహ్ దోదియా నాలుగువికెట్లు, ధర్మేంద్రసింహ్ జడేజా మూడు వికెట్లుతీస్తే చిరాగ్‌జానీ రెండు వికెట్లుతీసాడు. తమిళనాడు బ్యాటర్లలో ముగ్గురు అర్థసెంచరీలుచేయడంతో ఆజట్టు 324 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా సౌరాష్ట్ర 192 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్‌జానీ 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవగా నాలుగునెలల తర్వాత బ్యాట్‌పట్టిన జడేజా 15 పరుగులుమాత్రమేచేసి ఔట్ అయ్యాడు.

బౌలింగ్ బ్యాటింగ్‌లోను జడేజా విఫలం కావడంతో గవాస్కర్‌ట్రోఫీఆడటం కష్టమేనని అందరూ భావించారు. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా దుమ్ముదులిపాడు. ధర్మేంద్రసింహ్ జడేజాతో కలిసి తమిళనాడును 133 పరుగులకే కుప్పలకూల్చాడు. దీనితో బిసిసిఐని జడేజా మెప్పించాడనే చెప్పాలి. 266 పరుగుల లక్ష్యఛేదనలో జడేజా చెలరేగి తన జట్టును గెలిపిస్తే సౌరాష్ట్ర ఫ్యాన్స్‌తోపాటు టీమిండియా అభిమానులుకూడా ఫుల్‌ఖుషీ అవుతారనడంలో సందేహంలేదు.

## ఐసిసి టెస్ట్‌కెప్టెన్ ఆఫ్‌ది ఇయర్‌గా బెన్‌స్టోక్స్




**దుబాయి:** ఐసిసి టెస్ట్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2022 అవార్డును ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ గెలిచాడు. 2022లో బెన్‌స్టోక్స్ టెస్టుల్లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో సత్తాచాటాడు. గత ఏడాది 15 టెస్టులు ఆడిన స్టోక్స్ 36.25 సగటుతో 870 పరుగులుచేసాడు. అందులోరెండు సెంచరీలు,నాలుగు అర్థసెంచరీలున్నాయి. బంతితోనను సత్తాచాటిన స్టోక్స్ 26 వికెట్లుతీసాడు. ఫీల్డర్‌గా పదిక్యాచ్‌లు పట్టాడు. గత ఏడాది ఏప్రిల్‌లోజోరూట్‌నుంచి ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ పగ్గాలు అందుకున్న స్టోక్స్ సుదీర్ఘఫార్మట్‌పట్ల ఆలోచన ధోరణినే మార్చేశాడు. ఇప్పటివరకూ స్టోక్స్ 10 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించగా తొమ్మిది మ్యాచ్‌ల్లో ఆజట్టు గెలుపొందింది. ఆతడి సారథ్యంలోనే ఇంగ్లండ్‌జట్టు తొలిసారిగా పాకిస్థాన్ గడ్డపై టెస్టుసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసింది. దీనితో ఐసిసి టెస్ట్‌టీమ్ ఆఫ్‌ది ఇయర్‌కు సైతం ఆతడినే కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్‌నియామకానికిముందు ఇంగ్లండ్ చివరి 17 టెస్టుల్లోకేవలం ఒక్క టెస్ట్‌లోనే గెలిచింది. వరుసగా 4 టెస్ట్‌సిరీస్‌ల్లోను ఓటమి చవిచూసింది.




## ఓపెనర్లుగా మళ్లీ ఆ ఇద్దరే!

### నేటినుంచి కివీస్‌తో భారత్ టి20 సిరీస్

**ముంబయి:** కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా ఇపుడు టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. హార్థిక్ పాండ్యా నేతృత్వంలోని యంగ్ ఇండియా న్యూజిలాండ్‌కు సవాల్ విసురుతోంది. ఈ సిరీస్‌కు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, షమీ, సిరాజ్ వంటి స్టార్లు అందుబాటులోలేరు. వారికి విశ్రాంతినిచ్చి యువకులను బిసిసిఐ ప్రోత్సహిస్తోంది. కివీస్‌తో టి20 సిరీస్‌కుముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బతగిలింది. యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. హైదరాబాద్, మహారాష్ట్ర జట్లమధ్య రంజీమ్యాచ్ సందర్భంగా ఆతని మణికట్టుకు గాయంతో వైదొలిగాడు. ఈ ఏడాది మొదట్లో లంకతో జరిగిన టి20 సిరీస్‌లో గిల్, ఇషాన్‌కిషన్‌లు ఇద్దరూ ఓపెనర్లుగా బరిలోకి వచ్చారు. మరోసారి ఈ ఇద్దరే టీమిండియా ఓపెనర్లుగా బరిలోకి వస్తారని అంచనా. వన్డేల్లో పరుగులవరద పారిస్తున్న గిల్‌ధనాధన్‌ఫార్మాట్‌లో మాత్రం తడబడుతున్నాడు. ఒకవేళ గిల్‌బదులు వేరే ప్రయత్నామ్నాయం వెదికితే పృథ్వీషా ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. లేందంటే బెంచ్‌కేపరిమితం అవుతాడు. మూడోస్థానంలో రాహుల్‌త్రిపాఠి ఆడనున్నాడు.

శ్రీలంకతో మూడో టి20లో త్రిపాఠి మెరుపులు మెరిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. నాలుగోస్థానంలో టి20 నెంబర్‌వన్ బ్యాటర్‌సూర్య బరిలోకి దిగుతున్నాడు. వన్డేల్లో తుస్సు మనిపిస్తున్న సూర్యకు టి20ల్లో తిరుగులేదు. తనకు ఇష్టమైన ఫార్మాట్‌లోమరోసారి చెలరేగాలని భావిస్తున్నాడు. ఆల్‌రౌండర్లుగా హార్థిక్ పాండ్యా, దీపక్ హుడా బరిలోకి వస్తారు. శ్రీలంకతో సిరీస్‌లో ఈ ఇద్దరూ లోయర్ ఆర్డర్‌లో అదరగొట్టారు. హార్థిక్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. కెప్టెన్‌గా ఆతనడిపై అదనపు బాధ్యతలు ఉన్న నేపథ్యంలో ఆటు బంతి ఇటు బ్యాట్‌తోరాణించాలి. ఇక దీపక్‌హుడా సైతం బ్యాట్, బాల్‌రెండింటా రాణించాలి. పృథ్వీషా జట్టులోకివస్తే మరో ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్ బెంచ్‌కే పరిమితం.లేదంటే ఛాన్స్ వస్తుంది. బౌలింగ్ విభాగంలో కుర్రాళ్లకు మరోసారి పరీక్ష. బుమ్రా, సిరేజ్, షమీ, బువీ వంటిసీనియర్లు లేకపోవడంతో అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, శివమ్ మావిలు పేస్‌బౌలింగ్ బాధ్యతలు మోస్తారు. ఈముగ్గురూ వికెట్లు తీస్తున్నా పరుగులు ఎక్కువ ఇస్తున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చోటు దక్కించుకుంటాడు.కివీస్‌తో వన్డేల్లోకుల్దీప్ అదరగొట్టాడు. టీమిండియా తుదిజట్టులో ఇషాన్ కిషన్, గిల్/పృథ్వీషా, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, శివమ్‌మావి, కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్; ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

## మణికట్టునొప్పితో కివీస్ టి20కి రుతురాజ్ ఔట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు ఎంపికైన రుతురాజ్ సిరీస్ ప్రారంభానికి ముందే దూరం అవుతున్నాడు. మణికట్టునొప్పితో రుతురాజ్ ఔట్ అయినట్లు తేలింది. వన్డే సిరీస్‌కుముందు శ్రేయస్ అయ్యర్ గాయపడగా తాజాగా ఈజాబితాలో రుతురాజ్‌గైక్వాడ్ నిలిచాడు. కివీస్‌తో టి20కి ఎంపికైన రుతురాజ్ నొప్పికారణంగా వైదొలిగాడు. ఈ విషయం బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. శుక్రవారం రాంచీ వేదికగా న్యూజిలాండ్ భారత్‌మధ్య తొలి టి20 జరగనున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్ర హైదరాబాద్ జట్లమధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడిన తర్వాత తన మణికట్టు నొప్పిగా ఉన్న అంశాన్ని రుతురాజ్ బిసిసిఐ దృష్టికతెచ్చాడు. దీనితో ఆతడు బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహాబిలిటేషన్‌కు వెళ్లనున్నాడు. మణికట్టుసమస్య రుతురాజ్‌కు కొత్తేమీ కాదు. కుడిచేతి మణికట్టు సమస్యలతోనే గత ఏడాది శ్రీలంకతో టి20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. రుతురాజ్‌ఫిట్‌నెస్ కాపాడులేకపోతున్నాడని బిసిసిఐ అసంతృప్తితో ఉంది. కివీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 3/0 తేడాతో క్లీన్‌స్వీప్‌చేసిన భారత్‌ఐసిసి వన్డేర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరింది. కానీ వన్డేసిరీస్‌ప్రారంభానికిముందే శ్రేయస్ వెన్నుగాయంతో సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. గతసెప్టెంబరులో గాయపడిన ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ఇటీవలే కోలుకున్నాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్ర తరపున ఆడుతున్నాడు. ఫిబ్రవరి ఒకటిన జడేజా ఫిట్‌నెస్ రిపోర్టును ఎన్‌సిఎ బిసిసిఐకి నివేదిస్తుంది. వాటి ఆధారంగానే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆడించేవిషయమై బోర్డునిర్ణయిస్తుంది.

## ఐసిసి మెన్స్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా బాబర్‌ఆజమ్



**కరాచి:** పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ జాక్‌పాట్‌కొట్టాడు. ఐసిసి వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన బాబర్ ఐసిసి మెన్స్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గాకూడా వచ్చాడు. 2022కిగాను సర్‌గ్యారీఫీల్డ్‌సోబర్స్ ట్రోఫీని సొంతంచేసుకున్నాడు. గత ఏడాది 44 మ్యాచ్‌లు ఆడిన బాబర్ 54.12సగటుతో2598 పరుగులు చేసాడు. 2022లో బాబర్ ఎనిమిది సెంచరీలు 15 అర్థశతకాలు చేయడం విశేషం. బాబర్ ఆజమ్ వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికకావడం వరుసగా ఇదిరెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు విరాట్‌కోహ్లీమాత్రమే వరుసగా రెండేళ్లపాటు వన్డేక్రికెటర్‌ఆఫ్‌ది ఇయర్‌గా వచ్చాడు. గత ఏడాది అన్ని ఫార్మాట్లలోను కలిపి రెండువేలకుపైగా పరుగులుచేసిన ఏకైక ఆటగాడు బాబర్. చ2022లో 9 వన్డేలు ఆడిన బాబర్ 84.87 స్ట్రైకిరేట్‌తో 679 పరుగులుచేసాడు.

2021 జులైనుంచి ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో బాబర్ అగ్రస్థానంలోకొనసాగుతున్నాడు. ఇటీవలే పురుషుల వన్డేజట్టు 2022ను ప్రకటించిన ఐసిసి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా నియమించింది. టి20 ఫార్మాట్‌లో బాబర్ పాక్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడిన పాక్‌రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఆసియాకప్, టి20 వరల్డ్‌కప్‌ల్లోమాత్రం బాబర్ తన బ్యాట్‌సత్తా చూపించలేకపోయాడు.

## ఏప్రిల్ ఒకటిన ఐపిఎల్ షురూ!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభించేందుకు బిసిసిఐ షెడ్యూలుకు తుదిమెరుగులుపెడుతోంది. ఏప్రిల్ ఒకటవ తేదీ లీగ్‌ప్రారంభం అవుతుందన్న అంచనాలున్నాయి. అలాగేమే 28వతేదీ ఆదివారం ఫైనల్‌జరిగే ఛాన్స్ ఉందని చెపుతున్నారు. జూన్ 8న ఓవల్ వేదికగా వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుండటంతో ఐపిఎల్ ఫైనల్ తేదీని బిసిసిఐ ఓవారంముందుకు జరిపింది. ఐపిఎల్‌ను 74 రోజులపాటునిర్వహించాలని బోర్డుభావించింది. కానీ మెగా లీగ్‌ప్రారంభానికి ముందు మార్చి 22వరకూ ఆస్ట్రేలియాతో నాలుగుటెస్టులుమూడు వన్డేలసిరీస్‌లో భారత్ తలపడుతుంది. దీనితో చివరకు 58 రోజులపాటు ఐపిఎల్‌నిర్వహించాలని బిసిసిఐభావిస్తోంది. ఫిబ్రవరి తొలివారంలో ఐపిఎల్ షెడ్యూలును బిసిసిఐ అధికారికంగాప్రకటించనుంది. ఐపిఎల్ షెడ్యూలుతుది దశచర్చలు కొనసాగుతున్నాయి. వచ్చేనెలతొలివారంలో విడుదలవుతుందని అంచనా. మహిళల ఐపిఎల్ జట్లను ఫైనలైజ్‌చేసాక ఐపిఎల్ కార్యవర్గం భేటీ అవుతుంది. ఈ భేటీలో ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేస్తారు. జూన్‌రెండో వారంలో డబ్ల్యుటిసి ఫైనల్ ఉండటంతో మేనెలాఖరులో ఐపిఎల్‌ను ముగించాలనుకుంటున్నామని లీగ్‌ను ఏప్రిల్‌ఒకటిన ప్రారంభించే యోచనలో ఉన్నట్లు బిసిసిఐ సీనియర్ అధికారి తెలిపారు.




## పట్టణ ప్రజల్లోనే ఎక్కువ టర్మ్ పాలసీలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** టర్మ్ ఇన్సూరెన్స్ విషయంలో మెట్రోలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోని ప్రజలు వివేకాన్ని ప్రదర్శిస్తున్నారు. జైపూర్, పాట్నా, పుణె తదితర పట్టణాల్లో ఎక్కువ మంది ప్రజలు అచ్చమైన బీమా ఉత్పత్తిగా పరిగణించే టర్మ్ ప్లాన్లను తీసుకుంటున్నట్లు మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన 'ఇండియా ప్రొటెక్షన్ క్వొటెంట్ సర్వే'లో తెలిసింది. ఇక్కడ ఏజెంట్ల ద్వారా టర్మ్ ప్లాన్లను ఎక్కువ మంది తీసుకుంటుంటే, అదే సమయంలో ఆన్‌లైన్ ఛానళ్లపైనా గణనీయమైన సంఖ్యలో కొనుగోలు చేస్తున్నట్లు ఈ సర్వే నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా 25 పట్టణాల్లో 3,500 మంది ప్రజల అభిప్రాయాలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకున్నారు. జీవిత బీమా ఉత్పత్తుల పట్ల




విజ్ఞానం పట్టణ ప్రజల్లో 2019లో 39గా ఉంటే, అది తాజా సర్వేలో 57కు పెరిగింది. జీవిత బీమా ఉత్పత్తులను కలిగి ఉన్న వారిలోనూ 8 శాతం వృద్ధి కనిపించింది. 73 శాతానికి చేరింది. టర్మ్ ఇన్సూరెన్స్ విలువను అర్థం చేసుకోవడం మొదలైందని, మరింత మందికి దీన్ని చేరువ చేసేందుకు జీవిత బీమా పరిశ్రమ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

## నష్టాల కట్టడిపై రంగంలోకి అదానీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా రీసెర్చ్ సంస్థ హిండర్ బర్గ్ అదానీ గ్రూప్ కంపెనీలపై సంచలన రిపోర్ట్ విడుదల చేసిన విషయం విదితమే. ఇది భారత స్టాక్ మార్కెట్లో పెద్ద కుదుపుకు కారణమైంది. దీనివల్ల అదానీ గ్రూప్‌లోని 10కంపెనీలు దాదాపు 5.5 బిలియన్ డాలర్ల విలువను కోల్పోయాయి. తమను సంప్రదించి వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా అమెరికా సంస్థ రిపోర్టు విడుదల చేసిందని అదానీ గ్రూప్ వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేని



తప్పుడు ఆరోపణలను వక్రీకరిస్తూ, దురద్దేశంతో ఇచ్చిన రిపోర్టుగా కంపెనీదీనిని కొట్టిపాడేసింది. కంపెనీ తీసుకొస్తున్న రూ.20 వేల కోట్ల ఎఫ్‌పిఒను టార్గెట్ చేసి ఈ రిపోర్ట్ రిలీజ్ చేసినట్లు గ్రూప్ పేర్కొంది. అదానీ షేర్ల పతనం నుంచి హిండెన్‌బర్గ్ ప్రయోజనం పొందుతుందని అదానీ గ్రూప్ ఆరోపించింది. అందుకే ఈ రీసెర్చ్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకు సాగుతోంది. దేశీయ మార్కెట్లలో అస్థిరతను సృష్టించి షార్ట్ సెల్ చేయడం ద్వారా హిండెన్‌బర్గ్ లాభపడుతుందని అదానీ గ్రూప్ హెడ్-లీగల్ జతిన్ జలంధ్వాలా ఒకప్రకటనలో పేర్కొన్నారు. అందుకే దీనిపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నట్లు గ్రూప్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తన గేమ్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తోంది. సీజన్డ్ షార్ట్ సెల్లర్ భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకటైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను టార్గెట్ చేసింది. దీనివల్ల మొదటిరోజు అంటే జనవరి 25న అదానీగ్రూప్ కంపెనీలు 1-8శాతం మధ్య నష్టపోయాయి. అమెరికా మార్కెట్లలో కూడా ఇలాంటివి చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఫోరెన్సిక్ షార్ట్ సెల్లర్లు అన్ని వేళలా సరైనవారు కాదు. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రూప్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో మొత్తం గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.97 వేల కోట్లు కోల్పోయాయి.

## ఎస్‌ఎపిలోనూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, జనవరి 26:** భారీ లేఆఫ్‌లతో ప్రపంచ వ్యాప్తంగా ఐటి ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ సహా ఎన్నో టెక్ దిగ్గజాలు భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. ఆర్థిక మాంద్యం ముందు కొస్తున్న తరుణంలో కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో జర్మన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఎస్‌ఎపి కూడా చేరింది.




ఈ యేడాది 3వేల వరకు ఉద్యోగులను తొలగించనున్నామని గురువారం ఆ సంస్థ ప్రకటించింది. కోర్ బిజినెస్ ఏరియాను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. ఎస్‌ఎపి తీసుకున్న ఈ నిర్ణయంతో కంపెనీలో పనిచేస్తున్న 2.5శాతం ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఎస్‌ఎపిలో ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

## ఒకినావా రూ.220 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీలో ఉన్న ఒకినావా ఆటో టెక్ కొత్త మోడళ్లు, పవర్‌ట్రైన్ అభివృద్ధికి 220 కోట్ల రూపాయల పెట్టుబడి చేయనున్నట్లు ప్రకటించింది. ఇటలీలో నెలకొల్పిన పరిశోధన, అభివృద్ధి కేంద్రంలో నూతన మోడళ్లను రూపకల్పన చేయనున్నట్లు ప్రకటించింది. జెవి భాగస్వామి అయిన టాసిటాతో కలిసి ఈ ఆర్‌అండ్‌డి ఫెసిలిటీని కంపెనీ ఏర్పాటు చేసింది. ఇటలీ కేంద్రం నుంచి రూపుదిద్దుకున్న తొలి ఎలక్ట్రిక్ క్రూజర్ మోటార్ సైకిల్ ఈ యేడాదే భారత్‌లో అడుగుపెట్టనుంది. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను భారత్‌కు తీసుకువచ్చేందుకే ఆర్‌అండ్‌డి సెంటల్ స్థాపించినట్లు తెలిపింది. గడచిన అయిదేళ్లలో 500 కోట్ల రూపాయల పెట్టుబడి చేసినట్లు ఒకినావా ఎండి జితేందర్ శర్మ వెల్లడించారు. తదుపరితరం పవర్‌ట్రైన్‌ను ఇటలీ కేంద్రంలో అభివృద్ధి చేస్తామన్నారు.



## అంచనాలను మించిన టెస్లా లాభం

**డెట్రాయిట్, జనవరి 26:** కార్ల తయారీ సంస్థ టెస్లా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలంతో పోలిస్తే లాభాల్లో 59శాతం వృద్ధి నమోదైంది. ఇతర వాహన తయారీ కంపెనీలతో పోలిస్తే ఈ యేడాది టెస్లాకు సాఫ్ట్‌వేర్ సంబంధిత అదనపు ఆదాయాల కారణంగా భవిష్యత్తులో లాభాలు భారీగా ఉంటాయని అంచనా వేసింది. వార్షిక ప్రాతిపదికన డిసెంబరు త్రైమాసికంలో లాభాలు 59శాతం పెరిగి 3.69బిలియన్ డాలర్లకు చేరాయి. ఒక్కో షేరుపై 1.19 డాలర్ల లాభం వచ్చినట్లు కంపెనీ తెలిసింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం 24.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. త్రైమాసిక ఫలితాలు అంచనాలను మించాయని వెల్లడించింది. కంపెనీ ఆటోమేటివ్ విభాగం స్థూల లాభాలు మాత్రం 30.6శాతం నుంచి 25.9 శాతానికి తగ్గినట్లు టెస్లా వెల్లడించింది. ప్లాంట్ల మూసివేత, విడిభాగాల సరఫరాలో సమస్యల వంటి సవాళ్లు ఎదురైన త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటిస్తున్నట్లు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. అతిపెద్ద మార్కెట్లయిన అమెరికా, చైనాలో టెస్లా కొన్ని మోడళ్ల ధరలను 20 శాతానికిపైగా తగ్గించింది. గిరాకీ తగ్గడం వల్లే ఈ నిర్ణయం తీసుకుందన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో త్రైమాసిక ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అంచనాలకు భిన్నంగా టెస్లా మెరుగైన




ఫలితాలను ప్రకటించడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చింది. గత త్రైమాసికంలో 4 లక్షల మంది వినియోగదారులకు పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందించామని టెస్లా పేర్కొంది. ఫలితంగా డిసెంబరు త్రైమాసికంలో 324మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ యేడాది 18లక్షల వాహనాలను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు ఆర్థిక అస్థిర పరిస్థితుల నేపథ్యంలో వ్యయ నియంత్రణ ప్రణాళికను మరింత వేగంగా అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది.

# వాణిజ్యం

## 4వేల ఐబిఎం ఉద్యోగులు ఇంటికి..

**వాషింగ్టన్, జనవరి 26:** పురాతన యుఎస్ టెక్ దిగ్గజం ఐబిఎం కంపెనీ వార్షిక నగదు లక్ష్యాలను చేరుకోవడంలో ఫెయిల్ అయింది. తాజాగా నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఫలితాలు తారుమారు కావడంతో ఐబిఎం కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన కంపెనీ 3,900 తొలగింపులను ప్రకటించింది. క్లయింట్-ఫేసింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నియామకానికి కట్టుబడి ఉన్నట్లు కంపెనీ




చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జేమ్స్ కవనాగ్ వెల్లడించారు. కంపెనీ ప్రకటన తర్వాత స్టాక్ కూడా దాదాపు రెండు శాతం మేర నష్టపోయింది. తొలగింపుల వల్ల జనవరి-మార్చి త్రైమాసికంలో సుమారు 300 మిలియన్ డాలర్ల అదనపు ఖర్చులు వస్తాయని కంపెనీ భావిస్తోంది. వాట్సన్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కింద్రిల్ వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఖర్చులను భారీగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బిగ్ టెక్ నుంచి వాల్‌స్ట్రీట్ బ్యాంకింగ్ మేజర్ల వరకు అమెరికా కంపెనీల రథసారధులు మాంద్యంలో మెరుగ్గా ముందుకు సాగాలని చూస్తున్నారు. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలపై మరింత జాగ్రత్తగా ఖర్చు చేయడం కూడా పెరిగింది. ఇలాంటి కారణాలతో టెక్ దిగ్గజం ఐబిఎం సాఫ్ట్‌వేర్, కన్సల్టింగ్ వ్యాపారంలో వృద్ధి నాలుగో త్రైమాసికంలో మందగించింది. అయితే క్లౌడ్ సర్వీసెస్ సెగ్మెంట్‌లో ఐబిఎం గతేడాది కంటే రెండు రెట్లు ఎక్కువ బిజినెస్ చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.